

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

16-1-81
ఒక రూపాయి




విజయలలిత
రాజా ఆర్ట్ ఎంటర్ ప్రైజెస్
దేవుడు మావయ్య
ఈస్ట్ మన్ కలర్
నిర్మాతలు: దేవినేని వెంకట్రామయ్య, త్రినాధ్
దర్శకత్వం: కె. వాసు
నిర్మాణ సారధ్యం: జి. రాజేంద్రప్రసాద్
సంగీతం: చక్రవర్తి
అన్నపూర్ణ


ఉత్తమమైన పౌడర్లు ఖరీదైనవి
మరియు చౌక పౌడర్లు తేలిక రకాలు
కాని
స్వస్తిక్ ఉతికే పౌడర్
అన్నిటికన్నా విభిన్నమైనది
SWASTIK
SWASTIK detergent washing powder
costs much less
washes much more
2 కిలోలు,
1 కిలో,
500 గ్రాములు
మరియు
200 గ్రాములు
క్రొత్త పోలిప్యాక్‌లో
స్వస్తిక్ ఉతికే పౌడర్ అన్నిటికన్నా విభిన్న మైనది ఎందుకంటే దీనిలో మితవ్యయము ఉత్తమము అపురూపముగా కలిసినవి. అంటే ఇది చౌక మరియు ఉత్తమమైనది!
నీలి
స్వస్తిక్
డిటర్జెంట్ ఉతికే పౌడర్
Shilpi-DM.24/80 Tel

1980 లో ముఖచిత్రాలు

ముఖ చిత్రాల విషయంలో మీరు చూపుతున్న పక్షపాత వైఖరిని మీ దృష్టికి తీసుకురావటమే మా సంకల్పం.

ముఖ చిత్రాలలో 99 శాతం సినీ నటీనటులకు చెందినవే. మిగిలినవి దసరా, వినాయక చవితివంటి ప్రత్యేక సందర్భాలకు చెందినవై ఉంటాయి. నటీనటుల ముఖ చిత్రాలలో ఎక్కువ శాతం నటీ మణులకు చెందినవై యుంటాయి.

జయసుధ (4—1—1980) ముఖచిత్రంతో ప్రారంభమై సులక్షణ (26—12—1980) ముఖచిత్రంతో ముగిసిన 1980 వ సంవత్సరంలో కూడా పై విధంగానే జరిగింది. ఈ 52 వారాలలోను నాలుగో, ఐదో తప్ప మిగిలినవన్నీ సినీ నటీనటుల ముఖ చిత్రాలే.

అక్కినేనిని 1—8—80, అక్కినేని,—జయసుధను 25—1—80, 17—10—80, అక్కినేని—జయప్రదను 28—3—80 సంచికలపై ముఖ చిత్రాలుగా చూపడం జరిగింది. అలాగే నందమూరి—జయప్రదను 25—4—80 నందమూరి — జయసుధను 10—10—80 సంచికల ముఖ చిత్రాలపై చూపారు.

ఇంకా కృష్ణంరాజును 15—8—80, 12—12—80, కృష్ణంరాజు — సుజాతను 12—9—80 సంచికలపై, శ్రీదేవిని 22-2-80, 18—7—80, 31—10—80 సంచికలపై, సీమను 23—5—80, 8—8—80 సంచికలపై, రాజ్యలక్ష్మిని 13—6—80మురళీమోహన్ తో22—8—80 సంచికలపై, జయసుధను విడిగా4—1—80 సంచికపై, సుజాతను 19—12—80 సంచికపై చూపడం జరిగింది... అదే విధంగా మరి కొందరు నటీనటులపై శీతకన్ను వేశారు. తెలుగు చలన చిత్ర సీమలో అగ్రనటులుగా వెలుగొందుతూన్న డేరింగ్ అండ్ డేషింగ్ హీరో, ఆంధ్రా జేమ్స్‌బాండ్ నటశేఖర కృష్ణ, మరియు ఎన్నో ఉత్తమ చిత్రాలలో నటించి, పలుమార్లు ఉత్తమ నటునిగా అవార్డులు పొంది, ద్విపాత్రాభినయంలో అద్వితీయుడు, అందగాడు అయిన నటభూషణ శోభన్‌బాబులపై మీరు శీతకన్ను వేశారని చెప్పవచ్చు. ఈ విషయాలు, వివరాలు అన్నీ 'పత్రిక'ను పరిశీలించే ప్రతి పాఠకుడికి తెలిసినవే. అయితే మేము ముఖ చిత్రాల విషయంలో కొంచెం ఎక్కువ శ్రద్ధ తీసుకొంటాము. అంతే !

అక్కినేని నాలుగు పర్యాయములు, నందమూరిని రెండు పర్యాయములు, కృష్ణంరాజు మరియు శ్రీదేవిని ఒక్కొక్కరిని మూడేసి పర్యాయములు, సుజాత, సీమ, రతి, రాజ్యలక్ష్ములను రెండేసి పర్యాయములు, జయసుధను నాలుగు పర్యాయములు, జయప్రదను మూడు పర్యాయములు చూపిన మీరు కృష్ణను (జయప్రదతో 11—1—80) ఒకే ఒక్కసారి మాత్రమే చూప డానికి కారణమేమిటండీ ? అంతే కాకుండా, అదే సమయంలో శోభన్‌ను ఈ ఒక్కసారి కూడా ముఖ చిత్రంపై చూపక పోవడానికి కారణమేమిటి ?

...మొదటి పేజిలో పాఠకుల అభిరుచులు ప్రతి బింబించేవిధంగా పత్రికను తీర్చిదిద్దే మీరు ముఖ చిత్రాల విషయంలో పాఠకుల అభిరుచులను ఎందుకు పరిగణలోనికి తీసుకోరు ? పత్రికలో మా (పాఠకుల) అభిరుచులు సంపూర్తిగా ప్రతిబింబించాలనే మా చిరు కోరిక, ఆశ అత్యాశ కాదనుకొంటాము. ఏమంటారు ?...

అయితే అదే సమయంలో ప్రేక్షకులు పాటలలో గుర్తింపు పొందని వనిత, సౌదామిని, లలిత, మాధురి, సుమతి, అంజలీనాయుడువంటి తారలను కూడా ముఖ పత్రి తారలుగా పాఠకులకు పరిచయం చేసిన మీ విశాల హృదయాన్ని అభినందించకుండా ఉండలేక పోతున్నాం. ఇంకా ప్రేమ్ నారాయణ్, జయశ్రీ. టి. సింపుల్ కపాడియావంటి హిందీ తారలను కూడా పరిచయం చేసినందులకు మా ధన్యవాదములు.

ఇకపోతే ఈ 52 ముఖ చిత్రాలలోను మాకు బాగా నచ్చిన, మేము మెచ్చుకుని ఆనందించిన ముఖ చిత్రం ఏమిటంటే 19—12—80 సుజాత ముఖ చిత్రం, సినీనటి ముఖచిత్రం అయి పోయిందిగాని, ఏ ప్రకృతి సంబంధమైన ముఖ చిత్రమో అయ్యుంటే ఫ్రేమ్ కట్టించి ఉండే వాళ్ళం. ఇంతటి అందమైన, ఆకర్షణీయమైన, చూడ ముచ్చటైన ముఖచిత్రాన్ని అందించిన మీకు మా హృదయ పూర్వక కృతజ్ఞతలు. ఈ సంవత్సరపు ముఖ చిత్రాలన్నింటిలో ఇదే టాప్. ద్వితీయస్థానం 26—12—80 సులక్షణకు దక్కింది. ఇక మామూలుగా బాగున్న చిత్రాలు ఎన్నో !

అయితే, పత్రికనుండి కొన్ని అసభ్యకర ముఖ చిత్రాలు (21—11—80 సుమతి వంటివి) రావడం దురదృష్టకరం.

వి. వి. శ్రీనివాసరావు, టి. సత్యప్రసాదరావు
(అండలూరు)

ఉత్తరాలు

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు

దేశోద్ధారక కాశీనాధుని

నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు :

[1938—1972]

శుక్రవారం : 16-1-'81

రౌద్రినామ సం. పుష్య శు. ఏకాదశి

సంపుటము 74 : సంచిక 18

సంపాదకుడు :

శివలెంక రాధాకృష్ణ

*

పోస్టులో ఏడాది చందా రు. 54-60

ఆరు మాసాల చందా రు. 27-30


విడి ప్రతి వెల ఒక రూపాయి

ఆంధ్రపత్రిక కార్యాలయము

గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

వైవారమే సంక్రాంతి సంచిక!



ఫాలాక్షుని డైరీ

ఢిల్లీ వింత !

ఢిల్లీలోని జనపథ్‌లో ఇండియన్ ఆయిల్ భవనం ప్రాంతంలో నవంబరు 12వ తేదీన తిరుగాడే జనం, కార్లు, తదితర వాహనాలూ పట్టపగలు క్షణం కొయ్యబారి అట్టే ఉండిపోవడం సంభవించిందట. విదేశీ ఎగుమతి కోసం కుట్టబడిన ఆడవారి ప్యాంటులు అక్కడ రోడ్డు పక్కన పెట్టి అమ్ముతూ ఉంటే వో విదేశీ వనిత ఒక ప్యాంటు బేరమాడి, తనకు సరిపోతుందో, లేదో చూసుకోడానికి తాను వేసుకున్న ప్యాంటు విప్పే ప్రయత్నంలో పొరపాట్న లోపల వేసుకున్న డ్రాయరు కూడా వూడిపోయిందట. దానికామె ఏమాత్రం సిగ్గు, తొందరా పడకుండా, నింపాదిగా ఆ డ్రాయరును సరిచేసి, తొడుక్కొని, ప్యాంటు తొడుక్కు చూసుకుని, కొనుక్కొని వెళ్ళిపోయిందట.

రైల్లో మానభంగం !

కియూల్—గయ సెక్షన్ రైలు మార్గంలో వెళుతున్న ప్యాసింజరు రైలులో ప్రయాణం చేస్తున్న వో హరిజన యువతిని ఆ రైలులో ఎక్కిన కొందరు పోలీసులు కర్జారా అనే స్టేషను ప్రాంతంలో బలాత్కరించి, స్పృహ తప్పిన ఆమెను రైల్లోంచి క్రిందికి త్రోసిపారేశారట. నవడ అనే వూరిలోని వో ఆసుపత్రిలో ఈమెను పరీక్షచేసిన డాక్టరు ఆమెను అనేక మంది మానభంగం చేసినట్లు తన రిపోర్టులో రాశారట.

మరుగుజ్జుల్లో రికార్డు !

జకార్తాకు సుమారు అరవై కిలో మీటర్ల దూరంలోని ఒక గ్రామంలో కర్సీ అనే ఎనిమిదేళ్ళ అమ్మాయి కేవలం ఇరవై అంగుళాల పొడవు ఉన్నదట. ప్రపంచంలోని మరుగుజ్జులందరిలోకీ ఈమెకన్నా మరుగుజ్జు ఎవరూ లేరని కాంపాస్ అనే వారపత్రిక రాసిందట. ఎత్తు ఇరవై అంగుళాలే ఉన్నా, ఈమెలో శరీర అవయవ నిర్మాణ లోపం గానీ, మానసిక స్థితిలోపం గానీ లేదనీ, మామూలు బాలిక వలెనే ఉన్నదని కూడా ఆ పత్రిక ప్రకటించిందట.

పవిత్ర ప్రేమ విలువ ?

మీరట్‌కు చెందిన సేట్ రాధేలాల్ బినే వో కోటీశ్వరుని కూతురు తన ఆశ అదే విశ్వవిద్యాలయంలో ఎమ్మే చదువుతున్న అవినాశ్ అనే వో సామాన్యుణ్ణి 1977లో ప్రేమించిందట. అక్కణ్ణుంచి సినిమా కథలా సాగాక, తాను అతన్ని ప్రేమించినట్లు ఆశ తన తల్లికి చెప్తే ఆమె, అతన్ని రప్పించి చూసి, తన కూతురు అతన్ని కలుసుకోడానికి అభ్యంతరం చెప్పక పోవడమేగాక, వీలు కలిగించనారంభించిందట. రెండేళ్ళు ఇలా వారిది విడదీయలేని ప్రేమగా మారాక, 1979 మార్చి 8వ తేదీన ఆశ ఉన్నట్టుండి అవినాశ్ ఇంటికి వచ్చి మనం రిజిస్టరు పెళ్ళి చేసుకుందాము అన్నదట. ఆ రాత్రి ఆశ తల్లి, అవినాశ్ స్నేహితుడు గిరీశ్ అనే అతని సహాయంతో అవినాశ్ ఇంటికి వచ్చి, మంచి మాటలతో కూతుర్ని ఇంటికి తీసుకువెళ్ళి, ఆనక అవినాశ్‌తో నా కూతుర్ని మరిచిపో అన్నదట. ఈ విషయమంతా అవినాశ్ తన తండ్రికి చెప్తే ఆయన కొంత మంది పెద్ద మనుష్యుల ద్వారా సేట్ రాధేలాల్‌కు కబురు పెట్టారట. దాంతో రాధేలాల్ ఎగిరి పడి, సినిమా హీరోయిను తండ్రిలా నా కూతుర్ని వదలడానికి ఏం తీసుకుంటావు అని అవినాశ్‌ను అడిగితే అతను పవిత్ర ప్రేమకు వెల లేదన్నాడట. అయితే నీ అంతు చూస్తానన్నాడట సేట్. ఒకసారి కొంత మందితో అవినాశ్‌ను చంపబోయే సరికి అతను భయపడి తన అక్కగారింట్లో కొన్నాళ్ళు తల దాచుకుని ఆనక అంతర్ధానమైపోయాడట. దాంతో సేట్ రాధేలాల్‌కు చెందిన వో నలుగురు ఆగస్టు 1వ తేదీ రాత్రి తొమ్మిది గంటలకు [1980 సంవత్సరం] గిరీశ్ ఇంటికి వచ్చి అతన్ని పిలిచి, అతను బయటికి వచ్చేసరికి టక్కున కారులోకి లాక్కుని పారిపోయారట. కళ్ళకు గంతలు కట్టి సుమారు గంటన్నర తరువాత వో ఫ్యాక్టరీ వంటి దాంట్లో అతన్ని పెట్టి, చేతులు వెనక్కి కట్టేసి స్నేహితుడు అవినాశ్ ఎక్కడ ఉన్నాడో చెప్పు అన్నారట. గిరీష్ చెప్పనన్నాడట. దాంతో అతన్ని చితకబాది, సిగరెట్లతో ఒళ్ళంతా వాతలు పెట్టారట. అయినా అతను చెప్పలేదట. చివరికి అతని ఒంటి మీద పెట్రోలు పోసి నిప్పంటించమని సేట్ కొడుకు ఆజ్ఞ యిచ్చి, అప్పటికే తెలతెలవారుతూ ఉండడం వల్ల ఖర్‌ఖోడ అడివికి తీసుకు వెళ్ళి అక్కడ ఆ పని పూర్తి చేయమన్నాడట.

అతన్ని కారులో ఆ అడవికి తీసుకు వెళ్తూండగా పోలీసులు కారును పట్టుకుని సేట్‌గారి కొడుకును అరెస్టు చేసి, గిరీష్‌ను విడిపించారట. సేట్ రాధేలాల్‌ను కూడా అరెస్టు చేసి బెయిలు మీద ఒదిలారట. అవినాశ్ జాడ తెలియలేదట.


ఆశ నిరాశగా తల్లి దండ్రులతోనే ఉన్నదట.

అబలకు అభయహస్తం !

అక్టోబరు 9 వ తేదీన మద్రాసు — దాదర్ ఎక్స్‌ప్రెస్ ట్రయిను రాయచూరు ప్రాంతానికి వచ్చేసరికి వో 19 ఏళ్ల పిల్ల అటూ యిటూ చూసి, తనున్న కంపార్టుమెంటులో ఎవరూ తనను గమనించడం లేదని నిర్ణయించుకుని రైలు వో నది మీద వెళ్తుండగా ఆ నదిలో దూకేయబోయేసరికి ఒహాయన మెరుపులా, సినిమాలో సీనులా ఎగిరి గంతేసి, ఆమెను వాటేసుకున్నాడట. అతనొక ఆర్మీ అధికారట. ఏమమ్మా ఏల యీ పనికి పూనితివని అనడిగితే తాను ప్రేమ వ్యవహారములో పెళ్ళి సంపాయించడానికి బదులు గర్భం తెచ్చుకున్నట్లు చెప్పిందట. దాంతో ఆ ఆఫీసరు నీకు భయమేల, నేను నిన్ను పెళ్ళి చేసుకుంటాను అని చెప్పి అంతపనీ చేశాడట.

బహుమతులిచ్చినా దొరకని దర్శనం !

నాగపూరు శాయిబాబా ఆలయానికి యాభయి వేలు విలువ చేసే శాయిబాబా విగ్రహాన్ని బాబూలాల్ భారతి అనే ఆయన బహూకరించారట. ఆనక ఆయన దేవుని దర్శించుకోడానికి ఆలయానికి వెళితే ఆలయ అధికారులు, పూజారులూ ఆయన్ని లోపలకు రానివ్వలేదట. కారణమేమనడిగితే నువ్వు హరిజనుడవు అన్నారట. బాబూలాల్ దేవునికి ఐదు వేల ఖరీదు చేసే వో ఆభరణం కూడా బహూకరించారట.



వారఫలం

16-1-1981 శుక్రవారం మొదలు
22-1-1981 గురువారం వరకు

మేషం : ఆదాయ విషయంలో ప్రగతిని సూచించేవారం. కళారంగ ఖ్యాతి చాలమందికి లభ్యం కాగలవారం. ఉద్యోగంలో నూతనావకాశాలు చాలమందికి లభింపనున్నవి. కృషిలోపం చేయకండి. మంచి ప్రజ్ఞావంతులని, కార్యదక్షత గలవారని నిరూపించుకొనగలవారం. స్త్రీలకు: లలిత కళలందు ప్రావీణ్యముంటే అవకాశాలుంటాయి.

వృషభం : ఆరోగ్యంలోపం చెప్పదగినవారం. ద్రవ్యాదాయానికి లోపంలేదు. మీ తాలూకు వస్తువులుపోయే అవకాశమున్నది. ఉద్యోగంలో చాలమందికి వికాసం, అనుకూల ఫలితం లభింపనున్నది. వ్యాపారం బాగా సాగిపోతుంది. స్త్రీలకు: వ్యవహార విజయం, నూతన విషయాలు అనేకం తెలిసికోవటం కూడా జరుగుతుంది.

మిధునం : ప్రతిభా సమన్వితులు కాబట్టి, మీరు చేసే వ్యాపారంలో అనుకూలతగలదు. మీకు వ్యవహారంలో అనుకూలం సూచించేవారం. చాలమందికి క్రీడావనిలో విశేషావకాశాలుండగలవు. ఆరోగ్యలోపం రావచ్చు. జాగ్రత్త ! స్త్రీలకు : నగలు కొనటం, నూతన వస్త్ర సేకరణగావించటం వారఫలం.

కర్కాటకం : మీరు వ్యాపారం చేసేవారైతే విజృంభించి, చేయుదగినవారం. మీకు కళలందు ప్రావీణ్యత ఉంటే, నూతనావకాశాలు లభింపనున్నవి. వినియోగించుకోండి. ద్రవ్యాదాయం పొందండి. వ్యాపారంలో, పోటీవారి పోటీ హెచ్చే అవకాశమున్నది. స్త్రీలకు: నూతనోద్యోగప్రయత్నాలు ఫలింపనున్నవి. ఆదాయలోపంలేదు.

సింహం : రాశికి రెంటగల గ్రహాలు సకల విధాలా మీకు సౌకర్యాలు సమకూర్చనున్నవి. క్రమంగా మీ ఆరోగ్యంలో అభివృద్ధి కనిపింపనున్నది. సామాన్య వ్యాపారస్థులకు ఆదాయాభివృద్ధి చెప్పవీలులేదు. ఉద్యోగ వృత్తులందు సామాన్య ఫలితమే చెప్పదగియున్నది. మీ తాలూకు వస్తువులుగాని, వాహనంగాని అమ్మే ప్రయత్నాలు చేయగలరు. స్త్రీలకు: సర్వ రంగాలలో ముఖ్యంగా ఉద్యోగంలో సామాన్య ఫలమే ఆశింపదగియున్నది.

కన్య : కుటుంబ విషయాలు ఒక రేవునకు రాగలవు. ఆదాయంలో క్రమాభివృద్ధి కనిపింపనున్నది. అశాంతి తగ్గి, మానసిక వికాసం లభింపగలవారం. చేసిన పనినే మరలా చేయవలసిన అగత్యం ఉంటుంది. స్త్రీలకు: హాయి, ప్రశాంతత, ఆదాయాభివృద్ధి, ఉద్యోగానుకూలత చెప్పదగిన వారంగా గ్రహించాలి.

తుల : వివాహయోగ్యత, వయస్సుగల స్త్రీపురుషాదులకు శుభకార్యం జరిగే మార్గమున్నది. ఏడున్నర సంవత్సరపు శనిగ్రహబాధ, క్రమంగా తగ్గుముఖం పట్టగలదు. క్రయ విక్రయాలలో, ఇచ్చి పుచ్చుకొనుటలో, ఎంతో జాగరూకత ప్రదర్శింపవలె. స్త్రీలకు: విద్యాభివృద్ధికి, శుభ కార్యాలోచనలకు, ఉద్యోగానుకూలతకు మంచి వారమే.

వృశ్చికం : పోయిన వస్తువులు, ఒకవేళ వాహనమైనా, నగలైనా దొరికేమార్గమున్నది. మిత్రులుగాని, దాయాదులుగాని, బంధువర్గీయులుగాని మీకు ఉపకారం చేయనున్నారు. ఆరోగ్య విషయంలో లోపంలేదు. ఇంటిలోని వృద్ధుల ఆరోగ్యం ఆందోళనకరమని గ్రహించాలి. స్త్రీలకు : అప్రయత్నంగా ధనలబ్ధి, పెద్దల ఆదరణ, విలాస వస్తు సేకరణకు అనుకూలవారం.

ధనుస్సు : పరులచేతికి పోయిన మీ ధనం అందేమార్గంలేదు. ఆరోగ్యం చెడి, వైద్యాలయం చుట్టూ తిరుగవలసి వస్తుంది. కాన జాగ్రత్త పడాలి. ఔషధ సేవ తప్పదు. చాలమందికి దగ్గరి ప్రయాణములు తగిలే అవకాశమున్నది. శుక్రవారం మాత్రం అన్ని విధాలా అనుకూల ప్రదం. స్త్రీలకు: ద్రవ్యార్జనకు, ఉద్యోగావకాశాలకు, అనుకూలమైనవారం.

మకరం : ఉత్తమమైన వార ఫలం అందుకోగలరు. ముందుగా మనశ్శాంతిలభింపనున్నది బంధువులతో, మిత్రులతో కాలక్షేపం చేయనున్నారు. వ్యాపార వృత్తులందు అనుకూలత సాధింపనున్నారు. అనుకోకుండా, అప్పులు వసూలు కావటమో, వృత్తిలో అధికాదాయమో చెప్పదగిన వారం. స్త్రీలకు: సర్వ రంగాలలో సామాన్య ఫలితమే చెప్పదగియున్నది.

కుంభం : మిత్రగోష్ఠిలో, సాటివారితో సంభాషించేటప్పుడు, ఉద్యోగంలో, మీకు అలవాటైన వృత్తిలో ఎంత జాగరూకత వహిస్తే అంత మేలు. ఉద్యోగంలో ఎంత హుషారుగా ఉంటే అంతమంచిది. స్త్రీలకు: కళారంగంలో, రచనా విధానంలో ప్రగతి చెప్పదగినవారం. ఆదాయం సామాన్యం.

మీనం : అనుకోకుండా, బంధు మిత్రులను కలిసికొంటారు. ఏ నాడో ప్రయత్నించి వదలిన విషయాలను గూర్చి ప్రస్తావించుకొంటారు. కొందరకు శుభకార్యాలోచనలుండగలవు. ధనం, అనుకున్న రీతిగా చేతికందుతుంది. స్త్రీలకు: అన్ని రంగాలలో నూతనావకాశాలు లభించగలవు. విద్యార్జనకు, ఉద్యోగ ప్రయత్నాలకు అనుకూలత గలవారం.

— విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి



రాత్రి పదకొండు గంటలు దాటింది. ఊరు గాఢ నిదలోకి జారుకుంటోంది. పుస్తకం చేతోపట్టుకొని అటూ ఇటూ తిరుగుతూ చదువుతున్నాడు రవి. పరీక్షలంటే అతనికి భయంలేదు. కానీ మంచి మార్కులు తెచ్చుకోవాలన్న పట్టుదలమాత్రం ఉంది.

రవికి ఆ సంవత్సరంతో డిగ్రీ పూర్తవుతుంది. జీవితంలో ఎన్నికష్టాలు ఎదురయినా, నీతీ, నిజాయితీల్ని విడవకూడదనేది అతని లక్ష్యం! అతని స్నేహితులు మాత్రం అతని ఆదర్శాలను విని నవ్వుతూ ఉంటారు. పరిస్థితులతో రాజీపడాల్సి వచ్చినప్పుడు నీతీ, నిజాయితీల్ని ప్రక్కకు తొయ్యాలన్నది వారి వాదం! 'అటువంటి పరిస్థితుల్లో కూడా నిగ్రహంగా బ్రతకగల్గిన వాడే అసలైన, పరిపూర్ణమైన మనిషి' అంటాడు రవి.

పరీక్షలు అయిపోయి ఫలితాలు తెల్సాయి. రవి మొదటి తరగతిలో ఉత్తీర్ణుడయ్యాడు. అతని తండ్రి జిల్లా పరిషత్ ఆఫీస్ లో ఇంకొక సంవత్సరంలో రిటైరవ్వబోయే ఓ గుమాస్తా. రవికి చదువుకొంటున్న ఇద్దరు తమ్ముళ్లూ, ఇద్దరు చెల్లెళ్లూ ఉండటంతో పై చదువుల గురించి ఆలోచించే స్థోమత కూడా లేదు.

బందరులోనే ఉంటూ... ఉద్యోగ ప్రయత్నాలు సాగించాడు. పేపర్లో కనిపించిన ప్రతి ఉద్యోగానికీ దరఖాస్తు పెట్టసాగాడు.

ప్రతిరోజూ ఇంటి దగ్గర అన్నం తినడాన్కి కూడా సిగ్గువేస్తోంది రవికి! డిగ్రీ పూర్తిచేసి, సంవత్సరం దాటుతున్నా ఉద్యోగం సంపాదించలేని తన అప్రయోజకత్వానికి తనను తానే నిందించుకొనసాగాడు.

డిగ్రీ పూర్తయిన క్రొత్తల్లో ఉద్యోగాల దరఖాస్తులకు ఖర్చుపెట్టాల్సిన డబ్బును తండ్రి ఎంతో ఆప్యాయంగా ఇచ్చినా, నెలలు గడుస్తున్నకొద్దీ ఆయనలో వస్తున్నమార్పును రవి గమనించకపోలేదు.

బ్యాంక్ లో ఆఫీసర్ పోస్టుకు దరఖాస్తు పెట్టాలంటే నలభై రూపాయలు! క్లర్కు కయితే పదిహేను రూపాయలూ! అలా ఉద్యోగాల వ్యాపారాన్ని, నిరుద్యోగులు పోషిస్తున్నందుకు రవికి ఎంతగానో మండిపోయేది!

అతనికి ఒక్కోసారి అనిపించేది! నిరుద్యోగులంతా కలిసి సమిష్టిగా కొద్ది పెట్టుబడితో వ్యాపారాన్ని పెట్టవచ్చు కదా! అక్కడకీ ఓ సాయింత్రం పార్కులోకూర్చుని కబుర్లు చెప్పకొంటున్న తన తోటి నిరుద్యోగులతో తన అభిప్రాయాన్ని చెప్పాడు, "బందర్లో ఉన్న నిరుద్యోగులతా కలిపి కనీసం ఓ కిరాణాకొట్టు లాంటిది పెట్టి

"గుడ్డిపూలలో గడ్డిపువ్వు"

నిజాయితీగా సరుకుల్ని అమ్మి, తమ అప్పి కేషన్లకయ్యే ఖర్చును సంపాదించుకోవచ్చు కదా?" అని! అయితే అతనికి ఎదురయ్యింది అవహేళనే తప్ప ప్రోత్సాహం కాదు!

అలా నిరుద్యోగిగా రవి ఆలోచనలు రక రకాలుగా సాగుతూ ఉండేవి. ఏ చిన్న ఉద్యోగం చేద్దామన్నా దొరికేది కాదు. పోనీ పేపర్ బాయ్ గానో, పాలసీసాలు పంచడమో చేద్దామన్నా అతనికి వీలుపడలేదు. అతడిని వాటి జోలికి గూడా ఎవ్వరూ రానివ్వలేదు.

డిగ్రీ పూర్తయి రెండేళ్ళు దాటింది. ఒకరోజు కండక్టరు ఉద్యోగానికి ఇంటర్వ్యూ వచ్చింది.

"డిగ్రీ మొదటి తరగతిలో పాసయి, కండక్టర్ ఉద్యోగంలో చేరడానికి నామోషీ వెయ్యడంలేదా?" అని ఇంటర్వ్యూ కమిటీ లోని ఓ మెంబరు అడిగినపుడు రవికి మండి పోయింది.

"చదువు పూర్తయి రెండేళ్ళయింది అప్పటినుండీ ఉద్యోగాల వేటకోసం దాదాపు మూడువేల రూపాయలు ఇచ్చి, రోజూ కాస్త అన్నం పెడుతున్న మా అమ్మా, నాన్నలకు నిరుద్యోగిగా రోజూ మొఖం చూపించడం కంటే ఇది నామోషీనా?" అని ఎదురు ప్రశ్న వేసాడు. ఆ తర్వాత కాసేపు మామూలు ప్రశ్నలు అడిగి అతడిని బయటకు పంపారు.

వీప్పుడూ మర్చిపోయినట్లే, ఆ ఇంటర్వ్యూ సంగతి మర్చిపోయాడు. కొద్దిరోజుల తర్వాత, కండక్టర్‌గా సెలక్ట్ అయ్యానని తెలిసినపుడు అతని ఆనందానికి అవధులు లేవు.

రవి తల్లిదండ్రులు మాత్రం తమ కొడుకు బస్ కండక్టర్ అవుతున్నాడని ఎంతో బాధపడ్డారు. అయినా ఏదో ఒకరకంగా కొడుకు తన చేతికి అందివస్తున్నాడన్న తృప్తితో నిట్టూర్పు విడిచాడు అతని తండ్రి. అప్పటికే రవి తండ్రి రిటైర్ అయి ఆరునెలలు కావస్తోంది. తన సంపాదన తగ్గడంతో ఆయన కూడా రవి సంపాదన కోసం ఎదురు చూస్తున్నాడు.

హైదరాబాదులో ఓ సిటీబస్ డిపోలో అతనికి పోస్టింగ్ ఇచ్చారు. ఆలస్యం చెయ్యకుండా బయలుదేరాడు రవి హైదరాబాద్‌లో

బస దగ్గరకు అతని స్నేహితుడు వచ్చి రవిని రిసీవ్ చేసుకొన్నాడు. బస్‌డిపో నుండి శంకర మఠానికి పది రూపాయలు ఇమ్మంటూ బేరం ఆడసాగారు ఆటో డ్రైవర్లు! రవి స్నేహితుడు మీటర్ ఛార్జికంటె పైసాకూడా ఎక్కువ ఇవ్వనంటూనే కాసేపటికి రెండు రూపాయలు ఎక్కువ ఇస్తానన్నాడు. రవికి కోపం వచ్చింది! మీటర్ ఛార్జికంటే పైసా కూడా ఎక్కువ ఇవ్వవద్దని స్నేహితుడితో చెప్పాడు. కానీ రెండు రూపాయలు ఎక్కువ తోనే ఆటో మాట్లాడాడు అతడి స్నేహితుడు. తన ఆదర్శానికి తిలోదకాలిస్తు కొంటూనే ఆటో ఎక్కాడు రవి.

కండక్టర్ జీవితం ప్రారంభం అయ్యింది రవికి. ట్రైనింగ్ తర్వాత మొదటి రోజున డ్యూటీలోకి రాగానే అతనికి కొద్దిగా భయం వేసింది. "ఆరోజు వరకూ తానొక ప్రయాణీకుడు! కానీ ఇప్పుడు తానో కండక్టరు!" ఆమాట తలచుకొంటూనే రవికి ఏమిటోగా ఉంది.

కండక్టర్ ఉద్యోగం అంత తేలిగ్గా అని పించలేదు రవికి. అప్పటికి ఉద్యోగంలో చేరి నెలరోజులయ్యింది. ఆ నెలరోజుల్లోనూ ... కనీసం ఓ పదిహేనువేల మందికి టిక్కెట్లు కొట్టి వుంటాడు. అయితే ఎన్నో సంద ర్భాల్లో— అతని బస్సులో గొడవలు చెల రేగాయి.

ఖచ్చితంగా అందరికీ టిక్కెట్లు కొట్ట డమే ఆ గొడవకు ముఖ్యకారణం! చాలామంది బస్ ఛార్జీలో సగం ఇచ్చేసి ఊరుకొనేవారు. వెంటనే రవికి కోపం వచ్చేది. అయినా తన కోపాన్ని అణుచుకొంటూ... మిగిలిన డబ్బుని ఇవ్వమనేవాడు. దాంతో పోట్లాట మొదల య్యేది. ఆ సమయంలో రవి నిజాయితీని, మిగిలిన ప్రయాణీకులు మనసులో హర్షిం చినా ఒక్కరూ ముందుకు వచ్చి అతనికి సాయం అందజేసేవారు కాదు. టికెట్ తీసు కోనివారిని క్రిందికి దింపివేయడంలో సహాయ పడమని తోటి ప్రయాణీకుల్ని అర్థించేవాడు రవి. కాని వారు అదేమీ పట్టించుకోకుండా తమకు ఆలస్యం అవుతుందంటూ బస్‌ని పోనివ్వమనేవారు. ఒకసారి అలా గొడవ జరుగుతున్న సమయంలో ఇద్దరు చెకింగ్ ఇన్‌స్పెక్టర్లు బస్‌లోకి ఎక్కారు. వెంటనే అప్పటివరకూ టికెట్ కొనేది లేదని రవితో పోట్లాటకు దిగిన వ్యక్తులు ఇద్దరూ వారి వద్దకు వెళ్ళి, తమకు కండక్టర్ టికెట్ కొట్టడంలేదనీ డబ్బుమాత్రం తీసుకొన్నాడని ఫిర్యాదు చేసారు. వారి మాటలు విన్న రవి స్థాణువై పోయాడు. అతనెన్ని చెప్పినా ప్రయోజనం లేకపోయింది. ఫలితం అతని మీద బాడ్ రిపోర్టు!

రోజులు గడుస్తున్నకొద్దీ రవికి ప్రయా ణీకుల మనస్తత్వాలు అర్థం అవుతున్నా ఉప యోగం మాత్రం ఉండటం లేదు! అతను ఎంతో కరక్టుగా ఉంటాడని మిగిలిన కండక్ట ర్లకు తెలిసింది. వారు అతడిని మెచ్చుకొన్నా అంత నిర్మోహమాటంగా బ్రతకలేవనిసలహా ఇచ్చారు. ఆ మాటల్ని లక్ష్యపెట్టలేదు రవి.

ఇంకా కొంతకాలం గడిచింది. సమా జంలో నీతి నిజాయితీలకు ఉన్న స్థానం ఏమిటో రవికి పూర్తిగా అర్థంకాసాగింది.


ఒకరోజు బస్ మామూలుగానే రష్‌గా వుంది. ఓ మధ్యవయస్కురాలు తన టికెట్ తీసుకోవడానికి వెనక మగవాళ్ళు ఉన్నారంది. కాని రవికి ఎందుకో అనుమానం వేసింది. "ఆ మగవాళ్ళు ఎవరో చూపమ"ని మర్యాదగా అడిగాడు.

"ఇంతరష్‌లో ఎలా చూపమంటావ్? టికెట్ తీసికొనే ఉంటాడులే" అంటూ గద్దించింది. ఏమీ మాట్లాడలేకపోయాడు. గట్టిగా అరచి 'ఆమె టికెట్ ఎవరుకొన్నార'ని అడిగినా అంతరష్‌లో ప్రయోజనం ఉండదు. అయిదారు స్టాపుల తర్వాత ఆమె బస్ దిగడానికి ఉపక్రమించింది. రవి వెంటనే బస్ దిగేముందు డోర్‌వద్దకు వెళ్ళి... టికెట్ తీసికొన్న వ్యక్తిని చూపమని ఆమెను అడి గాడు. ఆమె ఒక్క క్షణం తెల్లబోయినా... వెంటనే తేరుకొని... రవిని దబాయించడం మొదలుపెట్టింది. అయినా రవి బెదరలేదు! 'టికెట్ కొనమని అడగడం నా బాధ్యత' అంటూ ఆమెను నిలదీసాడు.

బస్‌లో ఉన్న ప్రయాణీకు లందరికీ... ఆమె టికెట్ కొనలేదని తెలుసు! కానీ ఒక్కరూ ముందుకువచ్చి... ఆమెచేత టికెట్ కొనిపించడానికి ప్రయత్నించలేదు. పైగా బస్ లేట్ అవుతోందని రవిని తొందర పెట్ట సాగారు. ఒక స్త్రీని పట్టుకొని గొడవ చేస్తు న్నావని కూడా కొందరు అనసాగారు. చేసేది లేక రవి ఆమెను వదిలి వేయాల్సి వచ్చింది.

రవి అలా ఖచ్చితంగా ఉండటంతో ఫలి తాలు తీవ్రంగా తయారయ్యాయి. బస్ కెపా సిటీ కంటే... రెట్టింపు జనం కొన్ని ట్రిప్ లలో ఎక్కుతూ ఉండేవారు. దాంతో టికెట్‌లు కొట్టడం ఇంకాస్త ఆలస్యం అయ్యేది! ప్రయాణీకుల సంఖ్య పెరగడంతో గొడవలూ పెరిగేవి! ఫలితం... అతని బస్ ఎప్పుడూ సమయానికి నడిచేది కాదు! అటు వంటి సమయాల్లోనే... ఎన్నోసార్లు... చెకింగ్‌లూ... అతనిమీద బాడ్ రిపోర్టులూ!

ఇంకొకరోజు... చివరి ట్రిప్‌లో ఉన్నాడు రవి. రాత్రి పదిగంటలు దాటుతోంది! నలు గురు విద్యార్థులు బస్ ఎక్కారు. వారంతా తమ తండ్రుల కష్టార్జితాన్నీ...పిత్రార్జితాన్నీ బ్రాందీ, విస్కీలుగా మార్చి...నరనరాల్లోనూ ఎక్కించి... కైపుతో, ఎర్రబడ్డ కళ్ళతో... పోట్లాడటాన్కి ఎవరు దొరుకుతారా? అన్నట్లు కూర్చున్నారు బస్‌లో.



Eswar

"గుడ్డిపూలలో గడ్డిపువ్వు"

రవి వారిని 'టిక్కెట్' అన్నాడు!

'పాస్' అన్నారు— అందరూ!

పాస్ చూపించమన్నాడు రవి.

"తమనే పాస్ చూపించమని అడగడమా! ఎన్ని గుండెలు ?" అంటూ ఎదురుతిరిగారు.

బస్‌ని ఆపాడు రవి. టిక్కెట్ తీసికోందే బస్ కదలనివ్వనన్నాడు. "ఏంచేసినావురే! మేం టిక్కెట్ కొనేది లేదు"ని మొండికేసారు ఆ విద్యార్థులు.

రవికి సంతం పెరిగింది. డ్రైవరు వద్దకు వెళ్ళి బస్‌ను రాబోయే పోలీస్‌స్టేషన్ ముందు ఆపమన్నాడు. అయితే డ్రైవరు అందుకు ఒప్పుకోకపోగా...ఆ విద్యార్థుల వైపు మొగ్గు చూపాడు. బస్‌లో ఉన్న మిగిలిన వారుకూడా "బస్ లేట్ అయిపోతోంది" అంటూ వారిని వదిలేయమన్నారు.

కండక్టర్ ప్రమేయం లేకుండానే బస్ బయలుదేరింది. స్థాణువులా నిల్చుండిపోయాడు రవి. అతడిని చూసి విద్యార్థులంతా నవ్వసాగారు! ఇంకోసారి మర్యాదగా వాళ్ళని 'టిక్కెట్' అడిగాడు.

వెంటనే వాళ్ళంతా రవి మీదకు ఉరికి అతడిని తలోక దెబ్బావేసి బస్ దిగారు. బస్‌లో ఉన్న ప్రయాణీకుల్లో ఒక్కరూ ఆ సంఘటనను వ్యతిరేకించలేదు. కనీసం అతని తోటి ఉద్యోగస్థుడయిన డ్రైవర్ కూడా అతనికి సహాయపడలేదు. అదే మన సమాజం ప్రత్యేకత!

ఆ మర్నాడు రవిమీద అనేక'ఆరోపణల'తో ఒక రిపోర్టును కొందరు ప్రయాణీకులు పై అధికార్లకు సమర్పించారు. వారిలో క్రితంరోజు రాత్రి రవితో పోట్లాటకు దిగిన వారు కూడా ఉన్నారు.

అప్పటికే రవిమీద ఎన్నో బాడ్ రిపోర్టులు ఉండటంతో ఆ పరిస్థితుల్లో అతడిని కొంత కాలంపాటు సస్పెండ్ చెయ్యక తప్పలేదు అతని పై అధికార్లకు.

సమాజాన్ని ఉద్ధరిద్దామనుకొన్న రవి ఘోరంగా ఓడిపోయాడు. నీతి నిజాయితీలకు ప్రాణం యిచ్చిన రవి తనతోటి పౌరుల కారణంగానే... అసమర్థుడుగా పేరుతెచ్చుకొన్నాడు. కనీసం కొందరు ప్రయాణీకులయినా... అతనికి తోడుగా ఉండి ఉంటే రవి తన లక్ష్యాన్ని చేరేవాడేమో ?

కలి కాలం!

అన్యాయం గెలిచే కాలం
న్యాయం నిలిపివేసే కాలం...
అబద్ధమే...సొమ్మైన కాలం
డబ్బుకు దాస్యమైన కాలం
పార్టీలు మారే కాలం
ప్రమాణాలు మారే కాలం
మందగాలు ప్రబలే కాలం
దొంగలే పడలే కాలం
వివాదాలు పెరిగే కాలం
సమ్మెలవ్వో జరిగే కాలం
పగలు హననే గుడిసే కాలం
అగచాట్లతో బ్రతికే కాలం
నీతి తప్పు చేసే కాలం
జాతి ముప్పు చేసే కాలం
మానభంగం పెరిగే కాలం
కులతత్వం పెరిగే కాలం
ఇదే కలికాలం!
చాలా విచిత్రమైన కాలం.

— ఎస్. వి. ఆర్. సత్యనారాయణమూర్తి

సస్పెండ్ అయిన క్రొత్తల్లో... రవికి ఎంతో హాయిగా ఉండేది. కానీ రోజులు గడుస్తున్నకొద్దీ... అతనికి తన కుటుంబపరిస్థితి గుర్తుకు రాసాగింది! రిటైర్ అయిన తండ్రికి చేదోడు... వాదోడుగా ఉందామనుకున్న రవికి అంతా అయోమయంగా ఉంది.

తన బాధ్యత ఏమిటో...తనకు తెలియని... ఈ సమాజంతో... ప్రతిరోజూ రాజీపడటానికి రవి అంతరంగం ఒప్పుకోలేదు! అందువల్లే మళ్ళీ... అతడు సస్పెన్షన్ సమయం పూర్తయినా... కండక్టరుగా ఉద్యోగంలో చేరలేదు.

రెండేళ్ళు నిరుద్యోగంతో ఎన్నో బాధలు అనుభవించిన రవి... ఆరు నెలల పాటు ... ఉద్యోగిగా నరకాన్ని అనుభవించి... మళ్ళీ దేశంలో ఉన్న... కోట్లకొద్దీ నిరుద్యోగుల జాబితాలో కలిసిపోయాడు.

రవి అలా నిరుద్యోగి కావడాన్ని... అతని కుటుంబం కష్టాల్లో పడటాన్ని కారణం ఈ నేటి సమాజంలో ప్రబలిన జడత్వమే! అలా రోజురోజుకీ కుళ్ళిపోతున్న మన సమాజంలో రవి లాంటి అభాగ్యులు ఎందరో!

14

సీరియల్

రాగలహరి

శ్రీమతి మాధవపెద్ది పుణ్యశీలాప్రసాద్

(గతసంచిక తరువాయి)

జరిగినకథ — 5 : ఆదర్శ దాంపత్య జీవితం సాగిస్తున్న చరణ్, పల్లవిలకు సంవత్సరాలు గడుస్తున్నా పిల్లలు కలగక పోవటంతో, బంధువుల దృష్టంతా వాళ్ళ మీదే వుండేది. కొంత కాలానికి పల్లవికి 'గొడ్రాలు' అన్న పేరు స్థిరపడి పోయింది. ఓ శుభ ముహూర్తాన ఆమె కడుపు తోందన్న వార్త ఆ దంపతులను ఆనంద పరచినా, బిడ్డనెత్తుకునే వరకూ నమ్మకం లేదేమో! అన్న అనుమానం వాళ్ళని విచార సాగరంలో ముంచెత్తుతూ వుంటుంది. చరణ్ పల్లవిలకు పుట్టిన పాపకు 'శ్రుతి' అని పేరు పెట్టుకొంటారు. చరణ్‌కి ప్రమోషన్ రావటంతో చాలా బిజీ అయి పోతాడు. డ్రామాలో బాగా యాక్టింగ్ చేసిందని శ్రుతిని అందరూ మెచ్చుకుంటుంటే, ఆమె కన్నతండ్రి చరణ్ రాక పోవడం తీరని వ్యధకు గురి చేస్తోంది పల్లవిని. పల్లవి మళ్ళీ గర్భవతి అయిందని తెల్సిన చరణ్‌కి లోగడ డాక్టర్ చెప్పిన విషయం గుర్తుకు వస్తుంది. అతని మనస్సు పరి పరి విధాల ఆలోచిస్తూంటుంది. పాపను కన్న పల్లవి ప్రాణం పోవడంతో చరణ్ పిచ్చివాడవుతాడు. ఇక శ్రుతి పరిస్థితి వర్ణనాతీతం.

శ్రుతి స్కూలు ఫీజు కట్టాలి. రిమైండర్ పంపించినా చరణ్‌కి పట్టలేదు. అసలతడు ఈ లోకంలో వుండడు.

"చూడమ్మా శ్రుతీ, నువ్వు స్కూలు ఫీజు కట్టాలి. అమ్మవుంటే అన్నీ చూసుకునేది. ఈ ఉత్తరం తీసుకువెళ్ళి నాన్నగారికి చూపించు—ఏమంటారో నాతోవచ్చి చెప్పు—"

అంది హెడ్‌మిస్ట్రెస్ ఒకరోజు శ్రుతిని పిల్చి, ఉత్తరం ఒకటిచ్చింది శ్రుతికి.

శ్రుతి తీసుకుంది ఉత్తరం

"పోనీ నేనేవచ్చి నాన్నగారితో మాట్లాడేదా అమ్మా ?" అందావిడ.

"వద్దులెండి మిస్. నేనే తెస్తాను ఫీజు."

"నాన్నగారు ఆఫీసుకి వెళ్తున్నారా ?"

"లేదు మిస్, ఇంకా వెళ్ళడంలేదు." అంది శ్రుతి.

ఆ సాయంత్రం—

హెడ్ మిస్ట్రెస్ ఇచ్చిన ఉత్తరం తీసుకుని తండ్రి గదిలోకి వెళ్ళింది, బెదురుతూనే శ్రుతి.

"నాన్నా... ! మా స్కూలు ఫీజు కట్టాలిట... హెడ్ మిస్ట్రెస్ నీకి ఉత్తరం ఇమ్మన్నారు..." అంటూ అందించింది.

మౌనంగానే అది అందుకున్నాడు చరణ్. అది చదివి—

"శ్రుతీ...! ఈ సంగతులన్నీ అమ్మకి చూపించరాదూ? నాదాకా ఎందుకు చెప్పు?" ఎంతో మామూలుగా అన్నాడు చరణ్.

ఏదో అనబోయిన శ్రుతి తండ్రిని తదేకంగా చూసింది

చరణ్‌కి గడ్డం పెరిగి వుంది. కళ్ళు లోతుకు పోయాయి.

"అమ్మే నిన్నడగమంది నాన్నా..." అంది అప్రయత్నంగా, రాజమ్మ మాటలు తల్చుకుంటూ !

"సరే, తీసుకో... ఇస్తానుండు !" బీరువా తీసి డబ్బు తీసి శ్రుతి చేతిలో పెట్టాడు.

ఎంత కట్టాలో తెలియని శ్రుతి తండ్రి ఇచ్చినంతా తీసుకుంది.

*　　*　　*

ఉదార స్వభావుడైన పై ఆఫీసరు, చరణ్‌కి ఇవ్వగలిగినంత సెలవు ఇస్తూ వచ్చాడు.

అసలు చరణ్ చాలా ఎఫిషెంట్ ఆఫీసు పనిలో. పనిలో చేరిన ఇన్నేళ్ళల్లోనూ ఎంతో అవసరమైతేనే తప్ప, సెలవే పెట్టలేదు చరణ్. అందుకని అంత అభిమానం చరణ్ అంటే పై ఆఫీసరుకి. ఇప్పటి చరణ్ పరిస్థితికి ఆయనకి చాలా జాలీ, సానుభూతీ వున్నాయి, చరణ్ పట్ల! తను వీలైనప్పుడల్లా, స్వయంగా డాక్టరు దగ్గిరికి తీసుకెళ్తున్నాడు చరణ్‌ని. కొంత డబ్బు అవసరాలు కూడా ఆయన చూస్తున్నాడు. బ్యాంకు నించి డ్రా చెయ్యడం, లాంటి వాటిల్లో సహాయంగా వున్నాడు. మొత్తానికి చరణ్ కుటుంబానికి సహాయ పడుతున్న వారిలో ఆయనే ప్రథముడు. ఆయన చరణ్‌లో తన తమ్ముణ్ణి చూసుకుంటున్నాడు. ఆయన తమ్ముడు కూడా భార్య మరణించడంతో, క్రుంగిపోయి, వ్యసనాలకు లోనయి మరణించాడు. చరణ్ కూడా ఆ విధంగా కాకూడదని ఆయన తాపత్రయం! తమ్ముడికి పిల్లలులేరు, కానీ చరణ్‌కి పిల్లలున్నారు! పల్లవి పోయి నెల దాటింది. చరణ్ ధోరణిలో పెద్ద మార్పేమీ లేదు.

*　　*　　*

పాపకి నెల వెళ్ళింది. రాజమ్మ ఎవరూ చెప్పకుండానే జాగ్రత్తగా చూసుకుంటోంది పాపని. ఈ నెలరోజుల్లోనూ శ్రుతి కొంత వరకు, తన పనులే కాకుండా 'పాప పనులు చెయ్యడం కూడా నేర్చుకుంది. రాజమ్మదగ్గర జోల పాటలు పాడడం నేర్చుకుంది. పాప మరీ ఏడిస్తే ఉయ్యాల్లో వేసి జోల పాట పాడేది. రాజమ్మ పెద్దకూతురు ఆ పక్కవూళ్ళో వుంటోంది. ఆమెకు పురుడు వచ్చిందని అల్లుడు అత్తగారికి టెలిగ్రాం ఇచ్చాడు రమ్మని.

రాజమ్మకి వెళ్ళడం ఇష్టంలేదు.

వెళ్ళక తప్పదు.

ఇన్నాళ్ళనించీ పని చేస్తున్నా చరణ్‌తో ఎక్కువగా ఎప్పుడూ మాట్లాడలేదు రాజమ్మ. ఇప్పుడు మాట్లాడాలంటే భయం.

ఈ మాట అయ్యగారికి చెప్పి సెలవు తీసుకోవాలి. ఎట్లా చెప్పాలి? ఆలోచిస్తోంది.

అయ్యగారికి అసలే మనసు బాగాలేదు. తనేం చెయ్యాలి ?

శ్రుతితో చెప్పి తండ్రితో చెప్పమంటే సరి—

ఇప్పుడామెకు డబ్బు అవసరమే.

శ్రుతితో చెప్పింది—

రాగలహరి

"పాపా శృతీ, నేను మా అమ్మాయిగారి వూరు వెళ్ళాలి, ఒక నెలరోజులు. ఎవరినన్నా పెట్టేపోతానులే—నా బదులు"

"అంటే ?"

"నేను రాకపోతే నా బదులు ఇంకో ఆవిడ వస్తుందన్నమాట! నీకేం భయంలేదు. నేను చేసే పన్లన్నీ ఆవిడ చేస్తుంది. రామూ వుంటాడుగా ?

చూడమ్మా! ఈ సంగతి శాస్త్రి నాన్న గారితో చెబుతావా ? నాకు...నాకు... కాస్త డబ్బుకూడా కావాలమ్మా... అడుగమ్మా..."

"అడుగుతాను రాజమ్మా" అంటూనే పైకి వెళ్ళింది శృతి.

చరణ్ కుర్చీలో కూర్చుని – తమ పెళ్లి ఫొటోనే తదేకంగా చూస్తూవున్నాడు.

అది వాళ్ళ పెళ్ళిరోజు.

"నాన్నా..."

నెమ్మదిగా పిల్చింది శృతి.

"ఎవరూ ? నువ్వామ్మా శృతీ! రా"

శృతిని దగ్గిరికి తీసుకున్నాడు

"మీ అమ్మ చూశావా, ఏంచేసిందో శృతీ, మనమీద కోపంవచ్చి వెళ్లిపోయింది."

"నేను తప్పు చేశానే అనుకో, నన్ను శిక్షించాలి కానీ, ఇదేంపని శృతీ. నిన్ను ముక్కుపచ్చలారని నిన్ను అన్యాయం చేస్తుందా ? తప్పుకదూ?" అన్నాడు తనే చరణ్

"నాన్నా; అమ్మ ఎక్కడికీ పోలేదు. తెలుసా ? ఇక్కడా – ఇక్కడా వుంది. మళ్ళీ వచ్చేస్తుంది" తన గుండెల్నీ, తండ్రి గుండెల్నీ చూపించింది శృతి.

"శృతీ" అక్కున చేర్చుకుని బావురుమన్నాడు.

తన చిన్నారి చేతులతో తండ్రి కన్నీరు తుడిచింది శృతి.

ఆవేశం, ఆవేదన చుట్టుముట్టాయి చరణ్ ని. మళ్ళీ ధోరణి మారింది!

ఇది కనిపెట్టిన శృతి నెమ్మదిగా "నాన్నా! రాజమ్మ వాళ్ళవూరు వెళ్ళాలిట – డబ్బు కావాలిట" అంది.

"శృతీ, ఫో ఇక్కడ్నించి. నన్ను డిస్టర్బు చెయ్యకు. పోయి అమ్మనడుగు. ప్రతి చిన్న దానికీ నన్నే అడుగుతావేం. ... ఇదిగో పల్లవి... ఇదేదో అడుగుతోంది చూడు... నాకు చాలా పనుంది..."



అర్థం కానట్లు చూసిన శృతికి మళ్ళీ రాజమ్మ మాటలు జ్ఞాపకం వచ్చాయి.

"నాన్నా...! అమ్మ బాత్ రూములో వుంది, నిన్నే అడిగి తీసుకోమంది!"

"అబ్బబ్బబ్బ.." విసుగ్గా అంటూ లేచి, బీరువా తీసి డబ్బు శృతి చేతికిచ్చాడు

శృతి అది తీసుకుని, "ఇప్పుడే వస్తా నాన్నా...!" అంటూ రివ్వున కిందికి పరిగెత్తింది.

రాజమ్మ చేతిలో పెట్టింది ఆ డబ్బు ఆ డబ్బు కరెక్టుగా రాజమ్మకి రెండు నెలల జీతం అంత వుంది. తను తీసుకోవాల్సింది అంతే! అమ్మగారు పోయాక తను జీతం తీసుకోనే లేదు.

అది తీసుకుని "వస్తానమ్మా శృతీ... జాగ్రత్త... శాంతమ్మను పంపిస్తాను... పాప జాగ్రత్త..." అని వెళ్ళిపోయింది రాజమ్మ.

* * *

రాజమ్మ లాంటిది కాదు శాంతమ్మ పని సరిగ్గా చెయ్యదు. పాప పన్లన్నీ శృతేచేస్తోంది. శాంతమ్మ అతి కష్టంమ్మీద వంట మాత్రం చేస్తోంది. అదీగాక, కాస్త చెయ్యి వాటం వున్న మనిషి. ఇంటి పరిస్థితి కనిపెట్టి, సామాన్లు కొన్ని అటూ ఇటూగా తనింటికి చేరవేయసాగింది. వాటిల్లో కాఫీపొడి,పంచదార దగ్గర్నుంచి పాప పాలడబ్బాల దాకా వున్నాయి.

పనివాడిది కనిపెట్టి, ఒకటి రెండుసార్లు హెచ్చరించాడు.

వాడి మాట అసలు లక్ష్యపెట్టదు, శాంతమ్మ. యజమానురాలులేదు. యజమాని మతిస్థిమితం లేని మనిషి. శృతి పసిపిల్ల! ఇంక అడ్డేముంది?

ఒక రోజు—

"శాంతమ్మా...! పాప బట్టలు వాసనగా వున్నాయి. వుతకలేదా?" అడిగింది శృతి.

రాజమ్మ రోజూ డెట్టాల్ నీళ్లల్లో వుతికేది పాపవి!

"చిన్న పిల్లల గుడ్డలు అంతేలేవమ్మా! వేలెడున్నావు, నాకు చెప్తావా? అయినా గడియ గడియకీ ఈ పాకీ పనులు ఎవరు చేస్తారు? నేను వంట మాత్రం చేస్తాను. అంతే! ఆ పన్లన్నీ నాకు అలవాటు లేవు, నేను చెయ్యను." నోరు పెట్టుకుని అరిచింది శాంతమ్మ.

ఈ అరుపులు అలవాటు లేని శృతి బిక్క ముఖం వేసింది. ఉన్నవాటిల్లో మంచివి చూసి వేసింది పాపకి గుడ్డలు, శృతి. ఆడిస్తూ కూచుంది.

కాసేపు అక్కని చూస్తూ ఆడుకున్న పాప, ఆకలయిందేమో, ఏడుపు మొదలు పెట్టింది. శృతి ఒక్క పరుగున వెళ్లి "శాంతమ్మా, పాపకి పాలు పట్టు" అంది.

తీరిగ్గా తమలపాకులు నములుతూన్న శాంతమ్మ శృతి మాటల్ని వినిపించుకోనేలేదు.

"విన్నే శాంతమ్మా, పాపకి పాలు" అంది కొంచెం పెద్దగా శృతి.

"ఏమిటమ్మా అరుస్తావు? పాలు కావాలంటే కలుపుకో. నీ చెల్లె లేగా?" కసిరింది శాంతమ్మ.

అంతకు ముందు కొన్నిపనులు నేర్చుకున్నా పాలు కలపడం మాత్రం రాజమ్మే చేసేది. రాజమ్మ కలుపుతూ వుంటే చూడడంవలన శృతికి పాలు ఎట్లా కలపాలో లీలామాత్రంగా గుర్తుంది.

ఎప్పుడూ పాలు కలిపి సీసాలో పోసి పాప ఏడవకముందే రెడీగా శృతి చేతికిచ్చేది రాజమ్మ. శృతి పాలు పట్టేది.

ఇప్పుడు పాప ఏడ్చేస్తోంది. పాలు రెడీగా లేవు, కంగారుగా వుంది శృతికి.

కలిపే విధానం గుర్తు తెచ్చుకుంటూ ఫ్లాస్కు తెచ్చింది.

దాంట్లో ఎప్పుడూ వేడినీళ్లు వుండేవి, రాజమ్మ వున్నప్పుడు.

ఇప్పుడది కాళీగావుంది. కడిగి కూడా లేదు; ఆ ఫ్లాస్కులో ఇప్పుడు శాంతమ్మ కాఫీ పోసుకుని, పూటకి మూడుసార్లు తాగుతోంది తను!

"శాంతమ్మా! వేడినీళ్లు కావాలి" శృతి మళ్లీ అంది.

"నాకు తెలీదు!" శాంతమ్మ జవాబు.

"పెట్టివ్వు తొందరగా!"

"నువ్వే పెట్టుకో...! నీ ఈడుకి మా ఇళ్లల్లో ఆడపిల్లలు వంట కూడా చేస్తారు తెలుసా?" ఎత్తి పొడిచింది శాంతమ్మ.

శృతి తన వయసుకన్నా కొంచెం పెద్దదిగా కనబడుతుంది.

ఆ ఎత్తిపొడుపుతో, ఏడుపొచ్చింది శృతికి మొదట. తరువాత రోషం వచ్చింది. గబగబా వంటింట్లోకి వెళ్లి గాస్ స్టవ్ వెలిగించే ప్రయత్నం చేసింది.

ఎప్పుడూ ఆ పని చెయ్యక పోవడం వలన ఎట్లా అంటించాలో తెలీలేదు శృతికి. ఒక్కసారి భగ్గున మండింది స్టవ్! పెద్దగా అరిచింది.

శాంతమ్మ కూచున్న చోటునించి కదల లేదు. ముందు గదిలో వున్న పనివాడు రాము పరుగెత్తు కొచ్చాడు.

"చిన్నమ్మా...! నువ్వు లే..." పరిస్థితి అర్థం చేసుకుని తనే స్టౌమీద నీళ్లు పెట్టాడు.

కళ్లనీళ్లతో స్టౌకి దూరంగా నిలబడింది శృతి. పాప గుక్కపట్టి ఏడుస్తోంది. ఇంక ఆలస్యం చెయ్యకుండా పాలడబ్బా తీసు కొచ్చింది శృతి వంటింట్లోకి.

డబ్బా మూత తీసి చూస్తే ఖాళీ! అంతకి రెండురోజులక్రితమే విందు డబ్బాని ఓపెన్ చేశాడు పనివాడు.

"పాలపొడి అయిపోయిందే? ఎట్లా?" అంది అమాయకంగా శృతి.

ఇది శాంతమ్మ పనే అని గ్రహించాడు రాము. శృతి కింకా ఆ ఆలోచనలు తెలియవు. పాప ఏడ్చి ఏడ్చి గొంతు ఎండిపోతోంది. శృతికి కూడా చెల్లెలి ఏడుపు వింటూ వుంటే ఏడుపు వచ్చేస్తోంది. ఏంచెయ్యాలో తెలియడంలేదు. ఆ సమయంలో తమనిట్లా వదిలివెళ్లిన అమ్మమీద చాలా కోపం వచ్చింది శృతికి.

"చిన్నమ్మా, మనం కాఫీలో కలుపుకునే పాలున్నాయి, నీళ్లు కలిపి అవి పోద్దామా పాపకి? లేకపోతే ఇప్పుడు నాన్నగార్ని అడిగి పాలడబ్బా కొని తెచ్చేసరికి ఆలస్యమవదూ?" అన్నాడు పనివాడు.

తల వూపింది శృతి.

ఆ పాలల్లోనే కాసిని నీళ్లు కలిపి చల్లార్చి సీసాలో పోశాడు రాము.

శృతి పాపకి ఆ పాలు పట్టింది.

ఆకలితోవున్న పాప గట గటా ఆ పాలు

కొన్ని చిట్కాలు

* నిమ్మకాయలు ఎండిపోకుండా ఉండాలంటే తడి ఇసుకలో ఉంచాలి.
* చిన్న బొప్పాయి ముక్క నూరి ఉడుకుతున్న మాంసంలో వేస్తే అది త్వరగా ఉడుకుతుంది.
* కాకరకాయ చేదు విరగాలంటే వాటిని ముక్కలుగా తరిగి, బియ్యం కడిగిన నీళ్లలో ఒక గంటసేపు నాననివ్వాలి.
* కోసిన నిమ్మచెక్క ఉప్పు బుట్టలో పడవేసి ఉంచితే పాడవకుండా ఉంటుంది.
* నిమ్మరసం పిండుకొన్నాక ఆ చెక్కతో మోచేతులు, పాదాలు రుద్దితే అక్కడ ఉండే నలుపు తగ్గుతుంది!
* బొప్పాయి కాయకోసి ఆ ముక్కలను రాత్రి పడుకోబోయేముందు ముఖానికి రుద్దుకొని, పొద్దున్నేలేచి కడుక్కుంటే జిడ్డు కారటం తగ్గుతుంది.
* బంగాళాదుంపలను ఉడకబెట్టడానికి ఉపయోగించిన నీటిని పారబొయ్యకుండా దాన్ని వెండి పాత్రలను, స్టీలు పాత్రలను శుభ్రంగా తోమడానికి ఉపయోగించవచ్చును.
* ముదురుగా వున్న బెండకాయలను పారవెయ్యకుండా చిన్న ముక్కలుగా తరిగి ఉప్పు వేసి ఎండబెట్టాలి. కావలసినప్పుడు వొరుగులను నూనెలో వేయించుకో వచ్చును!

—ఎస్. విజయలక్ష్మి

తాగేసింది. తాగడం అయిపోగానే నిద్రపోయింది.

పాపని అట్లాగే చూస్తూ కూచుంది శృతి. అవతల పనివాడు శాంతమ్మని బెదిరించాడు.

"ఏమిటి నీ పని ? ఆ పిల్ల పాలపొడి అంతా ఖాళీచేస్తావా? అయ్యగారితో చెప్తానుండు."

"అయ్యగారు..." వెకిలిగా నవ్వింది శాంతమ్మ. "ఆయన ఈ లోకంలో వుంటే కదా? అయినా నేను ఖాళీ చేశానని నీ కెవరు చెప్పారు? అది నువ్వే ఎందుకు కాకూడదు?"

ఏం మాట్లాడలేక పోయాడు పనివాడు. ఆమెతో వాదించీ లాభంలేదు. ఏం చెయ్యాలా అని ఆలోచించాడు. తరువాత శృతితో అన్నాడు— "చిన్నమ్మా...! మనం ఇంక నించీ పాపకి ఈ పాలే పడితేనో? నీళ్ళు కలిపి పొయ్యడమే... మనకీ సులువు!"

"సరే...! నీ ఇష్టం" అంది శృతి.

ఆ పసి మనసుకి మోసాలూ, కుచ్ఛితాలూ తెలియవు. ఎట్లాగయినా పాపకి టైముకి పాలు పట్టాలి. అంతే తెలుసు.

15

పాపకి ఆ పాలు పడక విరోచనాలు మొదలయ్యాయి. పక్క గుడ్డలు మార్చడం, శుభ్రం చేయడం అంతా శృతే చేస్తోంది. చిన్నపిల్లలు భగవంతునితో సమానం అంటారు. నిర్మలమైన ఆ పసిపాపకి అసహ్యమనీ, సహ్యమనీ కూడా తెలీదు.

పనివాడు ఇది చూసి వారించాడు. కొంతవరకు, శృతిమీద జాలితో ఆ పనన్నీ తనే చెయ్యడం మొదలు పెట్టాడు.

నాలుగు రోజులు గడిచినా పాపకి విరోచనాలు తగ్గలేదు.

పనివాడు శృతితో "పాపని డాక్టరుకి చూపించాలమ్మా" అన్నాడు.

"ఎందుకు?"

"మంచిమందిస్తే పాపకి బాగవుతుంది."

"లేకపోతే తగ్గదా?"

"అవునమ్మా! నాన్నగారికి చెప్తావా?"

"ఓ...!"

శృతి తండ్రి దగ్గిరికి వెళ్ళింది.

"రామ్మా... శృతీ...! స్కూలుకి వెళ్తున్నావా? పాఠాలు అర్థమవుతున్నాయా ?"



CAS/OPPL/3/80/TEL

వంటలు



ముల్లంగి పొడి

కావలసిన వస్తువులు : ముల్లంగి — 1 కె. జి, పచ్చిమిర్చి — 6, ఉప్పు — 2 టీ స్పూన్లు, పచ్చి శెనగపప్పు 4 చెంచా, మినపప్పు — 1 చెంచా, నూనె — 4 చెంచాలు, కరివేపాకు, కొత్తిమిరి, ఆవాలు, పసుపు — అరచెంచా.

తయారుచేయు విధానము : ముందుగా ముల్లంగిని నీటితో శుభ్రంగా కడిగి, పై తోలు తీసివేసి, కొబ్బరికోరు పీటలో తురుము కోవాలి. పచ్చిమిర్చి, ఉప్పు రోటిలో వేసి మెత్తగా నూరుకోవాలి. తర్వాత ముల్లంగి కోరులోని నీటిని గట్టిగా పిండి, కోరును ఒక ప్లేట్లో వుంచుకోవాలి. స్టౌపై బాణలిఉంచి అందులో నూనె, ఆవాలు వేయాలి. ఆవాలు చిటపటలాడిన పిదప, పచ్చి శెనగపప్పు, మినపప్పు వేసి, దోరగా వేయించి, పసుపు, కరివేపాకు, కొత్తిమిరి, నూరిన పచ్చిమిర్చి, ముల్లంగి కోరును వేసి, సుమారు పది నిమిషాలపాటు బాగా వేయించాలి. వేడివేడిగా తింటే రుచికరంగా ఉంటుంది.

— కె. జి హేమలత

ఎగ్ పకోడి

కావల్సిన వస్తువులు :— కోడిగ్రుడ్లు — నాలుగు, సెనగపిండి — పావుకేజి, కారం, వుప్పు — తగినంత, మంచినూనె — పావు కిలో, లవంగాలు — పావు తులం, ఏలకు పొడి — అరస్పూను.

తయారుచేయు విధానము :— సెనగ పిండిలో, కోడిగ్రుడ్లను కొట్టి అందులోని తెల్లనిసొనను, చందమామను కలియబెట్టాలి. ఇందులో తగినంత కారంను, వుప్పును, లవంగాల ముక్కల్ని, ఏలకుల పొడిని కలపాలి. మంచినూనెలో పకోడీలమాదిరిగా వేయించాలి. ఈ ఎగ్ పకోడిని వేడి వేడిగా వున్నప్పుడు తింటే ఎంతో రుచిగా వుంటుంది.

కె. సీతాదేవి

"ఆ...! బాగా అర్థమవుతున్నాయినాన్నా! ఇప్పుడన్నా అర్థం కాకపోతే విన్నడుగుతాగా?" కొంతసేపు స్కూలు కబుర్లు చెప్పింది.

"నాన్నా! పాపకి బాగాలేదు... ఆస్పత్రికి తీసికెళ్ళాలి... డబ్బులు కావాలి..." అంది కాసేపటికి.

"ఏ పాపకి...?" అన్నాడు యధాలాపంగా చరణ్

"అదే... మన కృతికి...!"

"దానికా...?" మొహం వివర్ణమయింది.

"వంట్లో బాగాలేకపోతే పోనీ...చస్తుంది ...అంతేగా?... పీడా వదులుతుంది... దాని వల్లే మనకి కష్టాలు... మీ అమ్మను చంపిందది మీ అమ్మ మనకి దూరమయింది ఆ రాక్షసి వల్లనే. అది చావాలి. చావాలి. చావాలి. లేకపోతే నేనే దాన్ని చంపేస్తాను. అప్పుడే నాకు మనశ్శాంతి."

భయంకరంగా వున్న తండ్రి మొహం చూస్తూనే హడలిపోయింది శృతి.

అప్రయత్నంగానే పెద్దగా ఏడ్చేసింది!

అంత కోపంలోవున్న చరణ్ శృతి ఏడుపు విని కరిగిపోయాడు. శృతిని గుండెలకదుముకుని తనూ ఏడ్చేశాడు

ఇంకేం మాట్లాడలేదు శృతి.

తరువాత కిందికి దిగి వచ్చేసింది.

పనివాడితో తండ్రి డబ్బివ్వలేదని చెప్పింది.

రా గ ల హ రి

రాము చాలాసేపు ఏదో ఆలోచించిన మీదట చటుక్కున లేచాడు.

ఇంట్లో, దేంట్లోనో ఒక మూలన వున్న కాసిని గసగసాలు తెచ్చాడు. వాటిని మెత్తగా నూరి, నీళ్ళల్లో కలిపి, పాపకి ఒకస్పూను పట్టాడు. అట్లాగే రోజుకి మూడునాలుగు సార్లు చేస్తూ వచ్చాడు. ఆ తరువాతరోజుకి కాస్త నిమ్మళించింది పాపకి.

"నీకెవ్వరు ఇవరు చెప్పారు?" అంది శృతి. ఎంతో గొప్పవాణ్ణి చూసినట్లుగా పని వాణ్ణి చూస్తూ.

వాడు దానికే మురిసిపోతూ "మా అమ్మ ఎప్పుడో, మా తమ్ముడికి ఇట్లాగే పోస్తూ వుంటే చూశాను. అందుకని వచ్చు"అన్నాడు.

"డబ్బులిస్తేగాని డాక్టర్లు రారా?... పోన్లే, మనమే తయారు చేశాంగా మందు!" అంది శృతి.

ఏమయినా పాపకి బాగవుతున్నందుకు సంతోషించింది శృతి.

ఆ తరువాత రోజు స్కూలుకి వెళ్ళినప్పుడు హెడ్మిస్ట్రెస్‌తో మాట్లాడుతూ... ప్రత్యేకంగా పనివాడు చేసిన వైద్యాన్ని పొగుడుతూ చెప్పింది. హెడ్ మిస్ట్రెస్ ప్రతిరోజు శృతిని కూచోబెట్టుకుని, కాసేపు కబురు చెప్పి మరీ ఇంటికి పంపిస్తుంది.

ఆ కబుర్లల్లో ఎక్కువగా జీవితంలో కష్టాలూ, బాధలు ఎన్ని రకాలో, అవన్నీ మనుషులు ఏ విధంగా అనుభవిస్తున్నారో, అసలు కష్టాలు వస్తే ఏవిధంగా ధైర్యంతో ఎదుర్కోవాలో చెప్పేది. ఏ కష్టమొచ్చినా, ఏ నష్టమొచ్చినా అన్నీ మన మంచికేననిఅనుకోవాలని చెప్పేది. ఎంత కష్టంలోనయినా— ఎంత క్లిష్టసమయంలోనయినా,ఎక్కడో ఒక చోట తేజో రూపంగా, రేఖా మాత్రంగా— దేవుడి సహాయం ఉండనే ఉంటుందనీ, అది మనం గ్రహించాలనీ బోధించేది.


అన్నిటినీ అమాయకంగా వింటూ వుండేది శృతి, అన్నిటినీ అర్థంచేసుకోవడానికే ప్రయత్నించేది. ఆవిడచెప్పే మాటలన్నీ శృతి మనసులో అర్థమయినంతవరకు పనిచేస్తూనే వుండేవి. అందుకే హెడ్ మిస్ట్రెస్‌తో ఆ విషయం చెప్తున్నప్పుడు శృతి, తనంతట తనే అన్నది —

"ఆ టైములో మా ప ని వా డి కి ఆ ఐడియా రావడం దేవుడు చేసిన సహాయమే.. మిస్..."

"అవునమ్మా... నువ్వన్నది నిజం!" అని ముద్దుకుందావిడ శృతిని.

శృతి ఇప్పుడు తనంతటతనే రెడీ అవుతున్నా, ఎంతో క్లీన్‌గా, నీట్‌గా, ముద్దుగా వుంటోంది!

(ఇంకా వుంది)


ప్రకృతినిండా
సమ్మోహనాకారం
నిండినపుడు మీరు
అభిలషించేది ఏమిటి?



స్పీడ్‌గా టైప్ కొడ్తున్న ముంతాజ్ వైపు తదేక దృష్టితో చూస్తున్నాడు సమీర్ ందరి దృష్టి ఆమెవైపే వుంది. ఆమె ఆ ఆఫీసులో ప్రవేశించి యిప్పటికి నెలరోజులు గడచి పోయాయి ఆమె పట్ల ఆ ఆఫీసులో అందరికీ గౌరవాభిమానాలున్నాయి. ఎర్రంచు తెల్లచీర కట్టుకొని, ఆ అంచుకు మ్యాచ్ అయ్యేలా ఎర్ర జాకెట్టు ధరించింది మెడలో తెల్లపూసల దండ అందంగా అమర్చివుంది ఫ్యాన్‌గాలికి ఆమె నుదుటిపై ముంగురులు హాయిగా నాట్యమాడుతున్నాయి. సున్నితమైన ఆమె చేతివ్రేళ్ళు 'కీ' బోర్డుమీద విసుగు చెందని విక్రమార్కునిలా పనిచేస్తున్నాయి టయిమ్ ప్రకారంగా వచ్చి, అవసరానికి మించి మాట్లాడని ఆమె గంభీరతను, కార్యదీక్షను చూచిన వారందరికీ ఆమె పట్ల సదభిప్రాయం వుంది.

సరిగ్గా లంచ్ టైమయింది. అందరూ సీట్లనుండి లేచారు. సమీర్ మెల్లగా లేచి, ఆమె సీట్ వద్దకు నడిచాడు.

"మిస్ ..." అంటూ పిలిచిన అతని కంఠంలో ఏదో ఆత్మీయత, ఆరాధన యిమిడి వున్నాయి.

"ఏమిటి" అన్నట్లుగా చిరునవ్వుతో అతని వైపు చూసిందామె

తిరిగి మాట్లాడటానికి కాస్త తడబడ్డాడు సమీర్

"మీ రేమీ అనుకోకపోతే .. నాతోపాటు క్యాంటీన్‌కు వస్తారా ?"

సమాధానం కోసం నిలబడ్డాడతను ఈసారి ఆమె తటపటాయించింది. సభ్యతగా ఉండదని టైప్ చేసిన కాగితాలు ఓ ప్రక్కన సర్దిపెట్టి లేచి నిలబడింది ముంతాజ్.

ఇద్దరూ కలసి క్యాంటీన్ వైపు నడవసాగారు

"మీరేమీ అనుకోకపోతే ఒక్కమాట ... మీరీ ఉద్యోగం ఎందుకు చేస్తున్నారు?" ప్రశ్నించాడతను

"అందరూ ఎందుకు చేస్తుంటారు ? నా అవసరాన్నిబట్టి నేను జాబ్ చేస్తున్నాను. ఈ రోజుల్లో ఉద్యోగం ఒక్క పురుష లక్షణమే కాదుగా?" ఎదురు ప్రశ్నవేస్తూ నవ్విందామె.

ఆమె మాటల్లో నిజం వుంది. ఈ నవ నాగరిక ఆధునిక యుగంలో ఉద్యోగం కేవలం పురుషులకే ప్రత్యేకింపబడిలేదు. చేయగల సమర్థత, చేయవలసిన అవసరం వుండి అవకాశం లభిస్తే స్త్రీలు కూడా పురుషులతోపాటుగా ఉద్యోగాలు చేయవలసి వుంటుంది. సమీర్ మళ్లీ మాట్లాడలేకపోయాడు. ఇద్దరూ కలసి కాఫీ త్రాగారు. తిరిగి వస్తూ అన్నాడు సమీర్, "మీరేమీ అనుకోలేదు గదా ... అదే ... మిమ్మల్ని ఉద్యోగ విషయంలో ప్రశ్నించినందుకు."

"అందరూ అడిగే మాటే మీరూ అడిగారు. ఇందులో అనుకోవలసినది ఏమీలేదు." అంటూ నవ్వింది ముంతాజ్.

ఆ మాటతో సమీర్ హాయిగా రిలీఫ్ పొందాడు.

*　　*　　*

ఆనాటి నుంచి సన్నిహితులైన వారిద్దరి మధ్య స్నేహం ప్రణయంగా మారింది. పలకరింపుగా నవ్వే ఆమె మోములో ఎన్నెన్నో అందాలను చూశాడతను. ఆ అందాలన్నింటినీ తన హృదయంలో పదిలంగా దాచుకున్నాడు. తన గుండెల్లో ఆమెపట్ల పెంచుకున్న ప్రేమను ఆమె ముందొకనాడు వ్యక్తపరచాడు. "తాజ్ .. మన యీ స్నేహాన్ని ఓ పవిత్రమైన బంధంగా మలుచుకొని, ఒకే బాటలో యిద్దరం కలసి పయనిద్దాం. తాజ్ ... నేను నిన్ను పెళ్లి చేసుకుంటాను. ఏమంటావ్ ?"

"సమీర్...త్వరపడి నిర్ణయాలు చేసుకోవడం వేరు. పెళ్లి చేసుకొని ఆ తర్వాత బాధపడటంవేరు. ఒక్కోసారి మనం చేసుకొనే నిర్ణయాలు ఆ తర్వాత విషవలయాలుగా మనసుల్ని ఛేదిస్తూవుంటే బ్రతకలేము కూడానూ ... రేపు ఆదివారం ... నీకో విషయం చెప్పాలి. అంతేకాదు ... నీ నిర్ణయానికి నా సమాధానం కూడా అక్కడే చెప్పాలి. అందుకనే రేపు ఉదయం ఆరుగంటలకు నీవు నాతోపాటు ఓ చోటుకు రావాలి." అంటూనే ఆమె బస్సెక్కి వెళ్లిపోయింది.

"నా ప్రేమకు తగిన సమాధానం చెబుతానంటూ ఈ హాస్టల్‌కు తీసుకొచ్చావేమిటి ?" ఆశ్చర్యపోతూ అన్నాడు సమీర్. ఆ ప్రశ్నకు సమాధాన మివ్వవలసిన ఆమె ఒక పసిపాప రాకకోసం ఎదురుచూస్తూ వుంది.

"తాజ్ .. ఏమిటి యీ నిశ్శబ్దం ?" ఆమె మౌనాన్ని భరించలేక మళ్లీ ప్రశ్నించాడు సమీర్. ఇంతలో వార్డెన్‌తోపాటుగా వచ్చిందో ఆరేళ్ల పాప.

వార్డెన్‌కు విష్ చేసింది ముంతాజ్. రాగానే ఆ పాప ముంతాజ్‌ను చుట్టేసుకొంది. ముంతాజ్ కనుకొనలలో నీళ్ళు నిలిచాయి. "బేబీ... బీనా బాగున్నావామ్మా! ఇదిగో చూడూ నీకోసం కేక్ తెచ్చాను. ఇదిగో స్వీట్స్ బాక్స్. బాగా చదువుకుంటున్నావు కదూ... అన్నిట్లోనూ ఫస్ట్‌గా వుండాలి బేబీ.. యీ అంకుల్ నిన్ను చూడడానికి వచ్చారు. విష్ చేయ్ బీనా."

"గుడ్ మార్నింగ్ అంకల్" ముద్దు ముద్దుగా విష్ చేసి, ముంతాజ్‌తో ఏవేవో కబుర్లు చెప్పసాగింది బీనా.

ఆ చిన్నారి ముద్దు పలుకులను ముచ్చటగా వింటూ ప్రక్కనే మరో వ్యక్తి ఉన్నాడనే సంగతిని మరచిపోయింది ముంతాజ్. సమీర్ యిబ్బందిగా కదిలాడు. ఇంతలో వార్డెన్ వచ్చి టైమయిందనే సరికి, బీనా ముంతాజ్‌ను వీడలేక వార్డెన్‌తోపాటుగా లోపలికి వెళ్ళిపోయింది. సమీర్, ముంతాజ్ బయటకు కదిలారు.

* * *

"తాజ్... ఆ పాప ఎవరు? నీకూ, ఆ పాపకూ ఏమిటి సంబంధం? ఏమిటో నీ వ్యవహారం నాకేమీ నచ్చడంలేదు. నీ జీవితానికి ఆలంబనగా నీకో పాప కూడా ఉన్నట్లుగా ముందే నాకెందుకు చెప్పలేదు?" సమీర్ యీసడింపుగా అన్నాడు.

"ఫర్ గాడ్స్ సేక్ స్టాపిట్ సమీర్... స్టాపిట్. ముందూ వెనకా ఆలోచించకుండా అలా అనకు. ముందు నీకు నా గురించిన అన్ని విషయాలూ చెబుతాను ఆ పాపకూ నాకూ ఉన్న జీవితాను బంధం ఎలాంటిదో కూడా నీకు తెలియచేస్తాను. అందుకనే నిన్ను కూడా ఆ పాప దగ్గరకు తీసుకెళ్ళాను సమీర్.. నేను చెప్పేదంతా సరిగ్గా విను. ఆ తర్వాత ఓపిగ్గా ఆలోచించి, సరయిన నిర్ణయానికి రా. త్వరపడకు నిదానంగానే ఆలోచించు ఆ తర్వాత నీవెలాంటి నిర్ణయం తీసుకున్నా నేనేమీ బాధపడను" అంటూ అతని వైపు చూసింది.

"ఏమిటో! నీవు చెప్పేదేమిటో. చేసేదేమిటో ఏమీ అర్థం కాకుండాపోతోంది. ఏం చెబుతావో చెప్పు" అంటూ ఆమె కెదురుగా యిసుకలో కూర్చుంటూ సాగర తరంగాలను తదేకంగా చూస్తూ వింటున్నాడు సమీర్. ఆమె. చెప్పసాగింది. 'ఇదేదో పెద్ద కథలానే వుందే' అనుకున్నాడు సమీర్.

* * *

"ఈ రోజు అక్కడికి వెళ్ళకపోతేనేం?" ఈ ప్రశ్న ఎప్పుడూ నేను హ్యాండ్ బ్యాగ్ తీసుకొని బయటకు కదలబోయే సమయంలో అక్కయ్య వేస్తూవుంటుంది తనకు తెలుసు, నా దినచర్యలో అది ఒక భాగమని. అయినా అలవాటుగా అడిగి, నా నిశ్శబ్దవాణనే సమాధానంగా తీసుకుంటుంది మా యిద్దరి యీ అలవాటుకు కారణం. సుదేష్ణ, మంజుల, రుక్మిణీలు నేను అక్కయ్య దగ్గరే వుండి బి.ఏ చదువుతున్నాము. సుదేష్ణవాళ్ళతో నా పరిచయం కలగడం కూడ అక్కయ్య ద్వారానే. అక్కయ్య బాబు రవి చదివే కాన్వెంటులో సుదేష్ణ మొదట టీచర్‌గా జాబ్ చేసి, ఆ తర్వాత రిజైన్ చేసింది సుదేష్ణకు బదులుగా మంజుల టీచర్‌గా ఆ కాన్వెంటులో పని చేస్తున్నది. సుదేష్ణ జీవితంలో దగాపడినట్లు అక్కయ్య చెప్పింది. కాని అదేమిటో నాకు తెలియదు. రుక్కు, మంజుల ప్రాణ స్నేహితులు. ఈ ముగ్గురూ స్నేహితులయ్యారు. బాబు చదువు గురించి తెల్సుకోవడానికి అక్కయ్య సుదేష్ణ వాళ్ళింటికెళ్ళింది. అక్కయ్యతో పాటుగా నేనూ వెళ్ళాను. అప్పడే ఆ ముగ్గురితో నాకు స్నేహమయింది ఆ రోజునుండి ఆ ముగ్గురితో నేను చేరిపోయాను. సుదేష్ణ మాటల్లోని గంభీరత; మంజులలోని విజ్ఞత; రుక్కు చిలిపితనం నన్ను బాగా ఆకర్షించాయి. ప్రతి సాయంత్రం సుదేష్ణ వాళ్ళింటికెళ్ళి, ఆ ముగ్గురితో కలిసి సంభాషించడమంటే నాకెంతో యిష్టం నేను అక్కడకు వెళ్ళబోయే సమయంలో అక్కయ్య "రోజూ అక్కడికి వెళ్ళకపోతేనేం?" అని అంటూనే వుంటుంది. కొన్ని పరిచయాలు విడిపోని స్నేహబంధాలైతే మరికొన్ని నాటాతటనే విడిపోయే తాత్కాలిక స్నేహాలు మాది విడిపోని స్నేహం. ఆ విషయం అక్కయ్యకు బాగా తెలుసు. అక్కయ్యతో చెప్పి సుదేష్ణ వాళ్ళింటికి బయల్దేరాను

* * *

సుదేష్ణ ఒక్కతే బాల్కనీలో కూర్చొనివుంది. నా రాకను గమనించలేదు కాబోలు, ఏదో ఆలోచిస్తూ వుంది. ఆమె కళ్ళల్లో తడి. విషయమేమిటో నా కర్థం కాలేదు. 'హల్లో' అంటూ పలకరించాను. నన్ను చూసి నవ్వింది. ఆ నవ్వులో అర్థంకాని ఏదో బాధ. "ఎంతసేపయింది వచ్చి?" నన్నడిగింది సుదేష్ణ. "ఇప్పుడే" అన్నాను. ఇద్దరం ఒకేసారి టైం చూసుకున్నాము ఐదున్నరయింది సుదేష్ణ ఎవరికోసం చూస్తూందో నాకూ తెలుసు. ప్రతి రోజూ సాయంత్రం సుదేష్ణ వాళ్ళింటికి రుక్కు, మంజుల వస్తారు మా నలుగురి మధ్య ఎన్నెన్నో కబుర్లు, చలోక్తులు సమయం తెలియకుండా సాగిపోతూవుంటాయి.

మంజుల, రుక్మిణి గేటు తీసుకొని లోపలికి వచ్చారు. రుక్కు వస్తూనే ఫ్లాస్కులోని కాఫీ కప్పుల్లో పోసి, మా ముగ్గురికీ యిచ్చి తనూ తీసుకుంది.

"ఏమిటి యింతాలశ్యం?" అంటూ మంజుల వైపు చూసింది సుదేష్ణ.

"మంజు విధి నిర్వహణ అంటూ మమ్మల్ని మరచిపోతూవుంటే, ఇదిగో యీమెను బ్రతిమలాడి, బుజ్జగించి, ఆ పుస్తకాల దొంతరనుండి బయటకు లాగి యిక్కడకు తీసుకొచ్చేసరికి తాతలు దిగివచ్చారు" అంతే కదూ.. అన్నట్లు మంజువైపు చూసింది రుక్కు.

"మరచిపోవడమంటూ ఏమీ లేదుగాని... పేపర్స్ దిద్దుతున్నాను. ఇంతలో రుక్కు వచ్చి, స్నేహం మీద పెద్ద లెక్చరిచ్చింది. అదే మా ఆలశ్యానికి కారణం." మంజుల చెప్పింది.

"సుధా... యిప్పటికే బాగా ఆలస్యమైపోయింది ఇంకా కబుర్లు మొదలెడితే, తరిగేవి కావు పిక్చర్‌కి టైమయింది వెళ్దామా?" రుక్మిణి అన్నది

"రుక్కూ, ఈసారికి నేను రాను మీరు ముగ్గురూ వెళ్ళండి." సుదేష్ణ మాటలు లెక్క చెయ్యకుండా "ఈ రోజు ఎవరు రాకపోయినా నేను ఒప్పుకునేది లేదు. 'బడిదీది' ఈ రోజుతో ఆఖరు. అందరూ రావల్సిందే" అంటూ రుక్మిణి ఖచ్చితంగా చెప్పేసింది.

"ఉహుఁ నీవు అలిగితే నేను చూడలేనుగాని, వస్తాను సరేనా?" సుదేష్ణ ఒప్పుకుంది

"అమ్మయ్య. ఇపుడెంచక్కా చల్లగాలి వీస్తూందో!" రుక్కు మాటలకు నాకు నవ్వు వచ్చింది. సుదేష్ణ కూడా నవ్వాపుకోలేకపోయింది. "ఏం? యిప్పటివరకూ వడగాడ్పుల్లో కూర్చుని ఉన్నావేమిటి?" అంటూ మంజుల కూడా కిలకిలా నవ్వేసింది. నలుగురం కలసి సినిమాకు వెళ్ళాము. దారంతా రుక్మిణి జోక్స్ వేస్తూ నవ్విస్తూనే వుంది. ఆ రోజు ఎంతో ఆనందంగా గడచిపోయింది.

* * *

మరునటి రోజు నేను సుదేష్ణ వాళ్ళింటికి వెళ్ళేసరికి రుక్కు, మంజు జన్మల గురించి తీవ్రంగా చర్చించుకుంటున్నారు. మంజుల అంటూంది, "జన్మలనేవి ఉండే వుండాలి." "జన్మ అనేదిలేదు. మనిషి పుట్టుక, చావు; ఈ రెండింటి మధ్య కాలంలో మనిషిలో కలిగే మంచి ప్రవర్తననే జన్మ అంటాను" రుక్మిణి వాదన అది. "అయినా ఎపుడూ కార్యదీక్షతలో వుండే నీవు యీ రకమైన ప్రశ్నలు వేసి, మమ్మల దండించుట నీకిది భావ్యమా? మైడియర్ గురోత్తమా మరియు ప్రియమిత్రమా?" అంటూ రుక్మిణి అనేసరికి, మంజుల సీరియస్‌గా అయిపోయి, "మైడియర్ రుక్కూ! నాకు ఖచ్చితమైన ఆన్సర్ కావాలోయ్. ఈ ప్రశ్నకు కారణమైతే చెప్పలేనుగాని...అయినా... మనం అపుడపుడూ న్యూస్‌పేపర్లో చూస్తూ వుంటాము కదా. ఎవరో అమ్మాయి తానెన్నడూ చూడని ప్రదేశం గురించి వివరంగా చెప్పి, అక్కడి విషయాలన్నీ చెప్పి. తాను క్రిందటి జన్మంలో ఎక్కడ, ఎపుడు పుట్టిందో కూడా చెప్పిందని. ఈ వార్తలన్నీ నిజాలు అయినపుడు; మరి పునర్జన్మ అనేది వుందనే విషయం కూడా సత్యమేగా?" మంజుల వాదనలో సత్యముందని నాకన్పించింది. అప్పుడన్నాను నేను "నిజమే.. మంజూ... ఒక్కోసారి ఏ కారణము లేకుండా అపరిచితుల్ని

సామాన్యుడి సరదా

అవసరం తీర్చేది
ఏ మతమైనా
—అది సమ్మతం
ఆకలి తీర్చేది
ఏ కులమైనా
—అది అనుకూలం.
మతం ఏదైతేనేం?
కులం ఏమైతేనేం?
నామతం సమ్మతం.
నాకులం అనుకూలం.

—కాణిపాకం లింగన్న

చూసి, ఎంతో ఆత్మీయంగా, అభిమానంగా పిలవుతూవుంటాం. అలా అన్పించడంలో ఈ జన్మ జన్మల బంధం ఏదయినా వుంటుందేమో ?''

రుక్మిణి ఏవో ఆలోచనల్లోంచి తేరుకుంటూ, ''డియర్ ఫ్రెండ్స్. మీ వాదంలో బలముంది.. కాని నాదో చిన్న సందేహం. జన్మలే గనకవుంటే గతించిన మహాత్ములు మళ్లీ మళ్లీ అవతరించితే, ఈ జనం బాగుపడే అవకాశం ఉండేది కదా .. '' అంది.

''నో నో . ఒకసారి వెలుగు నిచ్చి, కాలిపోయిన వత్తి మళ్లీ మండలేదు మరో క్రొత్త వత్తి కావలి మహాత్ములు ఒకసారి వెలిగించిన దీపాన్ని ఆరిపోకుండా కాపాడు కోవడం మనందరి విధి. అందుకోసం మళ్లీ మళ్లీ వాళ్లు పుట్ట నవసరంలేదు. వాళ్లు చూపించిన బాటనే అనుసరిస్తే ఒక్క జన్మతోనే జీవితాన్ని సార్థకం చేసుకోగలగాలి '' అప్పటివరకూ మౌనంగా వుండి ఒక్కసారిగా తన అభిప్రాయాన్ని వెల్లడించిన సుధేష్ణ మాటల నెవ్వరూ ప్రతిఘటించలేక పోయారు కొద్ది క్షణాలవరకూ మా మధ్య నిశ్శబ్దం రాజ్యమేలింది

''మంజూ . యింతకూ నీ పెళ్ళి ప్రసాద్‌తోనే కదా నిశ్చయమైంది మరి అతనొస్తేపోతే అమెరికా వెళ్ళిపోతావా ?'' నిశ్శబ్దాని కంతరాయం కల్గిస్తూ అన్నది రుక్మిణి.

''ఉవును ... యింకా రెండునెలల టైముంది నేను అమెరికా వెళ్ళడానికి సుధా తిరుపతిలో నా పెళ్ళి. నీవు రానంటూ ఏ వంకలూ పెట్టకు ముందే చెబుతున్నాను ముంతాజ్ ! మీరూ తప్పకుండా రావాలి.''

''ఏమ్మా ! నేను రానక్కర్లేదా ?'' మూతి మూడు వంకరలు తిప్పింది రుక్మిణి.

''నీవు రాకుండా నా తరుపున ఏ శుభ కార్యమూ జరగదు రుక్కూ ఆ విషయం నీకూ తెలుసు.''

''ఆఁ ! యిపుడలానే అంటావు శ్రీవారితో కలిసి అమెరికాలో ఎంజాయ్ చేస్తూ యీ రుక్కును మర్చిపోతావు.''

రుక్మిణి మంజులను ఆటలు పట్టిస్తూంటే రుక్కువైపు ఆప్యాయంగా చూస్తూ సుధేష్ణ మెల్లగా నవ్వుకుంది. రుక్మిణి ఛలోక్తులతో, కొంటె మాటలతో మంజు బుగ్గలు ఎరుపెక్కాయి అలా నవ్వులతో ఆ రోజంతా గడచిపోయింది

* * *

అరుణిమను పాల్చిన ఆకాశం ఎంతో రమణీయంగా కన్పిస్తోంది. ఆకాశంలో పక్షులు గుంపులు గుంపులుగా ఎగురుతూ తమ తమ నివాసాల్ని చేరకుంటున్నాయి. ప్రకృతి ఎంతో ఆహ్లాదకరంగా వుంది - ఇలాంటి సమయాల్లో స్నేహితులతో కలసి గడపడమంటే నాకెంతో యిష్టం గబగబ నడక ప్రారంభించాను. 'హమ్మయ్య' ఎలాగోలా చేరుకున్నాను. నేను వెళ్లేసరికి సుధేష్ణ నవ్వుతూ మంజుతో ఏదో చెబుతోంది.

''ముంతాజ్ ! కమాన్... మంజు కథ వ్రాస్తానంటోంది మంచి ప్లాట్ కావాలిట.'' సుధ మాటలకు నవ్వుతూ,

''ఒక భావుకురాలు కథ వ్రాయాలనుకుంటే, దానికి ఒక జిజ్ఞాసి ప్లాట్ కావాలని నన్ను కోరడమా ?! మీరిద్దరూ కలిస్తేనే మహాకావ్యం అవుతుంది గదా !'' అన్నాన్నేను. నా మాటలకు సుధేష్ణ నావైపు అదోలా చూసింది.

''ఏమీ తెలియనట్లు కేవలం ప్రేక్షకురాలిగానే ఉండే నీలో, ఎన్నో ఉన్నత భావాలు దాగివుంటాయి. తాజ్ ! అవే మా కథకు కావల్సింది.''

''నో ..నో . నన్నా రంగుల వలలో యిరికించ వద్దు నన్ను ప్రేక్షకురాలిగానే వుండనివ్వండి.'' అన్నాను

''హోయ్ హోయ్ హోయ్ ఏవిటా గుసగుసలు, నాకూ కాస్త చెబుదురూ'' అంటూ వచ్చింది రుక్మిణి.

''మంజు వ్రాసే కథకి ప్లాట్ కావాలట . నీవు చెప్పు రుక్కూ'' అన్నాను.

''వాట్ ? వాట్ ? ఊహావాదికి, వాస్తవవాదితో పనేమిటోయ్ ? మంజూ నీ కలాన్ని నీ ఊహకు అందినట్లు సాగించేయ్ '' సలహా యిచ్చింది రుక్మిణి!

''ఏదో ఒకటి వ్రాస్తానుగానీ రుక్కూ తమరీ రోజింతాలశ్యంగా వేంచేశారేం ?'' అడిగింది మంజుల

''ఏవో కలల్లో విహరిస్తూంటే ఆలస్య మైందన్న విషయం నాకు తట్టనేలేదు ఆ కలలో మంజువంటి దేవకన్య తన చెలికత్తెలతో గగన మార్గాన విహరిస్తూంటే ఓ నవ యువ మన్మథుడు మంజు కోసమని పైకెగరబోయి, ఎగరలేక క్రింద పడి కాలు విరగ్గొట్టుకున్నాడు అపుడా యువకుణ్ణి చూసి మంజు నవ్వుతూ వుంటే, ఆ నవ్వు మరీ మరీ చూడాలన్పించి ఆ కలనలానే పొడిగిస్తూ కళ్ళు మూసుకొని పడుకున్నాను.'' అంటూ రుక్మిణి మళ్లీ ఏదో స్ఫురించినట్లు ''హోయ్.. గుడ్ ఐడియా మంజూ! నా యీ కలనే కథగా మలచు.. యిక చూసుకో ఆ కథ కోటానుకోట్ల పాఠకులనుత్తేజ పరుస్తుంది'' గట్టిగా అన్నది రుక్కు.

రుక్కు మాటలు .. ఆ అభినయం చూస్తూంటే మంజుకు నవ్వాగలేదు. ''ఇంతకూ ఆ నవమన్మథుడు తమరేనేవిటీ ?'' అంటూ నవ్వింది మంజుల

సుధేష్ణ మోముపై చిరునవ్వు తొణికిస లాడుతూంది.

''రుక్కూ... రేపు మా వాసవి వస్తూంది.

ఇటీగో బెల్గ్రాం వచ్చింది రేపాస్తున్నట్లు." సుధేష్ణ చెప్పగానే, రుక్కు, మంజుల పరమానంద భరితులయ్యారు. సంభాషణ వాసవి వైపు మళ్ళింది.

"మీకు... వాసవి అసలు తెలియదు కదూ! సుధేష్ణకు చెల్లెలి వరసవుతుంది. దూరపు చుట్టమే అయినా... చుట్టరికాల్ని మరపించే బాంధవ్యముంది. రేపు చూస్తారుగా." అంటూ వాసవి గురించిన కొన్ని విషయాలు నాతో చెప్పింది రుక్కు. వాళ్ళ కబుర్లు వింటూంటే నాకు వాసవిని ఎప్పుడు చూస్తానా ? అనే ఆతృత పట్టుకున్నది. వాసవి రాకకోసం నేనూ ఎదురు చూడసాగాను.

* * *

ఆ మర్నాడు ఎంత తీరిక చేసుకుందామన్నా నాకు వీలుపడలేదు. ఏ మాత్రమూ పరిచయం లేని వాసవి రాక కోసం నా మనస్సెందుకింత ఆతృత పడుతోంది ? ఎన్ని జన్మల బాంధవ్యమిది ? తల్చుకునే కొలది నాకు నవ్వు వచ్చింది.

"ఏమిటో! దీనికి యీ వూరు వచ్చినప్పటి నుంచీ పిచ్చి ఎక్కిందిలా వుంది ? నీలో నువ్వే నవ్వుకుంటావేం ? నాకూ చెబుదూ... నవ్వుతాను ..." అక్కయ్య మాటలు విని మళ్ళీ నవ్వుకున్నాను.

"నిజమే ... యిక్కడకు వచ్చిం తర్వాతే నాలో ఏదో మార్పు. సుధేష్ణతో నా పరిచయం ... మంజూ, రుక్కూల స్నేహం. వాళ్ళ భావాలు, మాటలు నన్ను ఏదో తీరానికి చేరుస్తున్నాయి. ఆ ముగ్గురి స్నేహంలో నేనొక ప్రేక్షకురాలిగా వుంటూ మహానందపడిపోతూ వున్నాను. ఆ ముగ్గురికీ నేనంటే ఎంతో అభిమానం. ఇపుడు మరో నూతన వ్యక్తితో నాకు పరిచయం కాబోతోంది." ఇల్లు కదలడానికి వీల్లేకుండా మబ్బులు వచ్చారు. బయటికి వెళ్ళడానికి వీల్లేనంత సందడిగా వుంది యింట్లో. రెండు రోజులలాగే అన్యమనస్కంగా గడిపాను. మరుసటి రోజున యిల్లు కదిలాను. సుధేష్ణ వాళ్ళింటికి చేరుకొన్నాను. గేటు తీసుకొని లోపలికి ప్రవేశించాను. లోపలికి ప్రవేశించిన నా అడుగులు ఠక్కున ఆగిపోయాయి. నాకెంతో యిష్టమైన పాట. "సుహానా సఫర్ ఔర్ ఏ మౌసమ్ హసీ." వీనులవిందుగా విన్పిస్తూవుంది. అలాగే చాలాసేపటి వరకు వింటూ నిలబడి పోయాను. ఇంతలో పాట ఆగిపోయింది. "నమస్తే... మీరేనా ముంతాజ్ !!" అన్నదా యువతి నా వైపు చూస్తూ. బహుశా వాసవియేమో అనుకొన్నాను. అదే మాట ఆమెతో చెప్పాను. నవ్వుతూ తలూపి, "రండి ... మీరనుకొంటున్న వాసవిని నేనే ... జై హింద్ ... మా సుధేష్ణక్కయ్య ద్వారా మీ గురించి విన్నాను. లోపలికి రండి." అంటూ లోపలికి దారితీసింది. పద్దెనిమిదేళ్ళుంటాయేమో సన్నగా, నాజూగ్గా వుంది వాసవి. లోపల సుధేష్ణ, మంజుల కూర్చొనివున్నారు. "తాజ్ ... ఇదే మా వాసవి ... మీరు రెండ్రోజుల్నుండి కన్పించటమే మానేశారు..." అంటూ సుధేష్ణ వాసవిని నాకు పరిచయం చేసింది. వాసవి ఎక్కువగా మాట్లాడదు. మాట్లాడే ఆ కొద్దిక్షణాలూ ఎంతో అమూల్యమైనవి.

"రుక్కు ఏదేం ?" మంజుల నడిగాను.

"రుక్కు చింతలపల్లికి వెళ్ళింది. మీకు తెలీదు కదూ! రుక్కు గ్రామసేవిక. అప్పుడప్పుడు ఇలాంటి టూర్సు వుంటాయి."

మంజుల చెప్పగానే నా ఆశ్చర్యానికి అవధుల్లేవు. స్వచ్ఛమైన నవ్వులు పంచిపెట్టే చిలిపి రుక్కు ఉన్నత భావాలుగల సంస్కర్త. గ్రామసేవిక ... నా ఆశ్చర్యాన్ని తెలియజేశాను. అపుడు సుధేష్ణ చిన్నగా నవ్వింది.

"రుక్కుకు ఎవ్వరూ లేరు. ట్రైనింగ్ కూడా అయింది. రుక్కుకు యిలాంటి కార్యక్రమాలు చేపట్టడమంటే చాలా యిష్టం. రుక్కువాళ్ళ బాబాయి తన దగ్గరకు వచ్చి ఉండమంటే కూడా ఒప్పుకోలేదు. "ఎంతకాలం నా బరువు మోస్తావు బాబాయ్! నేను నా కాళ్ళమీద నిలబడి నాలాంటి వారికి చేయూతనివ్వగలగాలి నేను" అని బాబాయి మాటలను వినకుండా ప్రోసెవుచ్చింది." అంటూ సుధేష్ణ రుక్కు గురించిన నా సందేహాల్నింటినీ తీర్చివేసింది. నాకుమటుకు చాలా ఆశ్చర్యంగానే వుంది. ఈరోజు రుక్కుపట్ల నాకు గల అభిప్రాయం మారిపోయింది. అయినా ఆ అపరిచిత ప్రాంతంలో ఎలా ఉండగల్గుతుంది రుక్కు ?! మళ్ళీ నా సందేహాన్ని వ్యక్తం చేశాను. అప్పటి వరకూ మౌనంగా వున్న వాసవి పెదవి విప్పింది.

"ఈ జీవిత ప్రవాహంలో జీవులు ఎక్కడ ఆగిపోతారో ఎవరికి తెలుసు ? లభ్యమైన యీ జీవన కాలంలోనే జీవన లక్ష్యాన్ని సాధించుకోగలగాలి. పరిస్థితులకు తలవంచకుండా నిర్దేశించుకొని అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలి. అటువంటి లక్ష్య సిద్ధికి సన్నద్ధులయ్యే వాళ్ళంటే నాకు చాలా ఇష్టం. రుక్కు గురించి మనం బాధపడవలసిందేమీ లేదు. తనకు ఆశ్రయమివ్వగల బాబాయి చింతలపల్లిలో వుండనే వున్నారు."

వాసవి మాటలు నాకెంతో ఊరట ను



లండన్‌లో తెలుగు వెలుగు

"లండన్‌లో తెలుగు వెలుగు ఈనాటిది కాదు. బ్రిటిష్ మహారాణి మణి కిరీటం మీది కోహినూర్ మహావజ్రమే దీనికి నిదర్శనం. ఆ వజ్రం తెలుగు వజ్రం. ఆ వెలుగు తెలుగు వెలుగు."

నవంబరు లండన్ వై. ఎం. సి. ఏ. మహాత్మాగాంధి మెమోరియల్ హాల్లో 'ఆంధ్ర సాంస్కృతిక సంఘం' యాజమాన్యంలో జరిగిన సాహిత్య సభలో డా. పురిపండా అప్పలస్వామి ఉపన్యసిస్తూ పై మాటలు చెప్పారు.

తరవాత శ్రీ శ్రీ గారు ప్రసంగిస్తూ "హిందూ దేశంలో హిందీ మాతృభాషగా మాట్లాడే వారికంటే తెలుగు మాట్లాడేవారే హెచ్చు. ఇండియా జాతీయ భాషకి తగిన అర్హత ఒక్క తెలుగు భాషకే వుంది" అన్నారు.

తెలుగు జిల్లాలలో కలెక్టరుగా పనిచేసిన జె. పి. ఎల్. గ్విన్‌గారు సభకి అధ్యక్షత వహించారు. శ్రీ గ్విన్ తెలుగు వాడుక భాషకు వ్యాకరణం రాశారు. అది అచ్చులో వుంది. ఇప్పుడు వాడుక భాషకు నిఘంటువు కూడా రాస్తున్నారు.

డా. గూటాల కృష్ణమూర్తి అధ్యక్షులనూ, వక్తలనూ పరిచయం చేశారు. ఉపన్యాసాల తరవాత పురిపండా, శ్రీ శ్రీగార్లు తమ కవితలు వినిపించారు. వారికి ఆంధ్ర సాంస్కృతిక సంఘం వెండి ఫలకాలు బహూకరించి సన్మానించింది.

శ్రీమతి హరవంశ బిందుగారి గానంతో సభ ఆరంభమయింది. డా. పురిపండా, శ్రీ శ్రీగార్లు ఇంగ్లాండులో సాహిత్య పర్యటన సాగిస్తున్నారు.

కల్గించాయి అవును ... సెలయేటిలో నీటి బుడగ లాంటిదీ జీవితం. ఆ బుడగ ఎప్పుడు పేలి పోతుందో ఎవరికి తెలుసు ? ఎందరో మహనీయులు తమ జీవితాల్ని త్యాగం చేశారు. పదిమందికి తోడ్పడే విధంగా శ్రమించి, మార్గదర్శకులయ్యారు. అలాగే రుక్మిణి .. గ్రామసేవికగా .. గ్రామోద్ధరణకు పూనుకుందంటే నాకూ చాలా ఆనందంగా వుంది. మూడురోజుల్లో వాసవితో నా స్నేహం పటిష్టమైంది. బి. ఏ. ఫైనలియర్ ఎగ్జామ్స్ బాగానే వ్రాయగలిగాను. పరీక్షలు అయిపోయాయి. బావగారికి వైజాగ్‌కు ట్రాన్స్‌ఫరయింది. అక్కయ్యతోపాటే నేనూ వెళ్లిపోవాలి కాని .. మంజు, వాసవి, సుదేష్ణలను విడచి వెళ్లాలంటే నాకెంతో బాధగా అన్పించింది. ఇంకా రెండు రోజుల్లో వెళ్లపోబోతున్నాను. ఎక్కువసేపు సుదేష్ణ వాళ్లింట్లోనే గడపసాగాను.

''మీరు ఎవరినయినా ప్రేమించారా ?'' హఠాత్తుగా నన్నడిగింది వాసవి.

ఇంతవరకూ నేను ప్రేమ గురించి ఆలోచించలేదు. వాసవి వేసిన ప్రశ్నతో ఆలోచించడం మొదలు పెట్టాను

''ఇప్పటివరకూ . . నా హృదయ పూర్వకంగా ఎవరినీ ప్రేమించలేదు. కాని ... యిక్కడకు వచ్చిన తర్వాత సుదేష్ణ, రుక్కు, మంజులు పరిచయంతో నాలో ఏదో మార్పు. ఇక్కడి వాతావరణం నన్నొక ప్రేమరాగిణిగా మార్చింది నాలోని జడత్వం కరిగిపోతూవుంది.'' ఆ మాటే వాసవితో చెప్పాను.

''మీరు ఏమీ అనుకోకపోతే ఒక్కమాట. ప్రేమకోసమని ఎవరినీ ప్రేమించకండి తాజ్ ... మీరు మీ జీవితాన్ని ప్రేమించండి. అప్పుడే మీరందరినీ అభిమానించగలరు. జీవితాన్ని పొందగల్గుతారు.''

వాసవి మాటలు నా బుర్రకెక్కలేదు. సుదేష్ణ వాసవిని మందలించింది ఏమిటా మాటలని.

''నన్ను చెప్పనియ్యి అక్కయ్యా ... ప్రేమించి, మోసపోయిన నువ్వు ... ఆ ప్రేమను పొందలేక, మరచిపోలేక అలమటిస్తుంటే నేను చూడలేను. నీ జీవితం ఒక మగాడి అహంకారానికి బలయిపోయింది. ప్రేమలూ — పెళ్ళిళ్లూ నవల్స్‌లో ఉన్నంత థ్రిల్లింగ్‌గానూ, సినిమాల్లో ఉన్నంత ఆనందంగానూ ఉండవు. వాస్తవానికీ, ఊహకూ ఉన్న మధ్య దూరాన్ని జతపరచేది ప్రేమ. ఆ బంధం తెగిపోతే ..మిగిలేది శూన్యమే కదక్కయ్యా'' అంటూ మౌనంగా వుండిపోయింది వాసవి.

సుదేష్ణ ఏమీ మాట్లాడకుండా తన రూమ్‌లోకి వెళ్ళిపోయింది. నాకేమిటో ఏమీ అర్థం కాలేదు. ఆ తర్వాత వాసవి నాతో చెప్పింది. సుదేష్ణ, శంకరం ప్రేమించుకొని, వర్ణాంతర వివాహం చేసుకున్నారు. ఆదర్శ వివాహమని అందరూ పొగిడారతనిని... కొద్ది నెలల కతని తల్లిదండ్రుల కతను చేసిన నిర్వాకం తెలిసొచ్చింది. తల్లితండ్రుల మాటకు ఎదురాడలేక సుదేష్ణను వదిలేశాడు. ఆ తర్వాత రుక్కూ, మంజుల స్నేహంతో యీనాడు సుదేష్ణ తన గతాన్ని మరచిపోగలుగుతోంది. సుదేష్ణ గత జీవితంలో

స్నేహ బంధం

ఎంత విషాదముందని రుక్కుకుగాని, మంజులకుగానీ తెలియదు. సుదేష్ణ పెళ్లిలో వాసవి కూడా పాల్గొన్నదట. ఈ సంగతంతా చెప్పి వాసవి నాతో ''ముంతాజ్... మీరు గమనించారో లేదో... అప్పట్నుంచి అక్కయ్య ఎక్కడ ఏ పెళ్లి జరిగినా... చాలా బాధపడుతుంటుందా గతాన్ని తల్చుకొని గతాన్ని మరచిపొమ్మన్నా మరచిపోదు. పిచ్చిగా ప్రేమించింది. ఆ నేరానికి ఎంతో జీవితాన్ని కోల్పోయింది. ఈ రోజెందుకో ఉండబట్టలేక ప్రేమల గురించి, పెళ్లిళ్ల గురించి చర్చించి, అక్కయ్య మనస్సును బాధపెట్టాను ఈ విషయాలు మన సంభాషణలో దొర్లకపోతే బాగుండేది.'' అంటూ బాధపడింది.

* * *

మరసటి రోజు మంజూ, వాసవి యిద్దరూ కలసి గుడి కెళ్తున్నారు. నేను వాళ్లతో కలిశాను గుడిలో దైవ దర్శనం చేసుకొని వెనుదిరిగిన వాసవి; ''ఇలా మాతో గుడికి రావడం... మిమ్మల్నే చూశాను. మీరూ గుడికి వస్తుంటారా ?'' ఆశ్చర్యపోతూ నన్నడిగింది.

''ఎప్పుడూ వెళ్లలేదు. మీతోపాటు నడిచాను కదా అందుకని యిలా వచ్చాను. మాలో గుడి కెళ్లడం ఉండదు.'' అంటూ వివరించాను

ముగ్గురం కలసి కాలువగట్టుమీద కూర్చున్నాం నిర్మలంగా స్వచ్ఛంగా వున్న తటాకంలో నీలిమబ్బుల నీడలు అందంగా కన్పిస్తున్నాయి ''రేపు ఉదయాన్నే వెళ్ళిపోతున్నాను.'' నిశ్శబ్దాన్ని భంగపరుస్తూ అన్నాను. మళ్లీ నిశ్శబ్దం ముగ్గురం ఒక్కటే ఆలోచిస్తున్నాము. ముగ్గురిలోనూ ఒక్కటే భావన. మళ్లీ ఎప్పుడు ఎలా కలుస్తామో అన్నదే. వాసవి నా కోరికమీద —

''వో హరే తాల్ మిలే నదికె జల్ మే
ఏదీ మిలే సాగర్ మే
సాగర్ మిల్ కౌన్‌సే జల్ మే కోయీ జానేనా ?!''

పాట పాడి విన్పించింది. ఆ పాటలో ఏదో వేదాంతం, రాగంతోపాటు కదిలి నా మనస్సును తాకింది. ఏ క్షణంలో ఏమవుతుందో ! ఎవరికి తెలుసు ? ఎంత మంచి భావుకత్వం ఆ పాటలో యిమిడివుందో ? !

ఇక్కడికి వచ్చినప్పుడు వీళ్ల పరిచయాన్ని నేను కలగనలేదు. ఇప్పుడు ఈ మధుర క్షణాలనుంచి దూరంగా వెళ్ళిపోతున్నాననే నా బాధ మరింతగా ఎక్కువయింది. వాసవి ఉత్తరాలు వ్రాస్తుండమని చెప్పింది. రుక్కును కలుసుకోలేకపోయాను. మంజూ, సుదేష్ణలతో చెప్పి యింటి దోవపట్టాను. ఉదయాన్నే ఆ చోటు విడచి, వైజాగ్‌కు వచ్చేశాము. మళ్లీ క్రొత్త జీవితం. . క్రొత్త పరిచయాలు. అయినా ఆ ముగ్గురి స్నేహం నన్నెంతగానో ఆకట్టుకుంది.

* * *

కాలం ఎవరినిమిత్తం లేకుండా సాగిపోతూ వుంది. వాసవి దగ్గర్నుంచి ఉత్తరాలు వస్తున్నాయి. మంజుల దగ్గర్నుంచి వెడ్డింగ్ కార్డ్ వచ్చింది. కాని. నేను వెళ్లలేకపోయాను పెళ్లయింతర్వాత భర్తతోపాటుగా అమెరికా వెళ్లిపోయిందట. రుక్కు, సుదేష్ణల గురించి నాకేమీ తెలియదు కొంత కాలానికి వాసవి నుంచి లెటర్స్ రావడం ఆగిపోయాయి. ఆ తర్వాత విషయాలేవీ నాకు తెలియలేదు. బావగారి రికమెండేషన్‌మీద నాకు టైపిస్టుగా గవర్నమెంట్ జాబ్ వచ్చింది. సుదేష్ణ, వాసవి, రుక్కుల గురించి ఆలోచించడం మానివేశాను.

ఒకరోజు నా ఫ్రెండ్ సునీతకు సెండాఫ్ యివ్వడానికి రైల్వే స్టేషను కెళ్ళాను రైలెక్కి బ్యాగ్స్ సర్దుకుంటున్న సునీతతో మాట్లాడుతూ నుంచున్నాను. అక్కడ.. బెర్తుమీద కూర్చొని.. వాసవి కన్పించింది. నేను గుర్తుపట్టలేకపోయాను. వాసవి ప్రక్కనే అయిదు సంవత్సరాల పాప వుంది. తనే నన్ను గుర్తుపట్టి పిలిచింది ''మీరు.. ముంతాజ్ కదూ !'' ఆశ్చర్యంగా ఆమె వైపు చూశాను.

''అవును... మీరు...మిమ్మల్ని...ఎక్కడో...'' నా మాట పూర్తికాకుండానే ''నేను... వాసవిని... గుర్తుకువచ్చానా ? సుదేష్ణక్కయ్య యింట్లో చూశారు.'' అప్పుడు వాసవిని గుర్తించగలిగాను వాసవి చాలా మారిపోయింది. ఆ ఐదు నిమిషాల్లో వాసవి నాతో సుదేష్ణ గురించి, రుక్కు గురించి చాలా విషయాలు చెప్పింది. నాకదంతా ఓ కథలా అన్పించింది. మౌనంగా వాసవి చెప్పేదంతా విన్నాను.


చింతలపల్లి కెళ్లిన రుక్కుకు... అక్కడే నివసిస్తున్న ఓ ఉద్యోగితో పరిచయం కలిగిందట. ఆ వ్యక్తి తల్లిదండ్రుల సమక్షంలో రుక్కు పెళ్లి జరిగిందట. సుదేష్ణగాని, వాసవిగాని ఆ పెళ్లికి వెళ్లలేదుట. మంజుల అమెరికాలోనే స్థిరపడిపోయిందంట

[40వ పేజీ చూడండి]

గుడ్డి దీపం

హుమ్మని హుంకరించి మీదికురికిన హోరుగాలిలో,
కన్ను పొడుచుకున్నా దారి, తెన్ను
కానరాని గాఢాంధకారంలో,
నా గుడ్డి దీపం కొండెక్కిపోతుందేమోననీ,
మిన్నే విరిగి మీద
విరుచుకు పడుతుందేమోననీ
గుండె అదిమి పట్టుకుని
విపరీత భీతితో, వేదనతో
విలవిల లాడి, ఎన్నెన్నో విధాల
అలమటించాను నా చిన్ని గుడ్డి దీపం కోసం !
అన్నా ! నా భయమే బుసకొట్టి
నన్ను గట్టిగా కాటు వేసింది !
చిట్టచివరికి అనుకున్నదంతా అయిపోయింది !
ఆ గగనమే నా మీద విరుచుకుపడింది !
అంతలోనే, ఔరా ! కోటి కోటి
తారక లొక్కుమారుగా, చిరునవ్వులయి,
ఆరని దివ్వెలయి వెలిగి,
కళ్ళ ముందు నిలిచి, కలకల లాడుతూ
తిన్నని చక్కని రాజమార్గమే
నిర్దేశించాయీ అర్ధరాత్రి వేళ !

— పి. గణపతిశాస్త్రి


దివ్యమైన
తెలుపు
డెట్ యొక్క
తెలుపు
క్రొత్త ఫార్ములా
డెట్
డిటర్జెంట్ ఉతికే పౌడర్
Greater Power
Extra Lather
Fresher Perfume
New Formula White Det
det
det
సాటిలేని వుతుకు శక్తి, అదనపు నురుగు,
తాజా సువాసన మరియు దివ్యమైన తెలుపు!





← 'ప్రేయ'లో చిరంజీవి, రాధిక

'గురుశిష్యులు'లో ఒక దృశ్యం

సినిమా విశేషాలు

ఊరుకి మొనగాడులో ఉత్తుత్తి మొనగాడు !

పాపారావు (రావు గోపాలరావు) ఇంటి ముందు కొందరు కూర్చొన్నారు. పాపారావు చివాలున లేవగానే కరణం కోటిలింగం (అల్లు రామలింగయ్య) కూడా నిలుచున్నాడు.

"నేనెవర్ని ?" అన్నాడు పాపారావు.

"ఊరికి ప్రభువులు. పెద్ద దిక్కులు," అన్నాడు కోటిలింగం.

"అంతేగాని—సన్నాసి యెదవనీ, పీలాంటోణ్ణి కాదు గదా ?"

"కారండీ. ఎప్పటికీ అవ్వరు కూడానూ."

"మరి, నా సేతిలో గన్ లాక్కోవచ్చా ?"

"గన్ ఏమిటి – గడ్డిపరక ఉన్నా లాక్కో కూడదు."

"మరి, ఆ పాంటు చొక్కాగాడు లాక్కున్నాడేం ?"

"చూసిన్నావని అయి ఉంటుంది."

"మరి, పేల్చాడెందుకు ?"

"పేలుతుందో – లేదో అని."

"కోటిలింగం ! నువ్విష్టం వచ్చినట్టు సన్నాసి సమాధానాలు చెపితే, నీ కథ రైలు గేటుకాడ ఫినిష్ అయిపోగల్దు. ఆడు నా జాతకం పట్టుకు ఢిల్లీ యెల్లాడు. సర్కారోళ్ళతో సెప్పి మిల్ట్రీని పంపిస్తాడంట."

"అయ్యా ! ఆ వెధవ మిమ్మల్ని కంగారు పెట్టడానికి మిల్ట్రీ, గిల్ట్రీ అని ఉంటాడు. అయినా — వాడు ఢిల్లీలో ఆఫీసరో లేక పట్నంలోని ఏ పొగరుబోతో — అనవసరంగా మీరు బెంబేలు పడి, బెజవాడ అయిపోకండి."

"సర్లే ... నేను బెంబేలడ్డానికి తాంబేలు ననుకున్నావేటి ? ఇయ్యాల మనశ్శాంతిగా లేదు. సభ ఎత్తేయండి," అని పాపారావు అనేసరికి అందరూ లేచి, బయలుదేరారు.

ఎ. గోపాలకృష్ణ నిర్మించే గోపీ మూవీస్ "ఊరుకి మొనగాడు" చిత్రానికి కె. రాఘవేంద్రరావు దర్శకుడు.

చందమామ పిక్చర్స్

"మొదటి షెడ్యూల్ జనవరి 16 నుంచి ఉంటుంది," అన్నారు పి. వి. కృష్ణప్రసాద్. ఈయన కృష్ణ హీరోగా బోయిన సుబ్బారావు దర్శకత్వంలో నిర్మించే చిత్రాన్ని కె. నాగభూషణం సమర్పిస్తారు. జయప్రద, లత, గుమ్మడి, నాగభూషణం, నూతన్‌ప్రసాద్, అనుపమ ముఖ్య పాత్రధారులు. బాలమురుగన్ కథకు జంధ్యాల సంభాషణలకర్త. చక్రవర్తి, వి. ఎస్. ఆర్. స్వామి సీను, సుబ్బరాజు, కాళిదాస్ ప్రభృత సాంకేతికవర్గం

జి. వి. జి.




ఈస్ట్‌మన్ కలర్

దర్శకత్వం: తాతినేని రామారావు

నిర్మాత: మిద్దే రామారావు

సంగీతం: చక్రవర్తి



'దీపారాధన'లో మురళీమోహన్, శోభన్‌బాబు

సినిమా

అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో శంకరాభరణం !

న్యూఢిల్లీలో జనవరి 3 నుంచి 17 వరకు జరిగే 8వ అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో ఇండియన్ పెనోరమాలో ప్రదర్శించబడడానికి కె. విశ్వనాథ్ సృష్టి "శంకరాభరణం" ఎన్నికైంది.

"శంకరాభరణం" చిత్రంలోని 'రాగం – తానం – పల్లవి' పాటకు రవీందర్ అనే కొత్త నటుడు అభినయించే భరతనాట్యాన్ని "అలైగళ్" అనే తమిళ చిత్రంలో చిత్రీకరించారు.

ఇటీవల బెంగుళూరులో ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, ఎస్. జానకి పాట కచ్చేరి జరిగింది. "శంకరాభరణం"లోని "సామజ వరగమనా" కీర్తనను పాడుతూన్న ఎస్. జానకి స్వరం తప్పినప్పుడు "శారద !" అని (శంకరశాస్త్రి) కేకెట్టవలసిన సమయంలో "జానకీ!" అని బాలసుబ్రహ్మణ్యం అరిచేసరికి శ్రోతలు హర్షధ్వానాలు చేశారు.

విదేశీ చిత్ర విచిత్రాలు

★ "క్లోస్ ఎన్‌కౌంటర్ ఆఫ్ ది థర్డ్ కైన్డ్" సూపర్ హిట్ చిత్రం. కాని, దాని డైరెక్టర్ స్టీవెన్ స్పీల్‌బర్గ్‌కు ఆ చిత్రం సంతృప్తికరంగా లేక మూడేళ్ళ తర్వాత చేర్పులు మార్పులతో ఆ చిత్రం స్పెషల్ ప్రింట్‌ను విడుదల చేయించాడు. మొదటి ప్రతి నుంచి తొలగించిన ఏడు నిమిషాల షాట్లతోపాటు కొత్తగా షూట్ చేసిన పదహారు నిమిషాల షాట్లు కొత్త ప్రింట్‌లో చేర్చేవరకు ఆయనకు తృప్తి కలగలేదు.

★ హాలివుడ్‌లో దాదాపు 47 వేలమంది నటీనటులు (జూనియర్ ఆర్టిస్టులతో సహా) ఆ మధ్య సమ్మె చేయడంతో చిత్ర నిర్మాణం స్తంభించిపోయింది. పారితోషికం పెంచాలని స్క్రీన్ ఆర్టిస్ట్స్ గిల్డ్‌వారు కోరారు. ఒక చిత్రానికి మిలియన్ డాలర్లకు పైగా పుచ్చుకొనే వారు కూడా ఈ సమ్మెలో చేరారు. 'కేనన్‌బాల్' చిత్రంలో 50 లక్షల డాలర్లు (4 కోట్ల రూపాయలు), ఆ చిత్రం రాబడిలో కొంతశాతం పుచ్చుకున్న బర్ట్ రేనాల్డ్స్ కూడా సహ నటీ నటులకు సానుభూతిగా సెట్‌లోంచి బయటకు నడిచాడు.

★ "ఒన్ టూ త్రీ" అనే చిత్రంతో విరమించిన జేమ్స్ కేగ్నీ (81 ఏళ్ళు) అనే నటుడు 20 ఏళ్ళ తర్వాత ఇటీవల "రేగ్స్ టైమ్" అనే చిత్రంలో నటిస్తున్నాడు. ప్రతి రోజూ షూటింగ్‌లో పాల్గొని స్టూడియో బయటకు వచ్చేసరికి అతని ఆటోగ్రాఫ్‌ల కోసం ఎందరో అభిమానులు అతని కారును చుట్టుముట్టేస్తున్నారిప్పటికీ.

★ సుప్రసిద్ధ కేలిఫోర్నియా స్టంట్ మాన్ డార్ రాబిన్సన్ (33) ప్రపంచంలోని మిక్కిలి ఎత్తయిన భవంతులలో ఒకటైన టొరాన్టోలోని సి. ఎన్. టవర్ – 275 మీటర్ల నుండి కిందికి దూకి (చివరి 61 మీటర్లను పారచుట్ ఉపయోగించి దిగి) అందుకు 2 లక్షల 50 వేల డాలర్లు పుచ్చుకున్నాడు.


★ ఈజిప్ట్‌లో జన్మించిన నటుడు ఓమర్ షెరీఫ్‌ను అరబ్ దేశాలు బహిష్కరించాయి. అతని చిత్రాలు ప్రదర్శింపకూడదని అంతకు ముందే నిషేధించాయి.

★ 1963 సం॥పు ఆదాయపు పన్ను లెక్కలు పంపనందుకు ఇటలీ సెక్స్ బాంబ్ సోఫియాలోరెన్‌కు నెలరోజుల కారాగార శిక్ష, 1,34,500 డాలర్ల జుల్మానా విధించబడింది. ఆమె జైలు శిక్ష మాఫీ చేసే అధికారం ఇటలీ అధ్యక్షునికి మాత్రమే ఉంది.

★ ప్రపంచంలో కెల్లా అత్యధికంగా పారితోషికం పుచ్చుకున్న నటుడు చార్లెస్ బ్రాన్‌సన్ ఇటీవల ఒక పత్రికా కర్తతో "నేను నటించిన చిత్రాలను అసలు చూడను. అద్దంలో నా ముఖం చూసుకుంటే నాకే అసహ్యం వేస్తుంది. నా ఉచ్చారణ కూడా నాకు కర్ణకఠోరంగా ఉంటుంది. మరి, నా చిత్రాలను ప్రజలు అంతగా ఎందుకు ఎగబడి చూస్తారో నాకే ఆశ్చర్యంగా ఉంది," అన్నాడు.






సమతా మూవీస్
జగమొండి
ఈస్ట్‌మన్ కలర్
దర్శకత్వం
వి. మధుసూదనరావు
నిర్మాత: కె. చటర్జీ
సంగీతం చక్రవర్తి
alpana



'పులిబిడ్డ'లో కృష్ణంరాజు, శ్రీదేవి

సంసారం — సంతానంలో సంతానం కోసం సన్నాహం !

''తాత కావాలని ఓ ముసలాయన తహతహ తండ్రి కావాలనే ఓ యువకుడి కుతూహలం, తల్లి కావాలని అతని భార్య తపన కాని, ఈ ముగ్గురి కోరిక తీరడం అసంభవమని తేల్చి చెప్పింది ఓ డాక్టరమ్మ అయినా, సంతానం కోసం వారు చూపే ఆతృత ఇంతా అంతాకాదు పురాణ పద్ధతుల్లో యాగాలను సైతం చేయించే తండ్రి, తను గర్భం దాల్చే అదృష్టం లేకపోయినా—విజ్ఞానశాస్త్ర రీత్యా తన భర్త సహకారంతో మరో స్త్రీని తల్లిగా చేసి, ఆ భర్తలాంటి తనయుడ్ని తల్లిగా తను పొందాలనే ఆ స్త్రీ ధైర్యం అతనికి 'ఆమె' ఎవరో ఎలా ఉంటుందో తెలియదు అతను తెలుసుకోకూడదు కాని, అతనికి ఓ బిడ్డను కని తల్లిని చేస్తుందా? ఇంతటి సస్పెన్స్‌తో సాగుతుంది కథ,'' అంటూ నీలిమా ప్రొడక్షన్స్ ''సంసారం — సంతానం'' కథను టూకీగా వివరించారు నిర్మాతలు కొల్లి ఆంజనేయులు, కొత్తపల్లి రమేష్‌బాబు శోభన్‌బాబు, జయసుధ, సీమ ప్రధాన నటవర్గం వి మధుసూదనరావు దర్శకుడు

పాలు – నీళ్ళు

దాసరి 'క, స్క్రీ, మా, పా, దర్శకత్వం'లో శ్రీమతి లీలా రామకోటేశ్వరరావు సమర్పించే 'తెలుగు చిత్ర ఇంటర్నేషనల్' వారి చిత్రంలో మోహన్‌బాబు, జయప్రద, ప్రభాకరరెడ్డి, మాస్టర్ హరి వగైరా నటవర్గం ''డిసెంబర్ 28న ప్రారంభించి, మే 4న దాసరిగారి బర్త్‌డేనాడు విడుదల చేస్తాం,'' అన్నారు ఈ చిత్ర నిర్మాత రామినేని సాంబశివరావు ఈయన లోగడ ''సిడ''
[illegible] నిగితమే

రాజలక్ష్మి కంబైన్స్ తాజా చిత్రం

జనవరి చివరి వారంలో రికార్డింగ్, ఫిబ్రవరి 16న షూటింగ్ ముహూర్తాలు పెట్టాం,'' అన్నారు నిర్మాత యు ఎస్ ఆర్ మోహనరావు దాసరి కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వ పర్యవేక్షణలో ఆయన ప్రియశిష్యులలో ఒకరైన రేలంగి నరసింహారావు దర్శకత్వం నెఱపే ఈ చిత్రంలో చంద్రమోహన్, జయసుధ, మోహన్‌బాబు ఆదిగాగల వారుంటారు [illegible]త్యం సంగీత దర్శకుడు

ఎన్ టి ఆర్, దాసరి కొత్త చిత్రం

''ఆగస్టులో ప్రారంభమై, అక్టోబర్‌కు పూర్తవుతుంది,'' అన్నారు నిర్మాత వడ్డే రమేష్ వడ్డే కిశోర్ నిర్వహణలో ఎడ్డే శోభనాద్రి సమర్పించే విజయమాధవి కంబైన్స్ తొలి చిత్రంలో ఎన్ టి ఆర్, శ్రీదేవి నాయక నాయికలు దాసరి దర్శక రచయిత రాఘవులు సంగీతం, భాస్కరరాజు శిల్పం, జి జి కృష్ణారావు కూర్పు ఇతర హంగులు

శ్రీ లక్ష్మీనారాయణ వైభవంలో బాలమురళీకృష్ణ సుప్రభాతం

జననీ సినీ ప్రొడక్షన్స్‌వారి ద్వితీయ భక్తిరస ప్రధాన చిత్రం ''శ్రీ లక్ష్మీనారాయణ వైభవం''ను జనవరిలో విడుదల చేస్తున్నట్లు, ఇటీవలే ఆ భగవంతుని వైభవాన్ని చాటే తొమ్మిది శ్లోకాలు, తొమ్మిది గీతాలు రికార్డ్ చేసినట్లు, వాటిలో మంగళంపల్లి బాలమురళీకృష్ణ పాడిన 'శ్రీ లక్ష్మీ నారాయణ సుప్రభాతం' హైలైట్‌గానూ నిర్మాత శ్రీమతి సామర్తి శకుంతల్ తెలియజేశారు కె ఆర్ విజయ, శ్రీప్రియ, లత, శరత్‌బాబు, విజయకుమారి, సుందరరాజన్, నంబియార్, తేంగాయ్ శ్రీనివాసన్, మనోహర్ పాల్గొన్న ఈ చిత్రానికి శ్రీ చందర్ మాటలు, ఆరుద్ర పాటలు రాశారు ఎం ఎస్ విశ్వనాథం, శంకర్ సంగీత దర్శకులు కె పి కృష్ణ సంకలనకర్త కె శంకర్ దర్శకుడు

తోడుదొంగలులో గురుశిష్యులు

కృష్ణ (కృష్ణ) చెవిలో, కిశోర్ (చిరంజీవి) గుసగుసలాడి, "ఎలా ఉంది గురూ, ప్లాన్?" అన్నాడు

"బాగానే ఉందిగాని, జాగ్రత్తగా చూసి పడు పొరబాటు జరిగిందో – నిజంగా కాలో చెయ్యో విరిగిపోగలదు," అన్నాడు కృష్ణ

ఇంతలో ఒక పెద్ద ఇంపోర్టెడ్ కారు రావడం చూసి, కిశోర్ చివాలున వెళ్ళి ఆ కారు ముందు పడ్డాడు జయ (గీత) సడన్‌బ్రేక్‌తో కారాపి, కంగారుగా దిగింది "అరెరే! సారీ అండీ!" అంది

ప్లాన్ ప్రకారం పోట్లాడ్డానికి నోరు, కళ్ళు తెరిచిన కిశోర్, జయ కనిపించగానే అలాగే ఉండిపోయాడు

"దెబ్బలు తగిలాయాండీ?" జాలిగా అడిగింది జయ

ఇంతలో కృష్ణ హడావిడిగా వచ్చి, "ఏమిటిది? యాక్సిడెంటా! ఏమిటమ్మా, కళ్ళు కనిపించడం లేదా? కుర్రాడి కాలు విరిగినట్టుంది పాపం! మా పేట మొత్తానికి చాకులాంటి కుర్రాడితను మొన్ననే రన్నింగ్‌రేస్‌లో ఫస్టొచ్చాడు అటువంటి కుర్రాడి కాలు విరిగితే ఎలాగమ్మా? అతని ఉజ్వల మైన భవిష్యత్తు ఏమైపోవాలి?" అన్నాడు

"ఎవరివయ్యా నువ్వు?" అని కిశోర్ తీక్షణంగా చూసేసరికి కృష్ణ నిర్ఘాంతపోయాడు కిశోర్ లేచి కూర్చొని, "గుద్దింది ఆవిడ పడింది నేను మధ్య నీకేమిటయ్యా? అది ఆవిడ తప్పు కాదు – పాపం నేనే చూసుకోకుండా రోడ్డు దాటబోయాను చూడండి, మేడం! ఇలాంటి వాళ్ళను నమ్మకండి వీళ్ళకి ఇదో వ్యాపారం అయిపోయింది ఇలా మిమ్మల్ని బెదిరించి, డబ్బు కొట్టెయ్యాలని చూస్తున్నాడు – రాస్కెల్ అసలు నాది ఈ పేట కాదు, మేడం! రన్నింగ్ నాకు అసలే రాదు నిజానికి స్పీడుగా నడవలేనుకూడా. ఇదిగో వెళ్ళిపో, మిస్టర్! ఇంకొకర్ని చూసుకో మేడమ్‌ని బాధపెడితే నేమాయుకోను వెళ్ళు!" అన్నాడు అతని ధోరణికి ఖంగుతిన్న కృష్ణ అవాక్కయి వెళ్ళిపోయాడు ఆ తర్వాత జయతో "సారీ అండీ! మీకు ట్రబులిచ్చినట్టున్నాను ఈ కారు నడుపుతోంది మీలాంటి అప్సరస అని ముందే తెలిస్తే, దీనికింద పడాలని ప్రయత్నించే వాణ్ని కాను నేనో భగ్నప్రేమికుణ్ని, మేడమ్! విఫలమనోరథుణ్ని నిన్నటిదాకా దేవదాసులా గడ్డం అదీ పెంచి తిరిగాను, మేడమ్ ముగద



ధారి ప్రధాన పాత్ర ధరించే మరో చిత్రం

దాసరి రచనతోపాటు ప్రధాన పాత్ర నిర్వహించే లలితా ఎంటర్‌ప్రైజెస్ వారి చిత్రంలో మురళీమోహన్ నాయకుడు. "ఫిబ్రవరిలో ప్రారంభమవుతుంది," అన్నారు. ఈ చిత్ర దర్శకుడు దుర్గా నాగేశ్వరరావు సత్యం సంగీతం, కె ఎస్ మణి ఛాయ, భాస్కరరాజు శిల్పంతో జగదీశ్ చంద్రప్రసాద్ నిర్మాత.

పుడుతూంటే పొద్దున్నే గీకేసి ఇలా ఖరీదైన కారు క్రింద పడి రాయల్ వేలో జీవితాన్ని అంతం చేసుకోవాలన్న నిర్ణయానికి వచ్చాను," అని ఏకరువు పెట్టాడు కిశోర్

జయ హృదయం ద్రవించింది "ఓ ఆడపిల్ల ప్రేమించలేదని ఆత్మహత్య చేసుకుంటారా? తప్పేకదండీ? ఆ పిల్లను ఇంకోసారి కలిసి మాట్లాడండి మళ్ళీ ప్రయత్నించండి ఆ పిల్ల కాదనదని నా నమ్మకం ఇంకోసారి ఇలా ప్రయత్నించనని నాకు మాటివ్వండి, ప్లీజ్!" అంటూ వాగ్దానం చేయించుకొని ఆమె వెళ్ళిపోగానే కృష్ణ కోపంగా వచ్చి కిశోర్‌ను తన్ని, "రాస్కెల్! రాజమార్గం – అంటూ దిక్కుమాలిన ప్లాన్ చెప్పి, దానికి నువ్వే అడ్డుపడ్తావా? చీరేసి ఉప్పు కారం అద్దేస్తాను పద రూమ్‌కు!" అన్నాడు

"సారీ గురూ! తప్పు నాదే! రూంకెళ్ళాక నామీద తబలా వాయించేయ్ నేను నోరెత్తను కాని, ఆ పిల్లను చూసేసరికి ప్లాన్ సరే – నా పేరే మర్చిపోయాను, గురూ! మెరుపుతీగెలా జయ కంటబడేసరికి భూలోకంలో ఉన్న ఈ కిశోర్ కోసం ఆ దేవుడు అందాన్ని పార్శిల్ చేసి పంపాడనిపించింది కోపగించుకోకు, గురూ! ముందో కూల్‌డ్రింక్ కొట్టించి శాంతపరుస్తాను గురూ!" అని కిశోర్ బ్రతిమాలాడు

కె మహేంద్ర నిర్మించే టి వి ఇంటర్నేషనల్ వారి "తోడుదొంగలు" చిత్రానికి కె వాసు దర్శకుడు జంధ్యాల రచయిత సత్యం సంగీత దర్శకుడు

బి విఠలాచార్య పుత్రుని దర్శకత్వంలో

దర్శక నిర్మాత బి విఠలాచార్య పుత్రుడు బి. వి పద్మనాభాచార్య తొలిసారిగా దర్శకత్వం నెఱపే చిత్రం లక్ష్మీగణేశ్ పిక్చర్స్ వారి "ఇంటర్నేషనల్ ఫూల్స్" డిసెంబర్ 14న భాగ్యనగర్ స్టూడియోలో సెట్స్‌కు వెళ్ళింది నరసింహరాజు, సారథి టైటిల్ పాత్రలను పోషిస్తున్నారు పద్మనాభం, రాజ్‌బాబు, పల్లవి ఇతర ముఖ్య పాత్రధారులు పేరాల వసంతసేన్ సంభాషణలకర్త చక్రవర్తి సంగీత దర్శకుడు హెచ్ ఎస్ వేణు ఛాయాగ్రాహకుడు "మార్చి నెలలో జరిగే చివరి షెడ్యూల్‌తో షూటింగ్ పూర్తవుతుంది," అన్నారు నిర్మాత బి ఎస్ రామస్వామి



'ప్రేమ సింహాసనం'లో ఎన్. టి. ఆర్., రతి

సినిమా



'తాలికోడి కూసింది'లో మాధవి

తీర్థయాత్రలో ఈశ్వర చిద్విలాసం

అదొక ఆశ్రమం. జనం గుమిగూడి ఉన్నారు. ఆశ్రమాధిపతి రామశాస్త్రి బాధగా ఇటు అటు తిరుగుతున్నాడు. ఆ సమయంలో పార్వతి మారు రూపంలో అక్కడికి వచ్చి, ఏం జరిగిందని అడిగింది.


"తండ్రి శాపంవల్ల భర్త రూపం మారి పోయిందని మా గౌరి బాధపడుతోంది. ఆ బాధను అర్థం చేసుకున్నవాళ్ళు లేరు. అర్థం చేసుకున్న వాళ్ళకు రక్షించే శక్తి లేదు," అంటూ రామశాస్త్రి కన్నీరు కార్చాడు.

"అంతా శివలీల," అంటూ పార్వతి లోనికి ప్రవేశించింది. అక్కడున్న మహిళలు ఆమెను అడ్డగించి, గౌరిని పిచ్చిదానిగా వర్ణించారు. "ఈ కలియుగంలో మగడు కోతై పోయాడంటూంది. పిచ్చిపిల్లకాక మరేమిటి ?" అని ఒకామె బుగ్గలు నొక్కుకుంది.

"ఇదేం సత్యకాలమా శాపాలకో మార్పులానికి? మొగుడు కోతిగా మారాడని అది చెబితే మాత్రం మేం ఎలా నమ్మేది ?" అంటూ మరొక స్త్రీ ప్రశ్నించింది.

అంతా విన్న పార్వతి మందహాసంతో "పిచ్చివాళ్ళలారా ! శివాజ్ఞ లేకుండా చీమైనా కుట్టదు. గత క్షణం వరకూ బాగున్నవాడు హఠాత్తుగా మరణిస్తున్నాడు. కూలి కుబేరుడౌతున్నాడు. కోటీశ్వరుడు కూటికి లేనివాడౌతున్నాడు. అన్నిటికీ కారణం ఆ ఈశ్వర చిద్విలాసమే. యుగాలు మారినా, జగాలు మారినా — అది విశ్వంభరుడైన ఆదిదేవుని లీలా వినోదం. యుగధర్మానికి అతీతమైన దైవశక్తిని నిందించి, పాపం మూట గట్టుకోకండి," అంటూ వాళ్ళందరినీ బయటకు పంపి, గౌరి ఉన్న పూజామందిరంలోకి ప్రవేశించింది.

టి. ధనకోటేశ్వరరావు కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో తయారవుతూన్న విజయమారుతీ ప్రొడక్షన్స్ "తీర్థయాత్ర" చిత్రంలో పార్వతిగా జమున, రామశాస్త్రిగా రాళ్ళబండి కామేశ్వరరావు, గౌరిగా రూప. మిగతా పాత్రలలో సత్యేంద్రకుమార్, బాలయ్య, ధూళిపాళ, సారథి, పద్మశ్రీ నటిస్తున్నారు. సముద్రాల సంభాషణలు, జి. కె. వెంకటేశ్ సంగీతం, ఆర్. నాగేశ్వరరావు ఛాయ, కుదరవల్లి నాగేశ్వరరావు శిల్పం, వేటూరి — సి. నా. రె. — శ్రీకాంత్ గీతాలతో యం. గంగులు, కె. బాబూరావు నిర్మాతలు.



వ్యాపార నిర్వహణ: ఉప్పలపాటి ఆనందనాయుడు-వి. రాజేంద్రన్, నెం.2, III క్రాస్ స్ట్రీట్, సి.ఐ.టి. కాలనీ, మద్రాస్-4. PHONE: 73455



విజయమాధవీ పిక్చర్స్ 5వ చిత్రం


కృష్ణంరాజు, శ్రీదేవి జంటతో కె. వాసు దర్శకత్వంలో తయారయ్యే చిత్రానికి సత్యానంద్ రచయిత. "ఫిబ్రవరి 20 నుంచి షూటింగ్ ఉంటుంది," అన్నారు నిర్మాత వడ్డే శోభనాద్రి. వడ్డే రమేష్ నిర్వహణలో వడ్డే కిశోర్ సమర్పించే ఈ చిత్రానికి కూడా జె. వి. రాఘవులు, భాస్కర రాజు, జి. జి. కృష్ణారావు పనిచేస్తారు.

డిటెక్టివ్ యుగంధర్

దాసరి స్క్రీన్‌ప్లే, మాటలు, పాటలతో దుర్గా నాగేశ్వరరావు దర్శకత్వం నెఅపే నవజ్యోతి వారి పై చిత్రానికి కొమ్మూరి సాంబశివరావు నవల మూలం. మోహన్‌బాబు ప్రధాన పాత్రధారిగా ఎస్. సాంబశివరావు నిర్మాత.

దాసరి — కృష్ణ

'మాయదారి మల్లిగాడు' అనంతరం దాదాపు ఆరేళ్ళకు అన్నపూర్ణ సంస్థ వంపిణీ చేసే కృష్ణ నటించే చిత్రం శ్రీ లలితా ఎంటర్‌ప్రైసెస్ వారిది. దాసరి రచన — దర్శకత్వం, సత్యం సంగీతం ఇతర ఆకర్షణలు. "ఆగస్టులో సెట్స్‌కు వెళ్తుంది," అన్నారు నిర్మాత జగదీశ్ చంద్రప్రసాద్. ★



సంక్రాంతి శుభాకాంక్షలతో



స్పందన

మంథా వెంకట రమణారావు

26

రిజిస్టర్‌లో సంతకం పెట్టేరు, కొద్దిగా వణుకుతున్న చేతులతో ఇద్దరూ. ఒకరి మెడలో ఒకరు పూలమాలలు వేసుకున్నారు. ఏర్పాటు చేసుకున్న ఫొటోగ్రాఫరు ప్రతి సన్నివేశాన్నీ కెమెరాలోకి ఎక్కించేడు.

"కంగ్రేచులేషన్స్! ఈ క్షణం నించీ మీరిద్దరూ భార్యభర్తలని నేను ప్రకటిస్తున్నాను!" అంటూ ఆనందం తెచ్చిపెట్టుకుంటూ, ముసలి నక్కలాటి రిజిస్ట్రారు ఇద్దరితోనూ కరచాలనం చేసేడు అదంతా అతడికి కొట్టిన పిండి. ఇప్పుడు రిజిస్ట్రేషన్ పెళ్ళిళ్ళు ఎక్కువయ్యేయి. తను ఈ ఊరికి వచ్చిన మూడేళ్ళలోనూ దగ్గర దగ్గర ఎనభై తొంభై పెళ్ళిళ్ళు జరిపించేడు ... త్వరలోనే సెంచరీ కొట్టబోతున్నాడు —

తమతో తీసుకవచ్చిన స్వీట్సు అందరికీ పంచేరు. ఉన్న ప్రేక్షకులు పదిమందీ కరతాళ ధ్వనులు చేసేరు ...

బరువైన పూలమాలలు మెడనీ, ముఖాన్నీ ముంచేస్తూ ఉండగా ఆ పూల రంగుల, మెత్తదనం మధ్యనించి రామం, లిల్లీ పారవశ్యంతో నిండిన చూపులు ఒకరిమీద ఒకరు విసురుకున్నారు

శాంతమ్మ కూతురివేపూ, అల్లుడివేపూ గర్వంగా చూసుకుంది — ఇవాళ ఆమె జీవితంలో శిఖరం! ఈ రోజు కోసం ఆమె ఎన్నేళ్ళయో ఎదురు చూసింది. తను ఎన్నయినా తప్పులు జీవితంలో చేసి ఉండొచ్చు.. కాని ఈ రోజున తన భర్తకిచ్చిన మాటను నిలబెట్టుకుంది లిల్లీని ఒక యోగ్యుడయిన మగాడి చేతిలో పెట్టింది. అతడు బతికున్నన్నాళ్ళూ భర్తను ఆమె ప్రేమించింది లిల్లీ వారి ప్రేమఫలం. తన జీవితాన్ని మొదట్లోనే తుంచి ఆయన మరణించేరు. తనకి ముప్ఫయి ఏళ్ళన్నా నిండలేదు. తన కలలెన్నో పండలేదు అతడి కోసం దుఃఖించింది. ఏడుస్తూ కూర్చుంటే బతుకు గడవదు. ఏడ్చేవారి దగ్గరి కెవ్వరూ రారు నవ్వేవారి చుట్టూ అందరూ మూగుతారు! తను ముఖానికి నవ్వు తగుల్చుకుంది — తన అందాన్ని చూసి పెళ్లాడేందుకు ఒకరిద్దరు ముందుకొచ్చేరు... వారినీ తను ఇష్టపడ్డా తనకి భర్తగా వారికి స్థానం ఇవ్వలేకపోయింది — లిల్లీకి మారుడు తండ్రిని తేవడం ఇష్టం లేకపోయింది. అలా అని తను తన యవ్వనాన్నీ, కోరికలనీ అణగ దొక్కుకొని సన్యాసినిలా జీవితం గడపలేకపోవడమే తనలోని బలహీనత! అది బలహీనతో, లేక ధైర్యమో?

(గత సంచిక తరువాయి)

మనసుకి మనసుని బదులుగ ఇవ్వగలిగే జీవం, ఉత్సుకత, ప్రేమభావం తనలోంచి తీసి పారేయ లేకపోయింది .. అందువల్ల తన శీలంమీద నల్ల ముద్ర పడ్డా సహించింది ... కాని లిల్లీకి పదిహేను వయసుదాటేక, తను తన శారీరక కోరికలని అదుపులో పెట్టుకుంది. తన గురించి తన కూతురు సిగ్గుపడ నౌసరం లేకుండా తన బతుకుని కట్టుదిట్టం చేసుకుంది మంచి మంత్రసానిగా పేరు సంపాదించుకుంది. ఈ నాటికి తను ఏది సాధించడానికి ఇంత ప్రయత్నం చెయ్యవల్సి వచ్చిందో అది సాధించగలిగినప్పుడు ఆమె కళ్ళ వెంబడి కన్నీరు బొటబొటా కారింది — ఇద్దరి భుజాలమీదా చేతులు వేసి దగ్గరకు తీసుకొని, "ఇద్దరూ ఆనందంగా జీవితం గడపండి ఇవాళ్టినించీ! అదే నా ఆశీర్వాదం!" అంది.

ఈ పెళ్లిని చూడడానికి అతి దగ్గరి వారిని తప్ప మరెవర్నీ పిలవలేదు. శాంతమ్మ అక్క, ఆమె కొడుకులూ వచ్చేరు — వారీ ఊరిలోనే ఉన్నారు. ఆమె భర్త రైల్వేలో గార్డుపని చేసి రిటైరయ్యేడు— ఆయన కూడా వచ్చేడు — వారి తరఫునించి మరి కొందరు బంధువులు వచ్చేరు —

రామం తన తరఫునించి కేవలం ఇద్దర్నే పిలిచేడు — ఈ పెళ్ళి రహస్యంగా ఉంచమని వారిని కోరేడు. ఒకాయన తనపేరు స్కాలర్‌షిప్‌కి రికమెండ్ చేసిన ప్రొఫెసర్ రామచంద్రారెడ్డిగారు — రెండో ఆయన రామంతోపాటు కంబైన్డ్‌గా చదివి, అతి సన్నిహితంగా మెలిగి, ఇంజనీరింగ్ రామంతో పాటు ఫస్ట్‌క్లాస్ తెచ్చుకొని, మూడో రేంక్ పొందిన రాంబాబు. రాంబాబుకి రామానికిస్తున్న లెక్చరర్ ఉద్యోగం ఇవ్వడమైంది — అతడు స్వీకరించేడు

"మా ఇంట మీ అందరికీ విందు ఏర్పాటయింది! దయ చెయ్యాలి!" అని ఆహ్వానించేడు శాంతమ్మ బావగారైన రిటైర్డ్ రైల్వేగార్డు విలియమ్స్, వాచీ చూసుకొని సమయం ఒంటి గంటకి దగ్గరయింది డబల్ బ్రెస్టెడ్ నేవీ బ్లూ సూటూ, తెల్లటి షర్టు, పువ్వుల టైలో అతడు ఒక పడవ కెప్టెన్‌లా కనిపిస్తున్నాడు — ఛాప్లిన్ మీసాలు — దళసరి అద్దాల కళ్లజోడు.

రిజిస్ట్రార్‌నీ, అతడి గుమాస్తానీ, రామం ప్రొఫెసర్‌నీ, మిత్రుడు రాంబాబునీ ఆహ్వానించేడు — రిజిస్ట్రార్, అతడి గుమాస్తా క్షమించమన్నారు — కాని విలియమ్స్ వినలేదు. "మిమ్మల్ని ఒక గంటలో తీసుకవచ్చి ఇక్కడ దించీనా!" అంటూ కోరేడు.

టాక్సీలలో అందరూ ఆడపెళ్లివారింటికి తరలి వెళ్లేరు — డాబాగార్డెన్స్‌లో కట్టుకున్న విలియమ్స్ స్వంత ఇంట్లో అప్పుడే విందుకి ఏర్పాట్లు జరిగి పోయేయి. అతడి ఇంటి కాంపౌండ్‌లో పందిరి వెయ్యబడి ఉంది. అద్దెకు తేబడ్డ కుర్చీలూ, టేబుళ్లూ ఉన్నాయి. వాటిమీద తెల్లటి టేబుల్ క్లాత్స్ — **బఫే** లంచ్ ఏర్పాటయింది. ఏపిటైజర్ అని చెప్పి మగాళ్లందరికీ ఒక్కో పెగ్గు విదేశీ విస్కీని విలియమ్స్ అందించేడు — రామం తప్ప తక్కిన వారంతా పుచ్చుకున్నారు — రిజిస్ట్రార్‌గారు వెంటనే ఖాళీచేసి మరో రెండుసార్లు గ్లాసు నింపించుకున్నాడు—

ఏపిటైజర్ అయ్యాక లంచ్‌కి ఉపక్రమించేరు — శాఖాహారం—మాంసాహారం, రెండూ ఏర్పాటయ్యేయి. రామం తప్ప అందరూ మాంసాహారం తృప్తిగా ఆరగించేరు. లంచ్ పూర్తయ్యేసరికి **మూడు** గంటలయింది సాయంత్రం —

ప్రోగ్రామ్ ఏమిటంటే రామంనీ, లిల్లీనీ కలకత్తా మెయిల్‌లో కలకత్తాకి హనీమూన్ యాత్రకి పంపించడం — మెయిల్ ఒక గంట లేటని తెలుసుకోవడంవల్ల అందరూ తాపీగా విందు ఆరగించేరు — రిజిస్ట్రార్ అతని గుమస్తా భార్యాభర్తలకి మరోసారి అభినందనలు తెలిపి మరి ఆఫీసుకి పోకండా, టాక్సీలో ఇళ్లకి పోయేరు --

జరిగిన కథ-10 · చంప నాన్న కాశీపతి చాలీ చాలని జీతంతో ఆ ఇంటిని అలానే నెట్టుకొస్తున్నాడు మధ్య తరగతి కుటుంబంలోఉండే చికాకులు, సమస్యలు ఆ ఇంట్లోనూ వున్నాయి. చంప నాన్నమ్మకి వోపిక ఉన్నంత కాలమూ చాకిరీ చేయించుకొన్న కొడుకులూ, కూతుళ్ళూ ఆమెకు వోపిక తగ్గడంతో ఆమెను పోషించటానికి వంతులుపడ్డారు చంప మామ ఆవధానివల్ల నాన్నకి ఏర్పడ్డ చిలుముగొట్టం అలవాటుతో అమ్మా, నాన్నల మధ్య వాదోపవాదాలు చెలరేగేవి చంప అన్న రామంని కాలేజీలో చేర్పడానికి అమ్మ గాజులు అమ్మక తప్పలేదు ఖర్చులు పెరగడంతో నాన్న సిగిరెట్లు మానివేయగా చంప బాధ పడుతుంది గతంలో తన కంపాస్ బాక్స్ దొంగిలించిన అప్పారావ్‌ని తన పుట్టినరోజు అని చెప్పి తన ఇంటికి నాన్న చెప్పగా ఆహ్వానిస్తుంది చంప. అతను పెళ్ళింతర్వాత అలా దొంగిలించడం అతని తప్పు కాదని ఆ విషయంమీద ఓ లెక్చర్ ఇచ్చాడు నాన్న. గీతత్త అంటే రామానికి ఓ ప్రత్యేకమైన అభిమానం. ఆమెకు అన్నీ వున్నా పిల్లలులేరు. నాన్న చెయ్యి చూసి నీకు ఇద్దరు పిల్లలున్నారని చెప్పగా, ఆమె ముఖం వికసించేది శ్రీనుమీద ప్రేమ కురిపించే చిన్నాన్న పార్వతీపురంలో ఉన్న ఇల్లు అమ్మేసి తన భాగం డబ్బు తనకు పంపమని ఉత్తరం వ్రాస్తాడు నాన్నకు. అమ్మ ఆలోచించి ఆ ఇల్లుఅమ్మటానికే నిశ్చయించుకొంటుంది నాన్నతో సంప్రదించినమీదట. అనుకోకుండా అనేకమైన ఖర్చులు నెత్తినపడడంతో ఇల్లుఅమ్మగా వచ్చిన తనవాటా మొత్తం ఖర్చయిపోతుంది. ఈలోగా చంపపెద్దమనిషయికూర్చుంటుంది. రామంని వైజాగ్ ఇంజనీరింగ్ కాలేజీలో చేర్పిస్తాడు నాన్న, బంధువుల స్నేహితుల సలహా ప్రకారం చంపా కాలేజీలో చేరుతుంది తాము చేసుకున్న పెళ్లి ఒప్పందం ప్రకారం లాయర్ ప్రకాశరావు శ్రీనుని మెడికల్ కాలేజీలో చేరేట్లు చేస్తాడు రామం, లిల్లీలు ప్రేమించుకొంటుంటారు. రామం ఇంజనీరింగ్ ఫస్ట్‌క్లాస్ ఫస్ట్ రేంక్‌లో పాసవగా, ఆ ఆనందాన్ని లిల్లీతో పంచుకుంటాడు. శాంతమ్మ, లిల్లీల బలవంతంతో లిల్లీని రిజిస్టర్ మ్యారేజ్ చేసుకొనే అమెరికా వెళ్తానని చెప్తాడు రామం శాంతమ్మకు



తమ తమ స్యూట్‌కేస్‌లు పాక్ అయ్యే ఉండడం వల్ల, లంచ్ పూర్తికాగానే, మరొక టేక్సీలో నూతన దంపతులని కూర్చోపెట్టి వాళ్తేరు స్టేషన్‌కి బయల్దేరేరు, మెయిల్ వచ్చిందని తెలుసుకొని — తన పలుకుబడి ఉపయోగించి, విలియమ్స్ వధూవరులకి ఒక కూపే రిజర్వ్ చేయించేడు ఫస్ట్‌క్లాస్‌లో —

శాంతమ్మ తను నిలవ ఉంచిన సొమ్ములోంచి అల్లుడి కోసం, కూతురు కోసం ఐదు వేలు ఖర్చు చేసింది. రామానికి రెండు స్యూట్లు కుట్టించిం ఏంది. విదేశీ ప్రయాణానికి రెండు తోలు పెట్టెలు కొన్నది. కూతురుకి పది పన్నెండు చీరలు కొంది — బంగారు నగలు చేయించింది — రైలు టిక్కట్లు కాక, అల్లుడి చేతిలో వెయ్యి రూపాయలుంచి తిరిగి రమ్మంది హాయిగా విశాఖనించి కాశ్మీరు వరకూ రానూ పోనూ రిటర్న్ ఫస్ట్‌క్లాస్ టిక్కట్లు — జమ్మూ తావీలో దిగాక అక్కడ్నించి బస్సు టిక్కట్లు కూడా ఏర్పాట్లు జరిగేయి.

ఏ ఆర్భాటమూ లేకుండా ఉండాలని, ఈ పెళ్లి గురించి ప్రచారం ఉండకూడదనీ అనుకోవడంవల్ల శాంతమ్మ, ఆమె అక్కా, విలియమ్స్ మాత్రం స్టేషన్‌కి వెళ్లేరు, ముందుగా లిల్లీతో — రామం పది నిముషాల తరవాత మరో టాక్సీలో వెళ్లేడు — స్టేషన్ ప్లాట్‌ఫారమ్‌మీద తెలిసినవాళ్లు గుర్తుపట్టి, అసలు సంగతి తెలుసుకోకుండా జాగర్తపడ్డారు —

మద్రాస్ కలకత్తా మెయిల్ వచ్చినప్పుడు ఆ రోజుల్లో వాల్తేర్ ప్లాట్‌ఫారమ్ పెళ్లివారి పందిర్లా ఉండేది — ఒకరు ప్రయాణమైతే వారిని సాగనంపడానికి కనీసం నలుగురైదుగురు బంధు మిత్రులు — వారే కాక ఊరకనే మెయిల్‌ని చూసి పోడానికి వచ్చే యువకులు — ప్రయాణీకుల భోజనాలు... టీ. కాఫీ.. టిఫిన్లు...

పెళ్లికళ ఉట్టిపడుతూ లిల్లీ ఫస్ట్‌క్లాస్ కంపార్ట్‌మెంట్ ముఖద్వారం దగ్గర గజం పట్టుక నిల్చుంది. రామం కోసం ఆత్రంగా ఆమె కళ్లు వెతుకుతున్నాయి — రైలుకి సిగ్నలిచ్చేసేరు... కాని గార్డు విజిలిచ్చి జెండా చూపలేదు — ఆ జెండా ఇవాళ విలియమ్స్ పట్టుకున్నాడు, డ్యూటీలో ఉన్న గార్డుతో కబుర్లాడుతూ !

రామం రాగానే చిరునవ్వుతో అన్నాడు విలియమ్స్ ... ''అమ్మాయిని పువ్వులా చూసుకో ! కందిపోకండా, వాడిపోకుండా తిరిగి తీసుక రావాలి సుమా !?''

రామం వెంటనే ఒక ఛెళుకు వేసేడు ... ''పువ్వులా కాదండి ! మీనించి అప్పు తీసుకున్న సొమ్ములా జాగర్తగా వాడుకుంటాను ! వడ్డీతో సహా తెచ్చి అప్పగిస్తాను !''

విలియమ్స్, డ్యూటీలో గార్డూ పకపకానవ్వేరు! విలియమ్స్ జెండా ఊపేడు .. విషల్ ఊదేడు .. మెయిల్ యొక్క కెనేడియన్ ఇంజన్ (అనాటికింకా డీజిలింజన్లు తగల్పలేదు మెయిల్‌కి) ప్లాట్‌ఫారమ్ అదిరిపోయేలా కూత పెట్టింది .

అందరితోనూ కరచాలనం చేసి, రామం కంపార్ట్‌మెంట్ ఎక్కేడు ... రైలు కదిలింది ... రామానికీ, లిల్లీకీ పూలగుత్తులందించేరు ఆ సమయంలో అతడి వేలువిడిచిన బావమరుదులు ... అనగా విలియమ్స్ కొడుకులు. శాంతమ్మ కన్నీరు ఒత్తుకుంది పైటచెంగుతో . .

ఎందరెందరో సంయోగ వియోగాలతో మిళితమైన ఆ రంగస్థలం నించి, కలకత్తా మెయిలు మెల్లిగా తప్పుకుని ముందుకు దూసుక పోయింది ..

మెయిల్ కొంతదూరం వెళ్లాక లిల్లీని తనివితీరా చూస్తూ రామం అన్నాదు ... ''ఆనందకరమైన వైవాహిక జీవితం నువ్వు గడపాలని నా శుభాకాంక్షలు !''

''మీకూ అవే నా శుభాకాంక్షలు !'' లిల్లీ సిగ్గుతో తలదించుకుని అంది.

''ఎప్పడినించీ ఈ మీరూ...మీరూ ... అనడం !''

''ఇప్పట్నించి ! .. ''

''ఒద్దు .. ఎప్పట్లానే నువ్వూ అంటేనే తప్ప నాకు ఆనందం లేదు !''

''నా భర్తని నేను మీరూ అని పిలవకపోతే నాకు ఆనందం లేదు ... హిందూ స్త్రీ భర్తని ఏకవచనంలో సంబోధిస్తుందా ?''

''లిల్లీ ! మై డియర్ ! ఐ ఏమ్ సో హేపీ !''

''ఈ క్షణం నించి నా పేరు కమలం ! లిల్లీ కాదు !''

''హిందూ స్త్రీని అయిపోయేనంటావ్ ?''

''అవడమేమిటి ? అయిపోతేనూ !'' ఆమె చిరునవ్వులో అతడికి ఆత్మార్పణ ! పొదవి పట్టుకుని దగ్గరగా తీసుకొని, పెదవులమీద గట్టిగా ముద్దు పెట్టుకున్నాడు లిల్లీని రామం.

''పట్టపగలా ! రైల్లోనా ! అందరూ చూస్తారు !''

స్పందన

''ఎవరున్నారు... మనమిద్దరమేగా ?'' ఆమెని ముద్దులలో ముంచెత్తుతూ రామం. .

''ఆ పొలాలలో ఆవులు... మేకలు .. పశుల కాపరులు !''

''అలా అయితే ఈ ఫేన్నూ... సీట్లు కూడా మనని చూస్తాయి !''

''ఔను మరి ! చూడవా ? ఆ అద్దంలో మీ ప్రతిబింబమూ మనల్ని చూస్తోంది !''

''ఇంతమంది సాక్షులా మన ప్రేమకి !''

ఆతడి బాహువుల్లోకి ఒరిగిపోయింది లిల్లీ —

27

కలకత్తా, ఆగ్రా, ఢిల్లీ, కాశ్మీర, తిరిగి వచ్చేటప్పుడు నాగపూర్ మీంచి వస్తూ అజంతా, ఎల్లోరా ఇవన్నీ చూసుక వచ్చేరు కొత్త దంపతులు తమ శృంగార యాత్రలో -- ఆ నెలరోజులూ ఒక్కో క్షణం ఒక స్వర్గలోక అనుభవం — ఒకరి చూపులలో ఒకరు కరిగిపోతూ, ఒకరి స్పర్శతో ఒకరు పరవశించిపోతూ, ఒకరి మాటల మాధుర్యంలో ఒకరు తేనెలూరుతూ, మానవలోకంలోనే ఉంటున్నా, మానవానుభవ స్థితినే అనుభవిస్తున్నా, మానవ లోకానికి అతీతమైన స్థితిని అందుకుంటూ తమ కోసం ఒక సుందర లోకం నిర్మించుకున్నారు.

అవే పట్నాలు, అవే రోడ్లు, అవే ఇళ్ళు, అవే రైళ్ళు, వారికి ప్రేమ సాగరంలో తేలి ఆడుతున్న స్థితిలో ఎంతో కొత్తవిగా, అందమైన వాటిగా, తమ ఆనందం కోసమే ప్రత్యేకంగా కట్టబడ్డట్టు కనిపించేయి.

కలకత్తాలోని విక్టోరియా మెమోరియల్ భవనం చూసి,ఆ కళా నైపుణ్యం చూసి పరవశించేరు. ఆగ్రాలో తాజ్‌మహల్ సౌందర్యం పున్నమినాటి వెన్నెలలో చూసి తామే ఆ ప్రేమజీవుల మనుకొని ఆత్మానందం పొందేరు. కాశ్మీరులో హిమాలయాల వెండి మెరుగుల జిలుగులు చూసేరు. డాల్ సరస్సులో పడవ ఇంటిలో ఒకరి కౌగిలిలో ఒకరు సోలిపోతూ ఆ నీటిలోని పూలనీ, స్వచ్ఛంగా ప్రతిబింబించే నీలి ఆకాశాన్నీ చూసి ఆ అందంతో ఏకమయ్యేరు.

అజంతా, ఎల్లోరా గుహలలోని ఆనాటి చిత్రకారుల, శిల్పుల కళా నైపుణ్యాన్ని చూసి ఆశ్చర్యపోతూ, ఏ నమూనాలని ఆ చిత్రకారులు గమనించి ఇంత అందమైన కళా ఖండాలని సృష్టించారో, ఆ నమూనాలు తమే అనుకుంటూ ఆ చిత్రాలలోని ప్రేమికులు తామే అన్నట్టు ఐక్యత పొందేరు.

''ఈ అందమైన పరిసరాల్లో మీరు నా చెయ్యి పట్టుకు నా ఎదురుగా ఉంటే ఎప్పుడూ, ఇక్కడే ఇలానే ఉండిపోవాలని ఉంటుంది రామ్ !'' లిల్లీ అంది, గుహలు చూసి వచ్చేక ఒక రాతిబండ మీద ఆతడి ప్రక్కని కూర్చొని.

''ఔను లిల్లీ ! నాకు మాత్రం అలా అనిపించటం లేదనుకున్నావా ? తిండికోసం, డబ్బు కోసం, హోదాకోసం నాగరికతా ప్రపంచంలో మనం పడేపాట్లన్నీ ఎంతో అందవికారమైనవిగానూ, కుత్సితమైనవిగానూ కనిపిస్తాయి !''

''ఎవరూ రాని ప్రదేశంలో, ఒక ఏటి పక్కని చెట్టుకింద నువ్వూ, నేనూ కాపురం ఉంటూ — ఆడవిలోని పళ్ళూ, కాయలూ తింటూ ... ఈ అడవి జంతువులలో భాగంగా కాలం గడిపేస్తూ .. ఎంతో బాగుంటుంది కదూ ?''

''ఔను లిల్లీ ! ఎంతో బాగుంటుంది !''

ఇద్దరూ ఆ సన్నివేశంలోని జీవనం గురించి మనసులోనే కలలు కన్నారు. మళ్ళా నాగరిక లోకంలో పడ్డారు.

బాల్యంలోని అమాయకత్వం, నిర్మలత్వం, ఏ చిక్కులూ చికాకులూలేని తేలికయిన మనసూ ఉంటే పెద్దయ్యాక ఎంత బాగుంటుంది ! జీవితంలోంచి ఈ గజిబిజి తనం పోవాలి ! నిర్మలమైన సెలఏటి నీటిలా జీవితం ప్రవహించాలి ! అలా ప్రవహించేరిద్దరూ నెలరోజులూ.

అప్పుడప్పుడు రామం మనసు ఇంటివేపు మొగ్గేది. అప్పుడు కొద్దిగా, దోషిలా తల్లిదండ్రుల ముందు నిలబడ్డట్టు అనిపించేది. కేలిఫోర్నియాలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఎం. ఎస్ చెయ్యడానికి వచ్చిన స్కాలర్‌షిప్ విషయంలోనూ, తాను అక్కడికి వెళ్ళడానికి చేసుకోవలసిన పాస్‌పోర్టు, వీసా ఏర్పాట్ల విషయంలోనూ నెలకుపైగా పట్టే పనులు విశాఖలోనూ, కలకత్తాలోనూ ఉంటాయని చెప్పే ఇంటినించి బయల్దేరి వచ్చేడు — అంతకు వారంరోజుల ముందుగానే శాంతమ్మా, లిల్లీ పెళ్ళి ఏర్పాటులకి విశాఖ వెళ్ళిపోయేరు. పెళ్ళి రేపనగా ఇవాళ తను విశాఖ చేరుకున్నాడు. యూనివర్సిటీకి వెళ్ళి పాస్‌పోర్ట్‌కీ, వీసాకీ నింపవలసిన ఫారాలన్నీ నింపి, ఫొటో కాపీలిచ్చి, స్కాలర్‌షిప్‌కి తన సమ్మతినిచ్చి, దానికి సంబంధమైన ఫారాలన్నీ నింపడానికి ఆ రోజంతా అయింది. ఇవన్నీ ఏర్పాటయి తను భారతదేశం వదలడానికింకా రెండు నెలలు పడుతుందన్నారు మంచిదే అనుకున్నాడు. ఈ రెండు నెలలూ లిల్లీ తనూ ఈ ప్రపంచాన్నే మరిచి తమ లోకం తాము నిర్మించుకొని అందులో బతకొచ్చు అనుకున్నాడు ... మర్నాడు పెళ్ళి ... తమ హనీమూన్ ... !

గేయాలు పంపేవారు వాటితో తపాలా
కార్డు జత పరచవలసి వుంటుంది.
గేయాలు త్రిప్పి పంపబడవు.
గేయాలు, కవితలు సాధ్యమైనంత
క్లుప్తంగా వుండటం మంచిది —సం

లిల్లీకి నర్సింగ్‌లో సీటు వచ్చింది. రామం కేలిఫోర్నియా వెళ్ళడం, లిల్లీ నర్సింగ్‌లో చేరడం ఒకేసారి జరుగుతాయి పెళ్ళికానట్టు అప్లికేషన్‌లో రాసింది. కాని ఈ రెండు నెలలు వైవాహిక జీవితం తరవాత తనలో రామం యొక్క ప్రతిరూపం ఏర్పడితే తన నర్సింగ్ ట్రెయినింగ్ మున్నా పోతుంది ! అందుకు శాంతమ్మ కూతురుని హెచ్చరించింది. లిల్లీ పట్టించుకోలేదు. ఏమయితే అవౌతుంది ... తమ విచ్చలవిడి తనానికి ఎటువంటి అడ్డూ ఉండకూడదు ... జీవితమార్గం తన ఎటు తీసుకపోతే అటు పోడానికి నిశ్చయించుకుంది.

హనీమూన్ తరవాత విశాఖపట్నం తిరిగి వచ్చేరిద్దరూ. వారిని స్టేషన్‌లో విలియమ్ రిసీవ్ చేసుకొని తమ ఇంటికే తీసుకపోయేడు తన ఇంటే వారికొక ప్రత్యేకమైన గది ఏర్పాటు చేసేడు రామంకి ఇది ఇబ్బంది అనిపించినా తప్పలేదు. ముప్ఫయి రోజుల స్వర్గవాసం తరవాత భూలోకంలో పడ్డట్టనిపించింది. విశాఖలో తనకు తెలిసినవాళ్ళు చాలామంది. తన బంధువులూ, తన మేనత్తా ఉన్నారు. వారిప్పుడే తను విశాఖలో లేనట్టు ఇంటికి తెలియజేసే ఉంటారు. కలకత్తా వెళ్ళాల్సి ఉంటుందని తను ముందే చెప్పడం వల్ల ఆ సంగతి కప్పిపుచ్చుకోవచ్చు. ఎందుకన్నా మంచిదని ఓసారి మేనత్త ఇంటికి వెళ్ళి ఒక రోజల్లా గడిపి, తను కలకత్తా, ఢిల్లీ వెళ్ళాల్సివచ్చిన సంగతి చెప్పేడు — తాను ఇక్కడ ఒక స్నేహితుడితో ఉంటున్నట్టు చెప్పేడు . . మేనత్త కష్టపెట్టుకుంది. ఇన్నేళ్ళూ మాతో ఉన్నవాడివి ఇప్పుడు స్నేహితులతో ఉండడం ఏమిటని నిష్టూరాలాడింది. మర్నాడు ఇంటికి వెళ్తున్నట్టు, ఒకటి, రెండు రోజులకి వారినెందుకు ఇబ్బంది పెట్టాలని అనుకున్నట్టూ చెప్పవల్సి వచ్చింది. మేనత్త ఏవో పెళ్ళి సంబంధాల ప్రసక్తి తీసుకవచ్చింది. మంచి సంబంధాలున్నాయని చెప్పింది తన చదువయ్యాకే పెళ్ళి అని రామం చెప్పేడు ..

శ్రీనుకి శెలవలవడం వల్ల ఈ కాలంలో విశాఖలో లేడు - శ్రీనే ఉండి ఉంటే తమ పెళ్ళి సంగతి ఏదో విధంగా పొక్కిపోయి ఉండును. హాస్టల్‌లో ఉండి చదువుతున్న శ్రీను నెలకోసారన్నా రామాన్ని చూసేవాడు రామం ఫైనల్‌యియర్ పరీక్ష లయిపోయి కాలేజి వదలక ముందు — ఇద్దరికీ పెద్ద సామరస్యం ఏమీలేదు. ఎవరి సర్కిల్‌లో వాళ్ళు చిన్నప్పట్నించీ తిరిగేవారు. ఎవరి స్నేహితులతో వారు సినిమాలకి వెళ్ళేవారు. రామం ఇంజనీరింగ్ లోనూ, శ్రీను మెడికల్ కాలేజిలోనూ ఉన్నా ఎవరికి వారే అన్నట్టుండేది. ఎవరి జీవితాన్ని వారు తమ ప్రత్యేక స్వేచ్ఛా పరిధిలో గడప నిశ్చయించుకోవడం వల్ల వారెప్పుడూ కలిసి సినిమాకైనా వెళ్ళేవారు కారు. శ్రీను ఎప్పుడయినా మేనత్త ఇంటికి వచ్చినప్పుడు రామాన్ని చూడ్డం జరిగేది.

ఎంతో కష్టంమ్మీద లిల్లీని వదిలి ఇంటికి వెళ్ళేడు రామం. ఒక్కరోజన్నా ఆమెను వదలడాని కింత కష్టంగా ఉన్నప్పుడు, రెండు సంవత్సరాలు ఎలా వదిలి ఉండగలదు ?

''ఏం రా రామం ! నెల్లాళ్ళయి ఉత్తరం ముక్కయినా లేకుండా ఎక్కడికి మాయం అయిపోయే వౌరే ?'' అంటూ తను ఇంట కాలిడగానే అమ్మ వేసిన ప్రశ్నకి ... ''కలకత్తా, ఢిల్లీ వెళ్ళవల్సి వచ్చిందమ్మా !'' అంటూ జవాబిస్తూ లోనికి వచ్చేడు— ఫుల్ సూట్‌లో వచ్చిన కొడుకుని చూసి కాశీపతి ... ''సూటెప్పుడు కుట్టించుకున్నావు రామం ?'' అంటూ అడిగేడు.

అన్ని ప్రశ్నలకీ జవాబులున్నాయి ... ''రెండు సూట్లు కుట్టించుకున్నాను నాన్నా బట్టఅరువు... కుట్టు కూలీ కూడా బాకీ ! ... మరో పదిరోజుల్లో నాకు వాళ్ళ ప్రయాణం ఖర్చులివ్వగానే ఈ బాకీ చెల్లిస్తాను ... ఢిల్లీ ప్రయాణాని క్కూడా మా

[42 వ పేజీ చూడండి]



గోళ్ళు సరిగ్గాలేవా?
అవి మెత్తగా/చెక్కేసినట్టు/ పగిలి/పెచ్చులూడి/ గిడసబారాయా?
ఇప్పుడు అద్వితీయమైన ప్యాక్‌లో అదనపు ధర పెట్టకుండానే.
మీకు కావాలి
కాల్షియం-శాండోజ్®
బిళ్ళలు
వాడి చూడండి, మీకే కనిపిస్తుంది ఆ తేడా.
మీరు చేయవలసిందల్లా వెనిల్లా వాసనగల, రుచియైన 4 కాల్షియం శాండోజ్ బిళ్ళల్ని ప్రతిరోజూ పదిహేను రోజులపాటు తీసుకోవడమే. మీ గోళ్ళిక దృఢంగా, అందంగా తయారౌతాయి. శాస్త్రీయ అధ్యయనం వలన యీ విషయం ఋజువైంది. తీసుకోండి— కాల్షియం శాండోజ్—స్విట్జర్‌లాండ్‌లో శాండోజ్ వారిచే రూపొందించబడిన, ప్రపంచంలోకల్లా ఉత్తమమైన కాల్షియం. కాల్షియం—శాండోజ్ కావాలని పేరుపెట్టి అడిగి తీసుకోండి. అంతేగాని దానికి బదులు మరి దేనినీ తీసుకు సరిపెట్టుకోకండి.
ఈ సమస్య మళ్ళా తలెత్తుతే, ఆ మోతాదును మళ్ళా తీసుకోండి.
SANDOZ
daCunha-S-22 Revi TL

స్నేహబంధం

[24 వ పేజీ తరువాయి]

ఒకరోజు వాసవి రుక్కును చూడటానికి చింతలపల్లికి వెళ్ళిందట. అక్కడ రుక్కు భర్తగా సుధేష్ణను పెళ్ళి చేసుకొని మోసం చేసిన శంకరం తటస్థపడ్డాడు వాసవిని చూడగానే రుక్కుకు తాళి గట్టిన శంకరం రెండ్రోజులవరకు కన్పించకుండా వెళ్ళిపోయాడు. విషయం గ్రహించిన రుక్కు అసహాయస్థితిలో పడిపోయింది. తానెంతగానో అభిమానించిన సుధేష్ణ భర్తను తాను మోసపోయి పెళ్ళాడింది. సుధేష్ణ భర్త యీ శంకరమేనని తెలిస్తే తానసలు అతనిని పెళ్ళాడేదే కాదు. అపుడు రుక్కు నిండుగర్భిణి కూడానట. వాసవి ఎన్నో రోజులక్కడ ఉండలేకపోయిందట ఆ తర్వాత రుక్కు శంకరంతో సుధేష్ణ విషయం ప్రస్తావనకు తేగానే ... అతను తన తల్లిదండ్రుల అజ్ఞానుసారమే అలా చేయవలసి వచ్చిందని, ఆ విషయం రుక్కుతో చెప్పాల్సిన అవసరం లేదనుకున్నాడని చెప్పాడట. రుక్మిణికి పాప పుట్టింది. తన చావును తానే నిశ్చయించుకొని, సుధేష్ణనూ శంకరాన్ని కలిపిందట. సుధేష్ణను ఎప్పటికి వీడనని శంకరం చేత ఒట్టు వేయించుకొని, అతని తల్లిదండ్రులను ఒప్పించి ... ఆ దంపతులను కలిపి, శాశ్వతంగా కన్ను మూసిందట ఈ సంఘటనలకు సుధేష్ణ మతి చలించిందంట. పిచ్చి పిచ్చిగా చూడటం, రుక్కు, రుక్కు నేనూ వస్తానంటు పరుగెత్తడం ఆ తర్వాత ఫిట్స్‌లా వచ్చి పడిపోవడం ... యిలా జరుగుతుంటే ... వాసవి ఆ పాపను తన పిన్ని వాళ్ళింట్లో అయిదు సంవత్సరాల వరకూ సంరక్షిస్తూ వచ్చిందట ... ఎప్పటికైనా సుధేష్ణ జీవితం బాగుపడితే ఆ పాపను సుధేష్ణ దగ్గరకు పంపాలనుకొంటుందంట. శంకరం సుధేష్ణను ఎంతో జాగ్రత్తగా చూసుకుంటూ వున్నాడంట. అతని తల్లిదండ్రులు యాత్రలకు వెళ్ళిపోయారట. శంకరం ఆ పాపను తన దగ్గరకు పంపమని చెప్పినా ... సుధేష్ణ ఆరోగ్యం బాగాయ్యేంతవరకు ఆ పాపను తన దగ్గరే ఉంచుకుంటానని వాసవి చెప్పేసరికి, శంకరం చిట్టచివరకు ఒప్పుకొన్నాడట. అప్పుడప్పుడూ పాపను చూడటానికి వస్తూంటాడంట. సుధేష్ణలో కొద్ది కొద్దిగా మార్పు వస్తూందట. తను పూనాలో నర్సింగ్ ట్రైనింగ్‌కు అప్లయి చేసిందంట. పాపను శంకరం దగ్గరకు పంపుదామని అనుకొంటున్నదంట. ఈ విషయాలన్నీ చెప్పి ... నా అడ్రస్ తీసుకుంది. సుధేష్ణ వాళ్ళు ఎక్కడుంటున్నదీ ఏమీ చెప్పలేదు. ట్రయిన్ కదుల్తూవుంటే ... తర్వాత అన్ని విషయాలూ రాస్తానంటూ చెప్పింది వాసవి. ఆ తర్వాత మళ్ళీ వాసవి నాకు కన్పించనేలేదు. ఆ రైలు రెండు స్టేషన్లు దాటగానే పట్టాలు తప్పి ప్రమాదం సంభవించింది. ఆ ఘోర దుర్ఘటనలో వాసవి మరణించింది. పాపకు చాలా గాయాలు తగిలాయి. వాసవి దగ్గరున్న నా అడ్రస్సు ద్వారా రైల్వేవారు నాకు టెలిగ్రాం పంపారు. వాసవి రూపు తెలియనంతగా దేహం చితికిపోయింది. పాపను అతి ప్రయాసతో డాక్టర్లు బ్రతికించగలిగారు. ఆ ప్రమాదంలో కొంతమంది అంగవైకల్యం పొందారు. కొందరు చనిపోయారు .. కొందరు బ్రతికి బయటపడ్డారు. సునీత కొద్దిగాయాలతో ప్రమాదాన్ని తప్పించుకోగలిగింది. నాకు సుధేష్ణ, శంకరంల ఆచూకి తెలియకుండా పోయింది. ఏం చేయాలో తోచక ఆ పాపను తీసుకొచ్చేశాను. ఆ పాప అనాథ కాకూడదు. ఇదే నా ఆలోచన. అక్కయ్యవాళ్ళు ఎంతో ప్రయత్నించినా సుధేష్ణ వాళ్ల ఆచూకి తెలియలేదు. పాపను నాతోపాటే వైజాగ్‌కు తీసుకొచ్చేశాను. అక్కయ్య పాపను ఏదైనా ఆశ్రమంలో చేర్పించమంది. నేను ఒప్పుకోలేకపోయాను నేనిపుడు సర్వ స్వతంత్రురాలిని. నా కంటూ ఒక వ్యక్తిత్వమేర్పడింది. సుధేష్ణకోసం గాలిస్తూనేవున్నాను. పాపకు ఆరేళ్ళు వచ్చాయి. పాపను కాన్వెంటులో చేర్పించాము. పాపను పెంచడంవల్ల నా జీవితం పాడయి పోతుందనే బాధ నా కెపుడూ కలగలేదు.

మంచికీ, మానవత్వానికీ మహోన్నతమైన ప్రతిబింబం రుక్కు. ఆ రుక్కుకు పుట్టిన పాప జీవితం అంధకారంలో అలముటంచకూడదు. ఆ చిన్నారి పుష్పాన్ని మెల్లగా కుసుమించనీయాలి. ఆ పాప జీవితం వెలుగుమయమై విరాజిల్లాలి. ఆ పాపకు 'సబీనా' అని పేరుపెట్టాను. కులమతాలకు దూరంగా మానవత్వానికీ, మంచి మనుగడకూ ప్రతీకగా సబీన జీవితం నా ముందు నిలిచింది స్నేహం .. అంటే ఏమిటి ? స్నేహాన్ని కేవలం కాలక్షేపానికీ, మన అవసరాలకు మాత్రమే వినియోగించుకోవల్సిందేనా ? ఇన్నాళ్ళూ నేను వీళ్లతో స్నేహం చేసింది కేవలం ప్రేక్షకురాలిగా ఉండి పోవడానికేనా ? ఇదేనా స్నేహం విలువ ? హారతి కర్పూరంలా హరించుకుపోయిన వీళ్ల జీవితాలు నాకేదో సందేశాన్నందిస్తున్నాయి. ఇన్నాళ్ళూ జీవితమొక భావ ప్రపంచమనుకొని రంగుటద్దాలలో బంధించుకొని వుండిపోయాను ఈ రంగుల వల నుండి ఛేదించుకోవాలి. రుక్కుకోసం; సుధేష్ణ, వాసవిల వారసత్వంగా నాకు లభించిన ఈ చిన్నారి సబీనను యీ కుళ్ళు ప్రపంచంలో అనాథగా వుండనివ్వను. నా యీ నిర్ణయాన్ని మార్చుకోలేను

"సమీర్ ఇపుడు చెప్పు. నా నిర్ణయంలో దోషముందంటావా ? నేను చేసినదాంట్లో లోపముందంటావా ?" అంటూ తాను చెప్పవలసిన గతాన్ని చెప్పింది ముంతాజ్.

"సమీర్ ! నీకు యిదంతా ఒక కథగా ఉండవచ్చు. ఎన్ని జీవితాలు కథలుగా మిగిలిపోవడంలేదు? యుగం మారినా స్త్రీల జీవితాలలో ఎక్కడో ఒక చోట అపశృతి ఉండనే ఉంటుంది. సబీనాకు నేనేమీ కాను. జన్మనిచ్చింది ఒకరు; కాపాడి సంరక్షించింది వేరొకరయితే ... పెంచి, పోషిస్తున్నది మరొకరు. ఈ లోకంలో ఎన్నో అనాథాశ్రమాలు వుండవచ్చు. కాని .. కాని ... ఏ బాంధవ్యమో సబీనాను నాతో కట్టిపడేస్తోంది. సమీర్ . ! బీనా ఎప్పుడూ నాతోనే వుంటుంది. వుండాలి ... నా నిర్ణయానికి తిరుగులేదు నీవు బాగా ఆలోచించుకో. ఏ విషయిమైనదీ ... ఇక్కడే రేపు సాయంత్రంలోగా నాకు తెలియచేస్తావుగా ... "

"తాజ్ ! ఆ పాప జీవితం వెనుక యింత గాథ వుందని నేనను కోలేకపోయాను. నీవు స్నేహానికిచ్చే ప్రాముఖ్యతకు, విలువకు నిజంగా నేనెంతో ఆశ్చర్యపోతున్నాను సరే ... రేపు సాయంత్రం యిక్కడే కలుద్దాం. బాగా చీకటి పడిపోయింది. నిన్ను ఇంటిదాకా దిగబెడతాను" అంటూ లేచాడు సమీర్.

"ఫర్వాలేదులే సమీర్ ! నేను వెళ్ళగలను..."

ఇద్దరూ అక్కణ్ణించి కదిలారు. వెళ్లిపోతున్న సమీర్‌ను చూస్తూ నిలబడిపోయింది ముంతాజ్. ఏదో ఆశ లీలగా ముంతాజ్ కళ్లల్లో మెదిలి మాయమైంది

* * *

మరుసటి రోజు ముంతాజ్ ఆఫీసుకు వెళ్ళలేకపోయింది. ఆ రోజు లీవ్ పెట్టి, ఏవేవో ఆలోచనలతో గడిపేసింది. సాయంత్రం ఐదుగంటలకు బీచ్‌వైపు నడిచింది అక్కడ సమీర్ ఒక్కడే కూర్చొని ముంతాజ్ కోసం ఎదురు చూడసాగాడు. తన రాకను సూచిస్తూ చిన్నగా దగ్గింది ముంతాజ్. ఆలోచనల్లోంచి తేరుకుంటూ ముంతాజ్ వైపు చూశాడు సమీర్. ముగ్ధమోహనంగా వున్న ఆ మోమును చూస్తూ మౌనంగ వుండిపోయాడతను.

"ఏమిటీ మౌనం ?" అడిగింది ముంతాజ్.

"నీకు ఎలా చెప్పాలా ? లని ఆలోచిస్తున్నాను తాజ్ ! ఆ పాప విషయం ... నేనొకటి ఆలోచించాను...ఆ పాపను ..హాస్టల్లోనే వుంచుదాం... ఆ ఖర్చు నేను భరిస్తాను. కాని ... మనతోపాటే బీనాను ఉంచుకోలేము ... మన సంఘం కట్టుబాట్లూ, ఆచారాలూ .. నీకూ బాగా తెలుసు. కులమతాలు వేరు ... ఆ పాపకు జన్మనిచ్చిన వాళ్ళు ఎక్కడవున్నారో ? ఈ పరిస్థితుల్లో ... పాపను మనతోపాటు వుంచుకోకూడదు ... ఇది ... మా పెద్దలమాట. తాజ్ ... వేరే మతానికి చెందిన ఆ పాపను పెంచడానికి మన సమాజం ... చట్టం .. ఒప్పుకోదు. నువ్వూ ఆలోచించు తాజ్ .. నా ప్రక్కన నువ్వుంటే పాపకు ఏలోటూ రానివ్వను ... నువ్వంటే నాకు చాలా యిష్టం...ఈ నా ఇష్టాన్ని, ప్రేమనూ నువ్వర్థం చేసుకుంటావనుకుంటాను." అంటూ ముంతాజ్‌వైపు చూశాడతను. నిశీధి సమయంలో మబ్బుల్లోనుండి తొంగిచూచే జాబిల్లిలా వుంది ఆ మోము.

"నీ అభిప్రాయమేమిటో చెప్పావు.. సమీర్ ! నీ తుది నిర్ణయం యిదే అయితే మనం భార్యాభర్తలుగా కాకుండా స్నేహితులుగానే మిగిలిపోదాం. నా పరిస్థితులు నాకు పెద్దరికాన్నిచ్చాయి. ఒక పసిపాప జీవితానికి వెలుగు చూపని ఏ సమాజమూ నా కక్కరలేదు. పరిస్థితులకు లొంగిపోయి, నా స్వార్థం కోసం ముక్కుపచ్చలారని ఒక చిన్నారిని అనాథగా చేయలేను. సమీర్ ... నేను చెప్పిన దాన్ని బట్టి నా యీ స్నేహమెంత అపురూపమైందో, యీ స్నేహబంధం ఎంత గట్టిదో నీకు యీపాటికి తెలిసే వుండాలి. ఈ బంధాన్ని త్రెంచుకోలేను. సమీర్ ! ఈ ప్రపంచంలో కులమతాల పట్టింపులు

మీ చర్మానికి
ప్రకృతిసహజమైన సౌందర్యం



వేప్

టాయ్‌లెట్ సోప్

వేప్ అంతర్గతంగా వెమ్మను కలిగిన సబ్బు మీ చర్మం ఎండి బీటలువారకుండాను, ముడతలు పడకుండాను సంరక్షించి, అభ్యంగస్నానంవల్ల కలిగే సకల ప్రయోజనాలను సమకూర్చగలదు దీని సువాసనలీనే పరిమళం మిమ్మావహించుతూ, చర్మాన్ని పరిశుభ్రపరచే దీని గుణం, ప్రకృతిసహజమైన కళ, కాంతులతో, రూప, సౌందర్యాలు వుట్టిపడేటట్టుగా మీకు తగిన సంరక్షణను సమకూర్చగలదు

ప్రభుత్వ
సంస్థ యొక్క
ఒక విశిష్టమైన
తయారీ

మీ చర్మానికి అవశ్యమయ్యే
ప్రకృతిసహజమైన సంరక్షణకు- **వేప్**

కేరళ సోప్స్ & ఆయిల్స్ లిడ్.,
కాలికట్

FDS KSO 3383A TEL

యావుమూసే రోజు రావాలని కోరుకుంటున్నాను. ఆ మార్పు తాత్కాలికంగా కాకుండా ప్రతిమనిషి హృదయాంతరాల్లోనూ రావాలి. నవసమాజ స్థాపనకు అంకురార్పణం జరగాలి. మనిద్దరం స్నేహితులుగానే విడిపోదాం. ." అంటూ ముంతాజ్ ఎదురు సమాధానం ఆశించకుండా వెళ్ళిపోయింది.

దూరంగా కనుమరుగైపోతున్న ముంతాజ్‌ను చూస్తూ "తాజ్ ! నీకు స్నేహితుడిగా నిలిచే అర్హతకూడా నాకు లేదు." అనుకుంటూ భారంగా అక్కణ్ణుంచి కదిలాడు.

* * *

ఇంటికి చేరుకున్న సమీర్‌కు పిచ్చెక్కినట్లయింది "తను సంస్కార హీనంగా ప్రవర్తించాడా ? ముంతాజ్ లాంటి ప్రేమస్వరూపిణి ఏ జన్మకైనా మళ్ళీ తటస్థపడుతుందా ? ఎంతటి నిస్వార్థ పరత్వం !! ఆమె మహోన్నత సంస్కారం ముందు తనెంత అల్పుడయిపోయాడు ! హే భగవాన్ ! ఏమిటీ పరీక్ష నాకు ?! అటు ముంతాజ్ చేసుకున్న నిర్ణయాన్ని హర్షించలేనూ, యిటు ముంతాజ్‌ను దూరం చేసుకోలేనూ! ఇపుడేమిటి నా కర్తవ్యమ"నుకుంటూ ఆలోచించడం మొదలు పెట్టాడు సమీర్.

ఎంత ఆలోచించినా అతని మనస్సు ముంతాజ్ వైపే మొగ్గ సాగింది. సమాజాన్నెదిరించి, ఒక స్త్రీ మనోధైర్యంతో, స్థిరనిశ్చయంతో ముందడుగు వేస్తుంటే, ప్రోత్సహించవలసిన తను .. ఏం చేస్తున్నాడు ?

ఇపుడు ముంతాజ్‌ను కాకుండా వేరే వివాహం చేసుకుంటే సమాజం హర్షించి, అభినందనలు కురిపించి సన్మానం చేస్తుందా ?? ఇది మారుతున్న యుగం వివాహమన్నది పవిత్రమైన బంధం. ఏ సమాజానికీ యీ పవిత్ర బంధాన్ని నిరాకరించే హక్కులేదు తనకు ముంతాజ్ వ్యక్తిత్వం నచ్చింది. ఆమె ప్రేమను ఆర్జించాలి. ఆమెకు యిష్టమైన రీతిలోనే ఆమెకు సహకరించాలి. ఆమె జీవితంలో చేదోడుగా నిలిచి, ఆమె చేపట్టిన కార్యానికి బాసలుగా తను నిలబడితే ? తాజ్‌కు ఎంత ఆనందం !! తన కెంత తృప్తి !! రెండు హృదయాల పరస్పర అవగాహనే యీ మమతానుబంధం. ఈ బంధాన్ని శాశ్వతంగా ... అందంగా మలచుకోవాలి ... ఇదంతా తన నిర్ణయంమీదనే ఆధారపడివుంది .. తాజ్ చెప్పిన మాటలు మళ్ళీ గుర్తుకు తెచ్చుకున్నాడు సమీర్.

స్నేహ బంధం

"సుధేష్ణ కోసం, శంకరం కోసం అసలు ఆ వూరికి వెళ్ళిచూశావా ?" ప్రశ్నించాడతను.

"ఆఁ .. వెళ్ళి చూశాను. అక్కడ ఎవరూ లేరు ... చుట్టు ప్రక్కల వాకబు చేశాము కూడా.. ఎవరూ సుధేష్ణ ఎక్కడవుందో చెప్పలేకపోయారు. బహుశ ట్రీట్‌మెంట్ కోసం ... ఏవీ చోట్లకో తిరుగుతూ వుంటారు. అక్కడకు సుధేష్ణవాళ్ళు వస్తే నాకు తెలియజేయమని చెప్పి, నా అడ్రస్ కూడా యిద్దరు ముగ్గురికి, రెండు నెలల క్రితమే యిచ్చాను. ఒకవేళ సుధేష్ణ కోలుకోలేకపోయినా, శంకరం పాపను తీసుకోడానికి నిరాకరించినా; నేనేమీ బాధపడను. పాప వాళ్ళకు చెందినది కాబట్టి పాపను వాళ్ళకే అందించాలని నా ప్రయత్నం. కాని... నిజంగా పాపతో... నా అనుబంధం మరింత పెరిగిపోయింది పాప ఎప్పటికీ నాకు బరువుకాదు. ఈ విషయంపై యిప్పటికీ ఎందరో వేధిస్తున్నారు. శంకిస్తున్నారు. అయినా. నేను వెనుకంజవేయను... ఒకప్పుడు తమ స్నేహంతో ఓలలాడించిన నా ప్రియసఖులు.. ఈనాడు విధివంచితులై నాకు దూరమైనా.. వాళ్ళ ఆత్మతృప్తికి కాదు . గాని.. నా మనసారా నిశ్చయించుకున్నాను. ఎవరేమన్ననూ ... నా నిర్ణయానికి తిరుగులేదు. సబీనా బరువు బాధ్యతలను నేనే వహిస్తాను సమీర్ ! నీకు తెలుసా ? స్నేహబంధం ఎంత మధురమైందో !! ఎవరో ఏదో అంటారని . వేరే మతాలు, కులాలవారిని ఆదరిస్తే సమాజం నుంచి వెలివేస్తారని... ఒక ప్రాణిని . అందులోనూ నాకు సన్నిహితులైనవారి పాపను నేను దూరం చేసుకుంటానా ? !

సమీర్ ! నీ నిర్ణయం నా కనుకూలంగా వుంటే నిన్ను దేవుడిలా పూజిస్తాను... నీలో దైవత్వాన్ని చూస్తాను. కాదంటావా, అందరిలా నీవూ పరిస్థితుల ప్రభావానికి లోబడేవాడవనుకుంటాను . కాని... కాని... నీ స్నేహాన్ని మరువలేను. ఒక స్నేహితుడిగ నే నిన్ను అభిమానిస్తాను దట్సాల్ ." అంటూ తన నిర్ణయాన్ని ఎలాంటి అరమరికలు లేకుండా ఆ రోజే ముంతాజ్ చెప్పేసింది.

ఇక ఆలోచించుకోవల్సింది తనే నిజమే. . తాజ్ ఎపుడూ స్నేహానికి ఎంతో విలువనిస్తుంది. అందులో అతిశయోక్తి ఏమాత్రమూ లేదు. తన కోసమే వచ్చినట్లుగా ఈ ఆఫీసులో టైపిస్ట్‌గా చేరింది ముంతాజ్

ఈ జాబ్‌లో చేరి నెలరోజులే అయినా మంచి నడవడికతో తన నాకట్టుకున్నది. ఎంత ఆలోచించినా ముంతాజ్ చెప్పినదే సబబుగా తోచసాగింది సమీర్‌కు. ముంతాజ్ అభీష్టం ప్రకారమే ఆ పాపను తను కూడా సంరక్షించవచ్చు ఆ పాప బరువు బాధ్యతలను తానే వహించవచ్చు ఏ స్నేహబంధం కోసం ముంతాజ్ యిన్ని అవరోధాల నెదుర్కొని ముందడుగు వేస్తుందో ఆ స్నేహబంధంతోనే . ముంతాజ్ ప్రేమను తాను గెలుచుకోవాలి. ముంతాజ్ చెప్పినట్లుగానే సమాజాన్నెదిరించి ఒక మంచి పని చేస్తున్నామనే తృప్తిని పొందితే యీ జీవితానికెంత సార్థకత ?! నా వలపుల మయూరి; నా హృదయ సామ్రాజ్ఞి; నా ప్రేమకు పట్టమహిషి... మానవతా మూర్తీభవించిన ఆ స్నేహశీలి ముంతాజ్ సాహచర్యంలో నా జీవితం వెన్నెల వెలుగులో ఆనందంగా గడచిపోతుంది . నా యీ నిర్ణయాన్ని... రేపే చెప్పేస్తాను. . తాజ్... సబీనా దగ్గరకు నన్ను తీసుకెళ్ళు... ఆ పాపకు డాడీగా వుండడానికి కూడా అడ్డుచెప్పను. ఆ పాపను మనతోపాటే ఉంచుకుందాం... నీదీ నాదీ ఒకే బాట. ఒకే ధ్యేయంతో యిద్దరం కలసి కులమతాల కతీతంగా పయనం సాగిద్దాం, అని చెప్పేయాలి ఆ మధుర ఘడియలో ముంతాజ్ మోముపై తొణికిసలాడే ఆనందపు చిరునవ్వు ఎంత మధురంగా వుంటుందో ?! ముంతాజ్‌తో తాను ఏమేం చెప్పాలో... ఆ తర్వాత జీవితంలో తాను గడపపోయే ఆనందకరమైన జీవితాన్ని గురించి ఆలోచిస్తూ; కిటికీలోంచి కన్పిస్తున్న పున్నమి జాబిల్లిని వీక్షిస్తూ; ఎపుడు తెల్లారుతుందా ? ఎపుడు ముంతాజ్‌కు తన నిర్ణయాన్ని తెలియజేయాలా అని ఉషోదయం కోసం ఎదురుచూస్తూ వున్నాడు సమీర్ ఆనందపు టంచుల్లోనుంచి అతని హృదయం సుమధుర స్నేహగీతాన్ని ఆలపిస్తూవున్నది. ఈ స్నేహబంధం మధురానుబంధమై నిలిచే ఘడియ కోసం ఎదురు చూస్తూ వున్నాడు సమీర్ ●

ప్రొఫెసర్‌గారు డబ్బిచ్చేరు ... " అంటూ అబద్ధం చెప్పవల్సి వచ్చినందుకు తనని తాను మనసులో నిందించుకుంటూ ... అమ్మకీ, నాన్నకీ, శ్రీనుకీ, చంపాకీ తను ఢిల్లీనించి తెచ్చిన వస్తువులని బైటకు తీసేడు రామం.

"పాస్‌పోర్ట్ ... వీసా ... అన్నీ రెడీ అయ్యేయి నాన్నా! నా ప్రయాణం జూలై పదహారున .. బొంబేనించి. .పానేమ్‌లో టిక్కెట్ బుక్కయింది!" అంటూ అసలు సంగతి చెప్పేడు.

"అంటే సరిగ్గా మరో నెల ఉంటావన్నమాట!" అమ్మ అంది

"ఔనమ్మా ... ఈ మధ్యని మళ్ళా విశాఖపట్నం వెళ్ళి అన్నీ ఏర్పాట్లూ చేసుకోవాలి ... అక్కడో పదిహేను రోజుల పనుంది !"

స్పందన

"ఈ నెల్లాళ్ళన్నా ఇంటిపట్టు ఉండరాదురా బాబూ ? నీ కిష్టమయిన వంటలన్నీ చేసి పెడదా మనుకుంటున్నాను ! డాక్టర్ రంగారావుగారు వాళ్ళమ్మాయిని నీకిస్తామని చెప్పొచ్చేరొరే ! పిల్ల నిజంగా అపరంజి బొమ్మనుకో ! పాతికవేలు కట్నం ... లాంఛనాలు ఇచ్చి బ్రహ్మాండగా పెళ్ళి జరిపిస్తామన్నారు . మాటవరసకోసారి పిల్లను చూసిరా ... "

"నా చదువు పూర్తి అవ్వాలి ... అప్పుడే పెళ్ళి ... !"

"నాకు తెలుసురా నాయనా ! రెండేళ్ళు ఆగుతామన్నారు ! ఇప్పుడు నిశ్చయం చేసుకుంటే పదివేలు ముందుగా ఇస్తామన్నారు ! మన ఆర్థిక ఇబ్బందులు నీకు తెలీవా బాబూ ? నాన్న ఈ ఏడవగానే రిటైరవతారు ... ప్రావిడెంట్ ఫండంతా లోన్లకింద పోతోంది ! ... "

"తెలుసునమ్మా తెలుసు ! నెలకి వందడాలర్లు ఎలాగో ఓలా నేను పంపుతానమ్మా ఒకటి, రెండు నెలల తరవాత ... నా పెళ్ళి గురించి ఎవరికీ మాటిచ్చి డబ్బు తీసుకోకండి ... పెళ్ళి వ్యాపారం కాదు కదమ్మా ?" శ్రీను ఆ మాటలు విని ముఖం చిన్నది చేసుకున్నాడు ... అమ్మ కంటతడి పెట్టుకుంది . నాన్న సిగరెట్ ముట్టించుకు బయటకి వెళ్ళేరు .. చంపా ఒక్కర్తే అన్నకేసి చూసి చిరునవ్వు నవ్వింది — అన్నతో ఏకీభవించింది ఆమె ఒక్కర్తే !

(ఇంకా ఉంది)


శుభ్రమైన తాజా శ్వాస...
ఆరోగ్యం చిందే గట్టి పళ్ళు
కోల్గేట్
డెంటల్ క్రీమ్ ఫలితం
ప్రతిసారి భోజనం చేసిన తర్వాత కోల్గేట్‌తో మీ పళ్ళను తోముకుండి. కోల్గేట్ ప్రపంచమంతటా దంతవైద్యులు సిఫారసు చేసే తీరులో మీకు రక్షణ సమకూరుస్తుంది.
మీ పళ్ళలో మిగిలిపోయే ఆహారపు అణువులలో బాక్టీరియా పెరుగుతుంది. అవి ముందు నోటి దుర్వాసన ఆపైన బాధాకరమైన దంతక్షయాన్ని కలిగిస్తాయి.
అందుకే మరి ఎప్పుడూ భోజనంకాగానే కోల్గేట్‌తో తోముకోవడం సరైన మార్గం. అది మీ శ్వాసను తాజాగా రూపొందించేందుకు, పళ్ళను తెల్లగా మెరిసేలా చేసేందుకు దంతక్షయాన్ని ఎదిరించేందుకు అమోఘమైనదని రుజువయింది.
కోల్గేట్ యొక్క నమ్మకమైన సూత్రీకరణ ఎలా పని చేస్తుందంటే:
మీ పళ్ళలో ఇరుక్కుపోయిన ఆహారపు అణువులలో దుర్వాసన, దంతక్షయాన్ని కలిగించే బాక్టీరియా పెరుగుతుంది.
కోల్గేట్ యొక్క సాటిలేని చర్యగల నురుగు బాగా లోతుకుచేరి హానికరమైన ఆహారపు అణువులను, బాక్టీరియాను తొలగిస్తుంది.
ఫలితం: ఆకర్షణీయమైన తెల్లని పళ్ళు, శ్వాస తాజాగా ఉందన్న నమ్మకం, దంతక్షయంనుండి రక్షణ.
కోల్గేట్‌లోని తాజా పిప్పరమెంట్ లాంటి రుచి మీ మనసుకు నచ్చుతుంది.
నోటి దుర్వాసనను ఆపండి...
కోల్గేట్ డెంటల్ క్రీమ్‌తో
దంతక్షయాన్ని
ఎదుర్కోండి!
Colgate
STOPS BAD BREATH
పరిపూర్ణమైన దంతరక్షణ కోసం
కోల్గేట్ ప్రొగార్డ్ టూత్‌బ్రష్‌లనే వాడండి
మూడింతలు మేలైనవి
1 పళ్ళ ఎనామెల్‌కి రక్షణ
2 పళ్ళ పొరలనుండి రక్షణ
3 చిగుళ్ళకు రక్షణ
DC.G.74 Tl



అర్ధరాత్రి, ఊరంతా నిద్రాదేవి ఒడిలో పవళిస్తున్నవేళ వెంకయ్యకు మాత్రం నిద్ర దూరమైంది. ఆలోచనల్తో నిద్రపట్టడంలేదు. "రోజు గడవడమే కష్టమైపోతూంది. అంతమంది పొట్టలు నిండాలంటే తన సంపాదన ఏమాత్రం చాలడంలేదు. ఎలా? ఏం చెయ్యాలి?" అనుకుంటూ గుడిసెలో వున్న గుడ్డిదీపపు వెలుగులో ఆదమరచి నిద్రిస్తున్న భార్యాపిల్లల వైపు చూశాడు. అతని చూపులు అప్రయత్నంగా పదిహేనేళ్ళు నిండుతున్న పెద్దకూతురు సుందరి మీద నిలిచిపోయాయి.

వెంకయ్య సుందరి కేసి దీక్షగా చూశాడు. పచ్చటి ఛాయ, నొక్కులజుత్తు, పెద్ద పెద్ద కళ్ళు, సన్నటి పెదవులతో తీర్చిదిద్దినట్టుగా వుండే చిన్న నోరు, సుందరి మంచి అందమైన పిల్ల. "ఇంత అందమైంది తన కూతురా!" అనుకుంటే వెంకయ్యకు అప్పుడప్పుడూ ఆశ్చర్యం కలగక మానదు. ఒకప్పుడు తనూ, తన భార్య కూడ మంచి ఛాయలో బాగావుండేవారమని, కాయకష్టం వల్ల తమ శరీరం రంగు లావణ్యం కోల్పోయాయని మర్చిపోయాడు వెంకయ్య. సుందరి తొమ్మిదవ తరగతి చదువుకుంటూంది. తమ వంటివారు చదివి ఎవరి నుద్ధరించాలి అంటాడు వెంకయ్య కాని సుందరి పట్టుదలగా చదువుకుంటూంది.

సుందరినే చూస్తూ ఆలోచిస్తున్న వెంకయ్య బుర్రలో ఓ ఆలోచన తళుక్కున మెరిసింది. అప్రయత్నంగా లేచి కూర్చున్నాడు. అతని పెదాల మీద చిరునవ్వు మెరిసింది. ఇంతకాలం ఆ ఆలోచన కలగనందుకు తన్ను తాను తిట్టుకున్నాడు. తనకు తట్టిన ఆలోచనను అప్పటికప్పుడు భార్యకు చెప్పాలని ఆమెను తట్టి లేపాడు వెంకయ్య.

"ఏటయ్యా! అర్ధరాత్రి!" విసుక్కుంటూ లేచి కూర్చుంది రాములమ్మ.

"రేపట్నుంచి సుందరిని నా వెంట టీ బండితో పాటు పిల్చుకెళ్తాను" ఆ చిరు వెలుగులో భార్య వంక పరీక్షగా చూస్తూ అన్నాడు వెంకయ్య.

"ఏటీ! మన సుందరినా! నీకేమన్నా మతి పోయిందా!" ఆశ్చర్యంగా ప్రశ్నించింది రాములమ్మ.

"నా మతి బాగానేవుందే! మనం బాగు పడాలంటే ఈ పని సెయ్యాక తప్పదు!"

"మన బాగుకి, దాన్ని టీకొట్టుకి పిల్చుకు పోడానికి సంబంధమేటయ్యా! నాకేం తెలవకుండా వుంది" విసుగ్గా అడిగింది రాములమ్మ.

"అదేనే వెర్రిముఖమా! ఈ కాలంలో ఆడకొంగు తగిలితే సాలే మగనాయాళ్లకి! అందుకే మన టీ బండి దగ్గర సుందరి నిలుసుంటే సాలే! మన వ్యాపారం జోరుగా వుంటది! ఇప్పుడు ఎంత కష్టబడ్డా రాని డబ్బు, సుందరి అక్కడి కొచ్చి నిలుసుంటే వస్తుందే! దాని అందం అట్లాంటిది! కాసులు రాల్తాయే! నీకేందెలుసు!" ఊహాలోకంలో తేలిపోతూ అన్నాడు వెంకయ్య.

"ఛీ! ఆడపిల్లను అక్కడ నిలబెడతావా! పెద్దమనిషైన పిల్లను నలుగురి ముందూ నిల్సోబెట్టి టీ అమ్మిత్తావా? అది సదూకుంటావుంది! అదెందుకక్కడికి! నేనొస్తా పద!" కయ్యిమంది రాములమ్మ.

"నువ్వెందుకే మునల్దానివి? నీవైపూ వానైపూ ఎవడు సూత్తాడే? అయినా మనకి సదువెందుకే? అది సదివిన సదువు సాలు గానీ, నావెంటరేపట్నుండి దీసికెళ్తాను! నువ్వే సూస్తావుగా మన వ్యాపారం ఎట్టా వుంటుందో?"

"సాల్లేవయ్యా! నీ కబుర్లూనువ్వూనూ! అంత అందమైన పిల్ల వున్నందుకు సంతోసించాల్సింది బోయి కొట్టుకాడ పెడ్తావా? ఎంత జరక్కపోతే మ్మాత్రం! పదిమందీ నవ్వుతారు తెల్సిందా!"

"నవ్వే పది మందీ బువ్వెడతారే! పిచ్చిదానా! టీబండి దగ్గర సుందరి నిలుసున్నంత మ్మాత్రాన నష్టమేమి లేదులేవే! రేపట్నుంచి సుందరి నా ఎంట వస్తాది! ఇంకేమి జెప్ప మాకు!" విశ్వాసయంతో అన్నాడు వెంకయ్య.

"అదికాదయ్యా! నా మాటిను..." ఇంకా ఏదో చెప్పబోతున్న రాములమ్మను...

"ఛ! నోర్మూయ్!" అంటూ ఆమెను ఓ గుద్దు గుద్దేడు వెంకయ్య.

ఇక నోర్మూయ్యక తప్పలేదు రాములమ్మకు. వెంకయ్యకు కోపం వస్తే వళ్లు హూనం అయిపోతుంది అతడు తల్చుకుంటే యిక ఏవరేం చెప్పినా వినడు. అనుభవపూర్వకంగా తెలిసిన రాములమ్మ వూరుకుండిపోయింది. ఇదేమి తెలియని సుందరి అమాయకంగా నిద్రిస్తూంది.

* * *

తూర్పు తెల్లారింది. సుందరి లేచి ఇంటికి కావాల్సిన నీళ్లు తెచ్చి పోసింది. గుడిసె ముందు వూడ్చి, నీళ్లుజల్లి ముగ్గు పెట్టింది. పుస్తకాలు తీసి చదువుతూ కూర్చుంది. వెంకయ్య అంతకు ముందే లేచి ఎక్కడికో వెళ్లిపోయాడు.

తొమ్మిది గంటలకు తల్లి పిల్లలందరికీ చద్దెన్నాలు పెట్టింది. సుందరి తర్వాతి ఇద్దరు మగపిల్లలు, ఒక ఆడపిల్ల, తిండి తినేసి ఆడుకునేందుకు పోయారు. వాళ్లెవరూ చదువుకోవడంలేదు. సుందరి తల దువ్వుకుని, ముఖాన తిలకం బొట్టు పెట్టుకుని, పుస్తకాలు సర్దుకుంది. ఇంతలో వెంకయ్య ఓ సంచితో లోపలికి వచ్చాడు.

"అయ్యా! నేను స్కూలుకెళ్తున్నాను" అంటూ పోబోయింది సుందరి.

"ఈరోజు నుండీ స్కూలు మానేయి." సంచిలో నుండి ఒక్కొక్క వస్తువే తీస్తూ అన్నాడు వెంకయ్య.

"స్కూలు మానెయ్యాలా! ఎందుకూ?" అర్థం కాక నిలుమండి పోయింది సుందరి.

"మీ అమ్మ సెప్పలేదా! ఒసే రాముడూ! దీనికేమి సెప్పలేదా!" అన్నాడు, అక్కడే ఓ పక్కగా పొయ్యి మంటేస్తున్న రాములమ్మ వంకచూస్తూ. రాములమ్మ మాట్లాడలేదు.

"ఒసే సుందీ! నువ్వు యికనుండి రోజూ టీ బండితోపాటు రావాల! ఇక సదువు అదీ కట్టిపెట్టు! ఇంద ఈ కొత్తసీర కట్టుకో! ఇదిగో పౌడరు డబ్బా! ఇదిగో కాటుకా? త్వరగా లెములు! ఇప్పటికే ఆలీసం అయిపోయింది" అంటూ తను తెచ్చిన వస్తువులన్నీ సుందరికి చూపిస్తూ త్వర పెట్టాడు వెంకయ్య.

సుందరికి "ఇకనుండి రోజూ టీ బండితో పాటు రావాల" అన్న మాటలు తప్ప యింకేమి వినిపించలేదు. ఆమె చేతిలోవున్న పుస్తకాలు అప్రయత్నంగానే జారిపోయాయి. ఆశ్చర్యంగా కళ్లు వెడల్పు చేసుకుని తండ్రి వంకే చూస్తుండి పోయింది.

ఏమీ మాట్లాడక నిల్చున్న కూతురుని చూస్తూ "ఏమిటే అట్లా వుండిపోనావు! త్వరగా తయారవు. ఓసే రాముడూ, దీనికి సీరగట్టు" అన్నాడు వెంకయ్య.

"అమ్మా! నిజంగా వెళ్లాలా అమ్మా! అయ్య చెప్పింది నిజమేనా?" కన్నీళ్లు కారిపోతూంటే తల్లిని పట్టుకుని అడిగింది సుందరి.

"అది సెప్పేదేటి నీకు! అది సెప్తే ఒకటి– నేను సప్తే ఒకటేనా? ఇక ఎక్కువ మాట్లాడక త్వరగా తెములు?" గట్టిగా అరిచాడు వెంకయ్య.

తండ్రి కోపం, తల్లి మౌనం– తను తండ్రితోపాటు వెళక తప్పదని తెలియజేస్తుంటే–

"అమ్మా! నేను చదువుకుంటానమ్మా! నన్ను స్కూలు మాన్పించకమ్మా!" అంటూ బావురుమని తల్లి వడిలో తలదాచుకుంది సుందరి.

"ఎందుకే ఆ ఏడుపు! ఎవరో సచ్చినట్లు ఏడుత్తున్నావు! లెగు! లెగు!" కసురుకున్నాడు వెంకయ్య.

"లెగమ్మా! లెగు! మీ అయ్య సెప్పినట్లు యినుకో!" అంటూ కూతురును బలవంతంగా తన వడి నుంచి లేపింది రాములమ్మ.

"ఇదిగోనే సుందూ! ఈ కొత్త చీర కట్టుకో! ముఖం కడుక్కుని పౌడరెస్కో! కళ్లకు కాటు కెట్టుకో! సాల శుభ్రంగా వుండాలి! తెల్సిందా! లేకుంటే మన టీ బండికేసి ఎవరూ రారు!" సుందరి వైపు చూస్తూ అన్నాడు వెంకయ్య.

తండ్రి అందిస్తున్న కొత్తచీర వైపు పిచ్చిదానిలా చూసింది సుందరి.

"నువ్వు బయటికెళ్లయ్యా! నేను కట్టిస్తానులే!" అంటూ వెంకయ్య చేతిలో నుండి చీరందుకుంది రాములమ్మ.

ఏటవాలు విమానాశ్రయాలు : బాలుని ప్రతిభ!

విమానాశ్రయాలను చదునుగా వుండే ప్రదేశాలలోనే ఎందుకు నిర్మించాలి? ఏటవాలుగా వుండే ప్రదేశాలలో ఎందుకు నిర్మించరాదు? ఇవి పశ్చిమ జర్మనీలో 12 సంవత్సరములు వయసుగల ఒక స్కూలు విద్యార్థికి ఏర్పడిన సందేహాలు. వీటిని నివృత్తి చేసుకొనడానికి వెంటనే ఒక మాదిరి విమానాశ్రయాన్ని నిర్మించి పరిశోధనలను సాగించాడు. ఈ పరిశోధనా ఫలితాలు అందరిని ఆశ్చర్య చకితుల్ని చేశాయి. రన్‌వేలను 10 డిగ్రీలు ఏటవాలులో నిర్మించితే, యింధనాన్ని పొదుపు చేయవచ్చు, చిన్న చిన్న రన్‌వేలు సరిపోతాయి. అంతేగాక, వాటిని పొడిగా వుంచేందుకు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయనవసరం లేదు. ఈ పరిశోధనా ఫలితాలు పైలట్లకు, మ్యూనిచ్ విమానాశ్రయ అధికారులకు ఆమోదయోగ్యంగా వున్నాయి.

బాల బాలికల్లో గుప్తంగా వున్న పతిభను గుర్తించేందుకు పశ్చిమ జర్మనీలో గత 15 సంవత్సరాలుగా "యూత్ రీసెర్చి కాంపిటీషన్స్"ను నిర్వహిస్తున్నారు. లెక్కలు, ఫిజిక్సు, బయాలజీ, స్పేస్ రీసర్చి మొదలగు వానిలో పరిశోధనలను ప్రోత్సహిస్తున్నారు. ఈ సంవత్సరం, యిటీవల జరిగిన పోటీలలో అందర్ని ఆకర్షించిన యీ చిన్నారి ప్రతిభకు చక్కని బహుమతినందజేశారు

రాలిన కుసుమం

"త్వరగా కానీ!" అంటూ బయట కెళ్ళాడు వెంకయ్య.

"కట్టుకోవే తల్లీ! మీ అయ్య తల్చు కుంటే జరిగితీరాల్సిందే! నువ్వు కొట్టుకాడ నిల్చుంటే మంచి బేరాలు వస్తాయంటడు! నాలుగు రోజులు మీ అయ్య మోజు తీరనీ! అనుబవిత్తేగాని ఏటీ తెలియదు! రాత్రి వద్దన్నానని నీపు విమానం మోత మోగించాడు! మీ అయ్య సంగతి తెల్సిందేగదే!" అంటూ కూతురును బతిమాలుతూ ఆమెకు చీర కట్టసాగింది రాములమ్మ.

తన వంటికి చుట్టుకుంటున్న కొత్త చీర పాముకుసంలా అన్పించి వళ్ళంతా ఝల్లు మంది సుందరికి. ఇక తన చదువు అయిపోయింది!. తను కన్న కలలన్నీ కాలిపోయాయి! బాగా చదువుకుని ఉద్యోగం చెయ్యాలనుకుంది! ఉబికివస్తున్న కన్నీటిని ఆపుకోవడానికి విశ్వప్రయత్నం చేస్తూ ముఖం కడుక్కుని పౌడరుడబ్బా అందుకుంది సుందరి. దాని సువాసన గుడిసెంతా అలుముకుంది. ఇంతవరకూ పౌడరు వాడి ఎరుగదు సుందరి. మంచి సువాసనైన పౌడరంటే సుందరికి ఎంతో యిష్టం. కాని వారి ఆర్థిక పరిస్థితినిబట్టి సుందరి తన కోరికలకు స్వస్తి చెప్పేసింది. కాని యిప్పుడు ఈ పౌడరు సుగంధాలు సుందరిని సంతోషంలో ముంచెత్తడంలేదు. కడుపులో తిప్పుతున్నట్టుగా వుంది ఆ వాసన. నిజమే! సంతోషంగా తమ కిష్టమైనది అనుభవించడం వేరు. దుఃఖంలో వున్నప్పుడు ఎంత కోరుకున్నది లభ్యమైనా దానికి విలువా వుండదు, అనుభవించాలనే తపనా వుండదు. దుఃఖంలో వున్న సుందరి మనసులో ఒక్క చదువుకు తప్ప దేనికీ స్థానం లేదు. కాని అదే ఆమెకు దూరమైంది. యాంత్రికంగా తండ్రిచెప్పినట్లుగా ముస్తాబయి గుడిసె బయటికి వచ్చింది సుందరి.

బయటకు వచ్చిన సుందరిని పరీక్షగా చూశాడు వెంకయ్య. కొత్త చీరలో అప్సరసలా వుంది సుందరి. కొద్దిగా ఎర్రబడిన కనులను చూసి ఏంటని అడిగాడు ఆమె పక్కనున్న కళ్ళకు కాటుక వింత అందాన్నిస్తూంది. నుదుట ఎర్రని తిలకం మెరిసి పోతూంది. సుందరి తండ్రివంక చూడటంలేదు! స్కూళ్ళకు వెళుతున్న పిల్లలను చూస్తూ

"అదృష్టవంతులు" అనుకుంటూ నిలుచుంది.

వెంకయ్య లోపలికివెళ్ళి పాలగిన్నె, టీ పొడి డబ్బా, కుంపటి, బొగ్గుల డబ్బా, రెండు చిన్న పాత్రలు, యింకా అవసరమైనవన్నీ టీ బండిలో సర్ది "పద! పద!" అంటూ బయలుదేరాడు. మరబొమ్మలా అతని వెనకే నడిచింది సుందరి

* * *

వెంకయ్య తన టీ బండిని ఆ వూరిలో రద్దీగావుండే ప్రదేశంలో నిలబెడతాడు. బండి నిలబెట్టే ప్రదేశానికి ఎదురుగా ఓ సినిమా హాలు, కుడివైపు సందులో సుందరి చదువుకునే స్కూలు, ఎడమవైపు ఓ దేవాలయం వున్నాయి అది మెయిన్‌రోడ్డుకి, బజారుకు వెళ్ళేదారి. అక్కడే కొద్దిగా ముందువైపుకి ఓ కుళ్ళు కాలువ వుంది. అక్కడే మోరీ దగ్గర ప్రతి బస్సూ ఆగుతూ వుంటుంది. ప్రయాణీకులు,కండక్టర్లు,డ్రైవర్లు వెంకయ్య బండిదగ్గర టీ తాగుతారు. పెద్ద పట్నం కాని ఆ వూరులో అది కొద్దిగా రద్దీగా వుండే ప్రదేశం అని చెప్పుకోవచ్చు.

వెంకయ్య టీ బండి దగ్గర, గుడి దగ్గర అడుక్కునేవాళ్ళు, సినిమా హాలులో పనిచేసే నౌఖర్లు, సినిమాకు వచ్చే కొంత మంది జనం కూడా టీ తాగుతూ వుంటారు. ఎంత కష్టపడ్డా తన బండి దగ్గరకు ఎక్కువ మంది మనుషులు రావడంలేదు. అందుకే సుందరి అక్కడ నిలబడి, సుందరి చేత్తో టీ యిస్తే ఎక్కువమంది టీ బండి దగ్గరకు వస్తారు. తన వ్యాపారం బాగా సాగుతుందని వెంకయ్య ఆలోచన.

వెంకయ్య బండి ఆపి గబ గబా పొయ్యి వెలిగించి టీ తయారు చేశాడు సుందరి బొమ్మలా నిలబడి చూస్తూంది. స్కూలుకు వెళుతున్న కొందరమ్మాయిలు సుందరిని విచిత్రంగా చూశారు. సుందరి కళ్ళు వాలిపోయాయి. వాళ్ళ కళ్ళల్లో తొంగిచూస్తున్న ఆశ్చర్యం, అవహేళన సుందరిని తల వంచుకునేలా చేశాయి. గుడి దగ్గర వుండే అడుక్కునే వాళ్ళు, సినిమాహాలు దగ్గర పనిచేసేవాళ్ళు కూడా సుందరిని వింతగాచూస్తున్నారు. అందరూ తనని పరీక్షగా చూస్తూ వుంటే సిగ్గుతో నిస్సహాయంగా ఒక్క అవయవం కూడా కదపలేని బొమ్మలా నిలుచుండిపోయింది సుందరి. నలుగురైదుగురు టీ బండి దగ్గరకు వచ్చారు.

"ఇదిగో సుందరీ! ఈ టీ వాళ్ళకివ్వు!" అంటూ సుందరి చేతికి టీగ్లాసులందించాడు వెంకయ్య

తల దించుకునే వెంకయ్య చేతి నుండి గ్లాసులందుకుని వచ్చినవారికి అందించింది సుందరి. వచ్చినవాళ్ళు టీ తాగుతున్నారనే కన్నా సుందరి అందాన్ని కళ్ళతోనే తాగేస్తున్నారనడం సమంజసం.

అందులో ఒకాడు "నీ కూతురా!" అన్నాడు వెంకయ్య నుద్దేశించి.


"అవునయ్యా! నా పెద్ద కూతురు!" గర్వంగా అందరివంకా చూస్తూ చెప్పాడు వెంకయ్య.

సుందరి మరింతగా తల దించేసుకుంది. వాళ్ళ చూపుల్తో తన శరీరాన్ని తడిమేస్తూంటే "అలనాడు భూమి బద్దలయి సీతాదేవి భూదేవి ఒడిలోకి వెళ్ళిపోయినట్టు తనూ వెళ గలిగితే బాగుండును" అనుకుంటూ వచ్చే కన్నీటిని బలవంతాన రెప్పల చాటున దాయలేక అవస్థపడుతూంది సుందరి.

టీ తాగడానికి చాలమందే వస్తున్నారు. అందరూ సుందరిని పరీక్షగా చూస్తూనే వున్నారు. సుందరి ముఖంలో ఏ భావంలేదు. తండ్రి అందిస్తున్న టీ గ్లాసులు అందరికీ అందిస్తూంది. ఎవరివంకా చూడటం లేదు. సుందరి చూపుల్లో చూపు కలపాలని ప్రయత్నించినవారు చాల నిరాశపడ్డారు.

ఒంటిగంట వరకు సుందరి రావడం వల్ల రోజుకన్నా ఆ రోజు వెంకయ్య టీ వ్యాపారం జోరుగా సాగిందనే చెప్పాలి. స్కూలు వదలిపెట్టారు. గుంపు గుంపులుగా అమ్మాయిలు యిళ్ళకు వెళుతున్నారు. వాళలో సుందరి క్లాసమ్మాయిలు కూడ వున్నారు. అందరూ సుందరిని వింత జంతువును చూస్తున్నట్లుగా చూసి వెళుతున్నారు. కొంతమంది ముసి ముసిగా నవ్వుకుంటూ గుసగుసలాడుకుంటున్నారు. ఇళ్ళకు వెళుతున్న స్కూల్ మేడమ్స్ కూడ తనని చూసి నవ్వుకోవడం గమనించింది సుందరి. "ఛీ! సిగ్గన్నాలేదు ఈ పిల్లకు! అలా బజారులోనిలబడి టీ అమ్ముకుంటూంది. ఈ అమ్మాయి మా క్లాసమ్మాయే! చూడు! చూడు! ఎలా తయారయిందో! కొత్త చీర! కొత్త బ్లౌజు! అబ్బో!" అంటూ ఓ అమ్మాయి యింకో క్లాసమ్మాయితో అంటూంది. ఇద్దరూ నవ్వుకుంటున్నారు. వాళ్ళు చిన్నగా మాట్లాడుకున్నా ఆ మాటలు సుందరి చెవిన పడ్డాయి.

"తనకు సిగ్గులేదా! తనెంత సిగ్గుపడుతూందో, మనసులో ఎంత బాధపడుతూందో పిల్లకు తెలుసా! తెలీదు! తెలుసుకోలేరు. ఉన్నవాళ్ళు! గొప్పవాళ్ళు! తనలా వాళ్ళు దరిద్రంలో పుట్టలేదు. తనలాంటి తల్లి, తండ్రీ వాళ్ళకు లేరు. తనలాంటి దురదృష్టవంతులు వాళ్ళు కారు! అందుకే వాళ్ళకేమి తెలీదు! తను చెప్పినా నమ్మరు! తనను సిగ్గులేనిదానికింద జమకట్టేశారు! రోజూ అయితే తనూ ఈ పాటికి స్కూలునుండి ఆనందంగా యింటికి తిరిగి వచ్చేది! ఇక తనకా అదృష్టం లేదు!" ఆపుకోలేని కన్నీరు కట్టలు తెంచుకుని ముందుకురికి సుందరి బుగ్గలమీదుగా జారిపోయాయి. తండ్రి చూస్తే తిడతాడని గబగబా కళ్ళు తుడుచుకుంది సుందరి.



రాలిన కుసుమం

"పదవే సుందూ! ఇంటికెళదాం! మళ్ళా వద్దాం" అంటూ టీ బండి తోసుకుంటూ ముందుకు కదిలాడు వెంకయ్య. సుందరి వెంకయ్యను అనుసరించింది.

*   *   *

వెంకయ్యకు చాలా ఆనందంగా వుంది. సుందరి రావడంవల్ల మంచి లాభం వస్తూ వుంది. చాలమంది టీ తాగుతున్నారు. సుందరి మాత్రం మనసులో నిశ్శబ్దంగా ఏడుస్తూంది.

తండ్రి వెంట వెళ్ళక తప్పడం లేదు సుందరికి. అందరి చూపులు భరించక తప్పడంలేదు. టీ బండి దగ్గర నిలుచున్నంత సేపు సుందరి తల ఎత్తదు. ఆమె ముఖంలో నవ్వుండదు. ఆమె ముఖంలో ఎప్పుడూ నిరాశ, నిస్పృహ. ఎప్పుడైనా కనులెత్తి చూసినా ఆ చూపులు ఎప్పుడూ శూన్యంలోకి చూస్తూ వుంటాయి. ఆమె కళ్ళలో ఎప్పుడూ అంతులేని ఆవేదన కన్పిస్తూంటూంది. పదహారేళ్ళ కన్నెపిల్ల కుండాల్సిన సంతోషం, ఉత్సాహం అన్ని తండ్రి వల్ల పోగొట్టుకుంది సుందరి.

ఆ పిల్ల మగవాళ్ళ చూపులకు అర్థం తెలుసుకునే వయసులోనే వుంది. తండ్రి తన వ్యాపారానికి తనని ఓ బొమ్మలా ఉపయోగించుకోవడం మెచ్చలేకపోయింది. కాని ఆ విషయం తండ్రితో చెప్పే ధైర్యం సుందరికి లేదు. తను మాట వినకపోతే తండ్రి కోపంతో తల్లిని బాదేస్తాడు. ఇల్లంతా నరకంగా మారుతుంది. చిన్నప్పటి నుండి తల్లీ, తండ్రీ తిట్టుకోవడం కొట్టుకోవడం చూస్తూనే వుంది సుందరి. చూసి చూసి ఓ విధమైన అసహ్యాన్ని కూడ పెంచుకుంది. ఇంటి పరిస్థితులు మర్చిపోవడానికి చదువొక వ్యాపకం కింద పెట్టుకుంది. బాగా చదువుకుని ఉద్యోగం చెయ్యాలి. చక్కగా అందరిలా సంతోషంగా, ప్రశాంతంగా జీవించాలని సుందరి నిశ్చయించుకుంది. కాని వెంకయ్య ఆమె ఆశలు ఒక్కసారే కూల్చేశాడు. ఇప్పుడు సుందరి రావంటే భార్యను వప్పించమని బాదేస్తాడు. తన వల్ల తల్లి దెబ్బలు తినడం సుందరికి యిష్టంలేదు. అందుకే తండ్రి వెంట గంగిగోవులా వెళుతూంది. ఆమె పరిస్థితి గురించి వివరాలోచిస్తారు. సుందరి యిష్టంగా ఆ పని చేస్తూందని సుందరి ముసలమ్మాయిలు, మేడవన్స నవ్వుతున్నారు. మాటలు విసురుతున్నారు. రోడ్డు మీదే కుర్రకారు ఈలలు వేస్తున్నారు. కన్నుకొడుతున్నారు. ఇవన్నీ భరిస్తూ సుందరి ఎంత నరకయాతనకు బలవుతూందో ఎవ్వరికీ అక్కర్లేకపోయింది. లోకం గురించి పట్టించుకోకూడదు అంటాడు వెంకయ్య. కాని సున్నితమైన మనసు గల సుందరి లాంటి వ్యక్తులు బాధపడకుండా ఎలా వుండగలరు!?

ఆరోజు టీ పొడి అయిపోవడంతో సుందరిని బండిదగ్గరవుంచి మెయిన్‌రోడ్డులో వుండే షాపుకేసి వెళ్ళాడు వెంకయ్య. ఈ అవకాశం కోసమే చూస్తున్న కిళ్ళీషాప కిష్టయ్య టీ కావాలంటూ టీబండి దగ్గరకు వచ్చాడు.

ఉన్న కాస్త డికాషన్‌తో టీ కలిపి యిచ్చింది సుందరి.

"టీ చాల బాగుంది సుందరీ! నీలానే వుంది" అన్నాడు కిష్టయ్య.

సుందరి తల ఎత్తలేదు. కిష్టయ్య మాటలు విన్పించుకోలేదు.

"సుందరీ! నువ్వు చాల బాగుంటావ్! అచ్చు సినిమాస్టార్‌లా వుంటావు! తెలుసా!" వెకిలిగా నవ్వాడు కిష్టయ్య.

కిష్టయ్య ధోరణి శృతిమించుతూందని, ఊరుకుంటే లాభంలేదని తలెత్తి కోపంగా చూసింది సుందరి.


"అబ్బ! నీ కళ్ళు ఎంత అందంగా వున్నాయో తెలుసా?" అన్నాడు కిష్టయ్య సుందరి కళ్ళల్లోకి చూస్తూ.


"ఛీ! నోర్ముయ్!" ఛీదరించుకుంది సుందరి.

"ఏమిటే! ఎంత పొగరే! నన్నే ఛీ అంటావా! మహా అందగత్తెనని మిడిసిపడుతున్నావ్! నీ సంగతి, నీ అయ్య సంగతి ఎవరికీ తెలీదే! పగలీ వ్యాపారం, రాత్రి ఆ వ్యాపారం! మహా జోరుగా వుందే నీ వ్యవహారం! ఎవరికీ తెలీదనుకుంటున్నావ్ గాబోలు! మహాస్టయిల్ జేస్తున్నావు" గట్టిగా అన్నాడు కిష్టయ్య.

"ఏమన్నావ్! నీకు సిగ్గుందా! మా అయ్య లేకుండా చూసి వాగుతున్నావా! నిన్ను..." కసిగా పళ్ళు కొరికింది సుందరి. అతని మాటలకు సుందరికి అంతులేని కోపం వచ్చింది.







అధిక దిగుబడి ప్రతి పైరునుండి ప్రతి సారి పొందాలంటె మీ భూమిలో సారం అధికంగా ఉన్నప్పుడు మాత్రమే సాధ్యమవుతుంది.

మీ భూసారం అధిక స్థాయిలో ఉండేందుకు ఈ క్రింది పద్ధతులు అవలంభించండి.

1. సిఫార్సు ప్రకారం నత్రజని, భాస్వరం, పొటాసియంలను విజయ్ ఎరువుల ద్వారా అందించండి.

మోతాదు (ఎకరాకు కిలోలలో)

పైరు	దుక్కిలో విజయ్ 24-24-0	పైరుపై విజయ్ యూరియా
అధిక దిగుబడి వరి	100	50
దేశవాళీ వరి	50	25
హైబ్రిడ్ రకాలు		
జొన్న, రాగి, సజ్జ — నీటిసాగు	75	50
జొన్న, రాగి, సజ్జ — వర్షాధారం	50	25

మా పిల్లలకు అవసరం
పుష్టికరమైన ఆహారం
మా పైర్లకు అవసరం
విజయ్




నాణ్యమైన, నమ్మకమైన విజయ్ ఎరువులను తయారుచేయువారు
మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్

2. అధిక దిగుబడులకు విజయ్ ఎరువులను సరిఅయిన సమయానికి సరిఅయిన పద్ధతిలో వేయండి.
3. పసువుల పెంట, పెత్త వేదారాలను బద్రపరచిపొలంలో కలియ దున్నండి..

ఇంకా వివరాలు కావలిస్తే ఈ క్రింది చిరునామా నుండి పుస్తకాలు తెప్పించుకొని తెలుసుకోండి.

ఏరియా మేనేజర్
మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్
44. శాంతినగర్.
హైదరాబాదు-500 028





AFL-2283

రాలిన కుసుమం

"ఏంచేస్తావే! నీ సంగతి ఎవరికి తెలీదని. వ్యాపారం పేరుతో మీ అయ్య యిక్కడెందుకు నిలబెట్టాడో తెలీదనుకోకు! అదిగో ఆ సినిమాహాలు వోనరు మంచి రసికుడే! నీకు తెలీకుండా వుందా! ఆడిని బట్టాలని, అయ్యా కూతురు యిద్దరూ ప్లానేశారు! బాగా డబ్బుంది గదా! మాలాంటోళ్ళు నీకు పనికి రారే! కానీ సుందరీ! పట్టాలనుంటే మాలాంటోళ్లనే పట్టుకో! పర్మెనెంటుగా వుంచుకుంటారు! ఆడిలాంటోళ్లను పట్టావా! ఆ మూల కూచుందే ఆ పిచ్చిది, దానిగతే నీకూ పడుతుంది! మిడిసిపడమాకు! మహా అందగత్తెననుకుంటున్నావ్! కాళ్లకాడ కొచ్చినోడిని పొమ్మంటున్నావ్! నువ్వేమవుతావో నే చూడకపోను! హు!" అంటూ టీ గ్లాసు దబ్బున చప్పుడు చేస్తూ పెట్టి, అందులోనే డబ్బులు పడేసి పోయాడు కిష్టయ్య విసవిసా నడుచుకుంటూ.

"ఆ పిచ్చిదానిగతే నీకూ పడుతుంది! ఆ పిచ్చిదాని గతే నీకూ పడుతుంది!" కిష్టయ్య అన్న మాటల్లోకెల్లా ఆ ఒక్కమాటే వేయి గొంతుకలతో విన్పిస్తున్నట్టుగా వినిపించి, కళ్లు తిరుగుతున్నట్లయి, తూలిపడబోయి టీ బండిని పట్టుకొని ఆగింది సుందరి

"ఆ సినిమా హాలు వోనరు మంచి రసికుడే! ఆడిని పట్టాలనే ప్లానేశారు" కిష్టయ్య గొంతు యింకా విన్పిస్తూన్నట్టుగానే వుంది సుందరికి.

టీ ప్యాకెట్టు తెచ్చిన వెంకయ్య "ఎవరేనా వచ్చారా?" అని అడిగాడు సుందరిని. సుందరికి తండ్రి అడిగింది విన్పించలేదు. ఆమెకేమీ విన్పించడంలేదు, ఒక్క కిష్టయ్య కంఠం తప్ప! ఆమె కేమీ కన్పించడంలేదు ఒక్క పిచ్చిది తప్ప.

సినిమాహాలు బయట ఓ మూల కూచున్న పిచ్చిదాన్నే చూస్తూంది సుందరి. ఆ పిచ్చిదాని గురించి సుందరికి తెలిసిన కథ— ఆ పిచ్చిది ఒకప్పుడు సినిమా హాలులో పని చేసే పనివాడి కూతురు. తండ్రికి జబ్బు చేస్తే డబ్బు అడగడానికి వోనరు దగ్గరకు వెళ్తే, ఆడదంటే వళ్లు మరచే ఆ వోనరు ఆ అమ్మాయిని పాడుచేశాడని, షాక్ వల్ల ఆ అమ్మాయి పిచ్చిదైపోయిందని, యిది చూసిన ఆమె తండ్రి చనిపోయాడని దిక్కు

ధర్మపథం

క్షమాభిక్ష

— బులుసు వేంకటరమణయ్య

దుష్టులను నిగ్రహించి శిష్టులను రక్షించుటకున్నూ, భూభారాన్ని తగ్గించుటకున్నూ భగవంతుడు కృష్ణుడుగా అవతరించిన సంగతి అందరికీ తెలుసును. శ్రీకృష్ణుడు పసిబాలుడుగా ఉన్నప్పుడే పూతనను చంపినాడనీ, బాల్యంలోనే పెక్కుమంది రాక్షసులను హతమార్చెననీ గ్రంథాల వల్ల తెలుస్తున్నది. యమునా జలాన్ని విషపూరితం చేసి, ఆ జలాన్ని పానం చేసే ప్రాణులు మరణించేటట్లు చేస్తున్న కాళియుణ్ణి చంపక— ఆ స్థలం విడిచిపొమ్మని చెప్పడం వింతగా తోచవచ్చు. ఆ సర్పం తన్ను చాలా బాధించింది కూడాను కాళియునిపట్ల మాత్రం అంత దయ ఎందుకుండాలి? ఈ సందేహం కొందరికయినా కలుగకపోదు. దీనికి సమాధానం లేకపోలేదు.

శ్రీకృష్ణుడు కాళియుణ్ణి మర్దించి కంఠగత ప్రాణుని చేసినప్పుడు— అతణ్ణి రక్షించాలని కాళియుని భార్యలు ప్రార్థించారు. తప్పులు క్షమింపగోరారు. అంతే కాకుండా కాళియుడు కూడా భగవానుని స్తుతించి తనకు ప్రాణభిక్ష కోరాడు. అతడు యుక్తి యుక్తంగా — చమత్కారంగా మాటలాడి శ్రీకృష్ణునికి సంతృప్తి కలిగించాడు. ఆ మాట లివి—

"దేవ దేవా! సృష్టి స్థితి లయాలకు నీవే కారణం. నీవు సర్పజాతిని సృజించావు. ఆ జాతికి దుష్ట స్వభావం కలిగించినదీ, విషం ఏర్పరచినదీ నీవే కదా! నీవు నన్నా సర్పజాతిలో పుట్టించావు. జాతి స్వభావాన్ని బట్టి ఆ దుష్టత్వం నాకు కలిగింది. పాములు ఎలా నడుచుకోవలెనో నీవు చేసిన నిర్ణయాన్ని బట్టి అనుసరించే నేను నడుచుకొన్నాను. ఇందులో నా తప్పు ఏమున్నదో నీవే ఆలోచించు. నన్ను అజ్ఞునిగా సృజించావు. దానికి తగినట్లుగానే ప్రవర్తించాను. నా తప్పునకు తగిన శాస్తి చేశావు. నన్ను చావ గొట్టావు. ఈ శిక్ష చాలును. ఇతరుల వల్ల వరం పొందడం కంటె నీ వల్ల దండన పొందడమే ఎంతో మేలు. నేను నీ దండన పొంది ధన్యుడనైనాను. నన్ను ప్రాణాలతో విడిచిపెడితే- నీ ఆజ్ఞ ప్రకారం నడుచుకుంటాను."

ఈ మాటలు శ్రీకృష్ణునికి సంతృప్తిని కలిగించాయి. అందువల్ల అతడు కాళియుని చంపక— ఆ చోటు విడిచి సముద్రంలోకి పొమ్మన్నాడు. తన పాద చిహ్నాలు పడగపై ఉన్నందున— వానిని చూచి గరుడుడు హింసించడని కూడా అభయం ఇచ్చాడు.

భగవానుని విరోధించిన దైత్య దానవులు క్షమాభిక్ష కోరక ప్రాణం పోయే వరకూ వైరం సాధించినందున నశించిపోయ్యారు. క్షమాభిక్ష కోరడం వారి స్వభావానికే విరుద్ధం.

వరూ లేకపోవడం వల్ల ఆమెను ఎవరూ ఆదుకోలేదని, ఆ పిల్ల ఆ పిచ్చిలో నగ్నంగా బట్టలు విప్పుకుని తిరుగుతూంటుందని, ఎవరైనా గుడ్డలు యిచ్చినా, అవి ఎలా కట్టుకోవాలోకూడా తెలియనటువంటి పిచ్చిలో ఆ బట్టలు ముఖంమీద వేసుకుని ఏడుస్తూ కూచుంటుందని అనుకోవడం విన్నది సుందరి. ఈ కథలో నిజమెంతో సుందరికి తెలీదు. అందరూ ఆ పిచ్చిదాని గురించి అలాగే చెప్తారు. అదే సుందరికీ తెలుసు. ఆ పిచ్చిది నగ్నంగా తిరగడం స్కూలుకు వెళ్తూ చూసేది. ఒకటి రెండుసార్లు సినిమాహాలు వైపు వేలెత్తి చూపుతూ ఏడుస్తూ, నవ్వుతూ,గొణుక్కుంటూ వుండడం సుందరి చూసింది. అపిచ్చిదానివైపు జాలిగా చూసేది. అప్రయత్నంగానే ఆమె కళ్ళల్లో నీరు తిరిగేది. పాపం! అనుకునేది. కిష్టయ్య మాటలు సుందరిమీద బాగా పనిచేశాయి. ఆమె మన సంతా పిచ్చిదే నిండిపోయింది.

"తనుకూడ అలా అయిపోతుందా! తండ్రి తనను కిష్టయ్య చెప్పిన కారణానికే ఇక్కడ నిలబెడుతున్నాడా! తన తండ్రి అంత చెడ్డ వాడా! తనను గురించి అందరూ ఇలా అనుకుంటున్నారా! తనసలు ఎవరింటికీ వెళ్లడం లేదు, ఎవరితో మాట్లాడడం లేదు. తకెలా తెలుస్తుంది, ఎవరేమనుకుంటున్నారో! అందరి నవ్వులకూ అర్థం యిదా! నిజమా! భగవాన్! తను కూడ ఆ పిచ్చిదానిలా నగ్నంగా వీధులవెంట తిరుగుతుందా! కిష్టయ్య అన్నట్లుగా తను కూడా అలా అయిపోతుందా! కిష్టయ్య చెప్పినట్లుగా తండ్రి మనసులో కూడ అదే వుద్దేశ్యం వుందా!" అనుకుంటూ వణకిపోయింది సుందరి. ఆ చిన్నారి లేత హృదయం కిష్టయ్య మాటలతో బాగా దెబ్బ తినింది. కళ్ళు మూసినా, తెరచినా పిచ్చిదాని రూపు సుందరిని కలవర పెట్టసాగింది.

* * *

ఆ రాత్రి సుందరికి నిద్ర కరువైంది. "తండ్రి మనసులో ఏముందో? కిష్టయ్య చెప్పింది నిజమేనేమో! తనకా ఆలోచనేరాలేదు. ఆ వోనరు ఈపాటికి తననుచూసేవుంటాడు. అమ్మయ్యో! డబ్బు కోసమేగదా తండ్రి తనను రమ్మంటున్నాడు! ఆ వోనరు డబ్బున్నవాడు గదా! ఎక్కువ డబ్బిస్తానంటే తన తండ్రి అతడికి తనను అప్పజెప్తాడేమో! అప్పుడు తను కూడా ఆ పిచ్చిదానిలా అయిపోతుందా! రేపట్నుంచి వెళ్లడం మానేస్తే! అయ్యో వూరుకుంటాడా! కిష్టయ్య ఎంతఅసహ్యంగా మాట్లాడాడు. తమను గురించి. అందరూ అలా అనుకుంటున్నారని తల్లిదండ్రులకు తెలిసే వుంటుంది. తెలిసే వూరుకున్నారేమో! కడుపు నిండుతావుందని లోకం గురించి మర్చిపోయారా! లోకులు కాకులని తెలీదా! ఏమైనా సరే! రేపటి నుంచి వెళ్లను" అని నిశ్చయించుకుంది సుందరి.

* * *

మర్నాడు ప్రొద్దుపోటే వంట్లో బాగాలేదని పడుకున్న సుందరి వళ్ళు పట్టి చూస్తూ "జ్వరం లేదు! లెగు! లెగు! త్వరగా తయారవ్వు" అన్నాడు వెంకయ్య.

తనకు బాగాలేదన్నా రమ్మంటున్న తండ్రినే చూస్తూ "కిష్టయ్య మాటలు నిజమే కాబోలు! ఏమైనాసరే! వెళ్ళకూడదు" అనుకుంది సుందరి.

"లెగవే సుందూ! ఇంకా పడుకున్నావేంటి?" విసుక్కున్నాడు వెంకయ్య.

"రాలేనయ్యా!" అంది సుందరి.

"రాలేవా! ఏం తీపరమొచ్చిందే! ఒసే రాముడూ! దీని సంగతి జూడు! వళ్ళు

వెచ్చగా లేదు! వేషాలేస్తోంది! రాలేదట! రాలేదు!'' కోపంగా అరిచాడు వెంకయ్య.

రాములమ్మ సుందరి దగ్గరకు వచ్చి ఆమె వంటిమీద చెయ్యేసి చూస్తూ "వళ్ళు వెచ్చగా లేదుగదే! త్వరగా పదవే!'' అంది కడుపు నిండుతా వుంటే వెంకయ్య వెంట సుందరి వెళ్ళడం తప్పలేదనుకుంది. లోకం ఏమనుకుంటే నేం! వెంకయ్య అన్నట్టు 'నవ్వే లోకులు బువ్వెట్టరుగా' అనుకుంది. కూతురును వెళ్ళమంటూ త్వర పెట్టింది.

సుందరి కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. "కిష్టయ్య అన్నట్టుగా వీళకు ఆ వుద్దేశ్యం వుండే వుంటుంది. అడిగేస్తే! అందరూ తమను గురించి అనుకుంటున్న మాటలు చెప్పేస్తే! అమ్మయ్యో! తండ్రి కోపంతో కొడ్తాడేమో! నీ కెవరు చెప్పారంటాడు! చిన్నప్పుడే ఇలాంటి మాటలు మాట్లాడ తావా అని తల్లి తిడుతుంది!'' అనుకుంటూ అసలే భయస్తురాలైన సుందరి ఏమీ చెప్ప లేక మౌనంగా తండ్రి వెంట వెళ్ళింది.

* * *

సుందరి పరిస్థితి అధ్వాన్నంగా వుంది. ఆ సినిమాహాలు వోనరు సినిమాహాలు పోర్టికో వైపున్న గదిలో వుంటాడని వినికిడి. ఎక్కువగా సినిమాహాలులోనే కాలక్షేపం చేస్తాడని సుందరి వినింది. ఆ గదికి అన్నీ అద్దాల కిటికీలు అన్నిటికీ కర్టెన్స్ వేసివున్నాయి.

"ఆ కర్టెన్స్ చాటు నుండి తనను చూస్తున్నాడేమో! అతడు రోజూ తనని గమనిస్తూ వుండి వుంటాడు. ఈ రోజు కూడా చూస్తూ వుండి వుంటాడు.'' అనుకుంటున్న సుందరి చేతులు వణికిపోతున్నాయి. అందరికీ అతికష్టంగా టీఅందిస్తూ వుంది. కిష్టయ్య మాటలతో మొదలైన అనుమానం పెనుభూతంలా అయి సుందరిని బెదరగొడుతూంది.

అప్పటికే ఒక గాజుగ్లాసు పగిలిపోయింది రకరకాలుగా వూహించుకుంటున్న సుందరి పిచ్చిదానిలా అయిపోతూంది. వెంకయ్య ఇదేమి గమనించడం లేదు. అతడు టీ చెయ్యడం, సుందరి అందివ్వడం, డబ్బులు వసూలు చేసుకోవడంలో వున్నాడు. సుందరి చూపులు అద్దాల కిటికీల మీదే వున్నాయి "అవిగో కర్టెన్స్ కదులుతున్నాయి. అతనే అయివుంటాడు. కనిపించ కూడదు'' అనుకుంటూ బండి చాటుకి అటూ, ఇటూ తడ బాటుగా నడిచింది సుందరి.

"ఏమిటే! ఆ తిరుగుడు? ఇలా నిలుచో!'' కసురుకున్నాడు వెంకయ్య.

* * *


సుందరికి తిండి సయించడంలేదు రాత్రి పూట నిద్ర పట్టడంలేదు. ఎవరితో చెప్పుకుంటుంది. చిన్నప్పటి నుండి ఎక్కువగా మౌనంగా గడిపే సుందరి తన బాధ ఎవరితోనూ చెప్పుకోలేకపోయింది.

చదువుకుంటానని మళ్ళీ ఓసారి అడిగిన సుందరిని తల్లీ తండ్రీ యిద్దరూ తిట్టారు. ఇక ఆ ఆశ పూర్తిగా వదులుకుంది. చూచాయిగా లోకం అనుకునే మాటలు చెప్పా లనుకుంది. కాని "నవ్వేలోకులు బువ్వెట్టరు" అంటూ ఎప్పుడూ అనే తండ్రికి ఎలా చెబుతుంది? అతడి మనసులో ఉద్దేశ్యం చెప్తాడని నమ్మకం లేదు సుందరికి. చదువు మాన్పించి తనతోపాటు పిల్చుకెల్తున్నాడు గాబట్టి, యింకేం చెయ్యడానికైనా తండ్రి వెనుదీయడని నమ్మేసింది సుందరి. తన అందం మీద తనకే ఓ విధమైన అసహ్యం వేస్తోంది! తనను పుట్టించిన భగవంతుడిని తిట్టుకోనిరోజు వుండడం లేదు.

సుందరి చిక్కిపోతూంది. తల్లి తండ్రి ఆమె మానసిక వేదన గమనించలేదు. గమనించేంత సున్నితత్వం కూడ వాళ్ళలో లేదు. దరిద్రం తీరిపోతా వుంది. సుందరి వెళ్ళిన దగ్గర నుండి హాయిగా వ్యాపారం సాగుతూంది. కడుపు నిండుగా వుంది. కాని సుందరి మనసు అతి సున్నితమని, ఆమె మనసులో నరకయాతన అనుభవిస్తోందని గ్రహించలేదు.

కిష్టయ్య వెకిలినవ్వులు, స్కూలుకు వెళ్తూ అమ్మాయిలు గుసగుసగా చెప్పుకునే కబుర్లు, నవ్వే మేడవ్స్, కన్నుకొడుతూ వెళ్ళే కుర్రకారు సుందరి ఎంత పట్టించు కోకూడదన్నా ఆమెను నిలవనీయడం లేదు. ఇంకా సినిమాహాలు ముందు తిరిగే పిచ్చిది, ఆ హాలు వోనరు తనను చూస్తున్నాడేమో! అనే సందేహం సుందరిని పిచ్చిదాన్ని చేస్తున్నాయి.

పగలు, రాత్రి ఆలోచిస్తోంది సుందరి. 'దీనికో పరిష్కార మార్గం చూడాలి! ఎలా? ఏంచెయ్యాలి?'' ఎటూ తిరిగి ఆమె ఆలోచనలు ఆ పిచ్చిదాని మీదే నిలుస్తున్నాయి. "తనూ అలా అయిపోతుందా! అలా కావడానికి వీల్లేదు. అలా పిచ్చిదై తిరిగే కన్నా చచ్చిపోవడం మేలు. అవును! చచ్చిపోవాలి. ఈ బాధలకు, భయాలకు దూరంగా ప్రశాంతంగా వుండే లోకాలకు వెళ్ళిపోవాలి! చచ్చిపోవాలి. అప్పుడు తనను ఎవరూ ఏమీ చెయ్యలేరు. తనను చూసి ఎవ్వరూ నవ్వరు!



డాక్టరు సలహాలు

బి. వి. ఎస్. — మాలికిపురం

నా వయస్సు 20 సంవత్సరములు. 6, 7 నెలల నుండి చెవులలో ఏదో ధ్వని క్రింద ఉండటం, అప్పుడప్పుడూ తలనెప్పిగా ఉండటం, తలతిరగటం, మాట వినపడకుండా ఉండటం జరుగుతోంది. డాక్టర్లకి చూపిస్తే చెవిలో వేయటానికి మందులు ఇచ్చారు. అవి వాడినా ఏమీ ప్రయోజనం కనిపించలేదు. దీనికి ఏమి చెయ్యాలి?

చెవులలో శబ్దానికి కంపించే "ఆడిటరీఆసికల్స్" అనే మూడు చిన్న ఎముకలు ఉంటాయి. ఈ ఎముకలను కంపింప చేయటానికి సన్నని కండరాలు ఉంటాయి. వీటిలో కొన్ని తేడాలేర్పడినప్పుడు లేక లోచెవులలో కొన్ని రోగాలేర్పడినప్పుడు పై లక్షణాలేర్పడే అవకాశం ఉన్నది. ఈ లక్షణాలు చెవులలో డ్రాప్స్ వాడినందువల్ల నయంకావు. నిపుణులైన ఇ.ఎన్.టి. వైద్యులకి చూపించండి.

ఒ. ఎస్ — విశాఖపట్నం

మావారు ఈమధ్యనే 'వాసెక్టమీ' ఆపరేషన్ చేయించుకున్నారు. బరువులు మోస్తే ఏమైనా ప్రమాదమేమోనని నాకు భయంగా ఉన్నది. వారు సైకిలు త్రొక్కవచ్చునా?

వాసెక్టమీ ఆపరేషన్ చేయించుకున్నవారు ఏపని చేసినా ప్రమాదమేమీ ఉండదు. ఆపరేషన్ చేసిన నెల, రెండునెలలపాటు సైకిల్ త్రొక్కటం అంటే ఆపరేషన్ చేసిన భాగానికి రాపిడి, ఒత్తిడి కలిగించే ఎక్సర్‌సైజు వంటివి చేయటం మానాలి. రెండు నెలల తర్వాత ఏవిధమైన పనులుకూడా భయములేకుండా చేయవచ్చును.

పి. హెచ్ — ఉలవపాడు

మా అబ్బాయి వయస్సు 10సం.లు. 1సంవత్సరము క్రితం చెవిలో బలపము ముక్క వేసుకున్నాడు. మా వూరి గవర్నమెంటు హాస్పిటల్‌లో బలపము తీసివేసారు. అప్పటినుంచి చెవిలోనుంచి చీము కారటము మొదలయినది. చెవిలో మందులు వాడినాము. రెండు చెవుల నుండి చీము వస్తున్నది. చాలా దుర్వాసన వస్తున్నది. ఒకటికి రెండుసార్లు పిలిస్తేగాని పలకడు.

చెవులలోని మధ్య భాగము అయిన మిడిల్ ఇయర్‌లో సూక్ష్మక్రిములు చేరటం వల్ల ఈ చీము ఏర్పడుతుంది. చాలా రోజులుగా చీము వస్తూవుంటే దానికి 'క్రానిక్ సప్యురేటివ్ ఆటైటిస్ మీడియా' అనివైద్యులువ్యవహరిస్తారు.

దీనిని నిర్లక్ష్యం చేస్తే చెవు వెనక భాగంలోని "మస్టాయిడ్" ఎముకకి ఈ చీము విస్తరించే అవకాశం ఉన్నది.

చీముని తీసి 'కల్చర్ అండ్ సెన్సిటివిటి' పరీక్ష చేయించి ఆ రిపోర్టులో తెల్పబడిన మందులను చెవులలోను, ఇంజక్షన్ల రూపంలో శరీరానికి వాడవలసి ఉంటుంది.

యస్. ఆర్ — హిందూపురము

నా వయస్సు 40 సం.లు. 20 సంవత్సరముల క్రితం మొదట ఒకే ఒక పుండు లేచి రెండువారాలలో దానికదే మానిపోయినది. తర్వాత ఒళ్లంతా కురుపులతోనూ, తెల్లని చీముతోనూ, దురదలతోనూ, అదే కురుపు లేచినది. పెన్సిలిన్, వెజిసిల్ టాబ్లెట్లు సల్ఫాడయజిన్ వాడితే తగ్గింది. మరలా యథా ప్రకారం వచ్చింది.

మీరు నెత్తురు పరీక్ష చేయించుకోవటం అవసరం. రక్త పరీక్ష ఫలితాన్నను సరించి ఇంజక్షన్లు క్రమంగా వాడవలసి ఉంటుంది. వి.డి.ఆర్.ఎల్. అనే [ఖాన్‌గాని వాసర్ మాన్‌గాని] పై పరీక్షవల్ల మాత్రమే రోగ నిర్ధారణ అవుతుంది. పై పరీక్ష నెగటివ్ అని తేలితే ఆ చీముని పరీక్షించవలసి ఉంటుంది.

యస్. ఎల్ — ఏలూరు

మా అబ్బాయి వయస్సు ౨౬ సం.లు. ఉద్యోగరీత్యా విశాఖపట్నంవెళ్లి ఒకటిన్నర సం.లు అయినది. వెళ్లినప్పటినుండి యూరిన్ పసుపుగానూ, కళ్లు ఎర్రగా ఉంటున్నాయి. హోటల్ భోజనం వల్ల అలా ఉంటుందనుకున్నాడట. నుసదగ్గు కూడా మొదలయినది. డాక్టర్‌కి చూపిస్తే రక్త పరీక్ష చేసి 'ఇస్నోఫీలియా, 21శాతం ఉన్నదని, అలర్జీ వల కళ్లు ఎర్రబడ్డాయని 'హెట్రజాన్' మాత్రలు రోజుకి 3చొప్పున 10రోజులకి ఇచ్చారు. నీరసంగా ఉన్నాడని 'హాటల్ బరీస్ కాంపౌండ్' ఇస్తున్నారు. అసలు ఇస్నోఫీలియా అంటే ఏమిటి? అందరికీ ఉంటుందా? ఇంకా ఈ వ్యాధి ముదిరే అవకాశం ఉన్నదా?

"ఇస్నోఫీలియా అనేది నెత్తుటులో ఉన్న తెల్ల కణాలలోని ఒక విభాగం అయిన "ఈయోసినోఫిల్స్ అధికం అవటమే! ఈయోసినోఫిల్స్ అధికం కావటానికి ఏదైనా కారణం అంటూ ఉండాలి. శరీరానికి పడనిగాలి, దుమ్ము వల్లగాని, కడుపులో చేరే పురుగులవల్లగానీ, మరి కొన్ని ఇతర కారణాల వల్లగాని ఈ ఈయోసినోఫిల్స్ సంఖ్య అధికం అవుతుంది. ఈ వ్యాధి ముదరటం అంటూ ఏమీ లేదు. మూల కారణానికి చికిత్స చేయకపోతే వీటి సంఖ్య మరి కొంత పెరిగే అవకాశం ఉన్నది.

యు. డి — కొండవరం

నాకు 20 సం.లు. రాత్రులందు నడుస్తున్నప్పుడు తూలుతూ నడుస్తాను. రాత్రులలో సైకిలు తొక్కలేను. హెడ్‌లైట్ గాపేస్తూ ఉంటాను. మూసకుండా ఉండాలని ప్రయత్నించినా ప్రయోజనం కన్పించలేదు. అందరూ రేచీకటి అంటున్నారు.

మీరు నిపుణులైన నేత్ర వైద్యుల వద్ద కళ్లు పరీక్ష చేయించుకోవలసి ఉంది. ఒక విటమిన్ ఎ లోపం వల్ల మాత్రమేగాక మరి కొన్ని నేత్ర రోగాల వల్ల రేచీకటి —నైట్ బ్లయిండ్‌నెస్— ఏర్పడుతుంది. ఉదాహరణకి రెటినైటిస్ పిగ్‌మెన్ టోసా చికిత్స పరీక్షానంతరం తీర్మానించవలసి ఉంటుంది.

—డా॥ కె. వెంకటేశ్వరరావు

త్వరగా చచ్చిపోవాలి! చాల త్వరగా చచ్చిపోవాలి" లోకమెరుగని పదహారేళ్ళ చిన్నారి సుందరికి తన సమస్యకు అంతకన్నా మలభమైన మార్గం తోచలేదు.

కిష్టయ్య మాటలతో అసలే పిరికిదైన సుందరి మరింత పిరికిదై పోయింది. ఆమె భయం ఆమెను పిచ్చి పిచ్చి చేసింది. ఆ భయం ఆ చిన్నారి కన్నె హృదయాన్ని తునాతునకలు చేసింది. అందరి నవ్వులు, మాటలు ఆమె సున్నితమైన మనసును ముక్కలు చేశాయి. ఆమె గురించి సానుభూతితో ఒక్కరన్నా ఆలోచించలేదు.

నాలుగోరోజు సుందరి శవం పాడుపడ్డ బావిలో దొరికింది. రాములమ్మ, వెంకయ్య సుందరి శవం చూడగానే గొల్లుమన్నారు. సుందరి పెళ్లి కోసం జాగ్రత్తగా దాస్తున్న డబ్బును సుందరి శవం మీద చల్లి గోడు గోడున ఏడ్చాడు వెంకయ్య. వెంకయ్య తన మనసులో ఉద్దేశ్యం చూచాయిగానయినా సుందరితో అనుంటే సుందరి చచ్చిపోయి వుండేది కాదు. నవ్వేలోకం బువ్వెట్టదనే అనుకున్నాడు తప్ప, తమ చూపుల్తోటి, మాటలతోటి ప్రాణాలు తీయగల శక్తి కూడ లోకులకు వుందని వెంకయ్య తెలుసుకోలేక పోయాడు. ఆ నిజమే తెలిసి వుంటేవెంకయ్య సుందరిని వ్యాపారంలో పెట్టివుండేవాడు కాదు. ఏమైతేనేం సుందరి చచ్చిపోయింది. లోకులు పలురకాలుగా అనుకున్నారు. అవేవీ సుందరికి వినిపించవు. సుందరి బాధలకు, భయాలకు, అవహేళనలకు, విమర్శలకు అతీతంగా వుండే లోకాల కెళ్లిపోయింది. ఓ 'కన్నె కుసుమం' రాలిపోయింది. కాదు కాదు — రాలిపోయేట్టుగా చేశారు అందరూ.

హైదరాబాద్ నోట్ బుక్

— తిరుమల రామచంద్ర

కీర్తిశేషుడు కల్యాణసింగ్ :

తెలుగుదేశపు గాలిలో ఏముందోగాని తెలుగుదేశానికి వచ్చిన అన్యరాష్ట్రీయులూ, అన్యదేశీయులూ తమ భాష మరచి తెలుగువారిలో ఏకమై పోయి, మన భాషకు సేవచేశారు. తమిళులు వచ్చారు, కన్నడులు వచ్చారు. గుజరాతీలు, మార్వాడీలు, మరాటీలు వచ్చారు. మన సంస్కృతిని, మన భాషనూ ఆరాధించారు. ఉత్తరభారతంలోని చిన్న చిన్న రాజపుత్ర రాజ్యాలు విచ్ఛిన్నం కావడంతో బుందేల్‌ఖండ్ నుంచి ఎందరో క్షత్రియులు వలసవచ్చారు. మహల్వానులుగా, మాల్యాంవాలుగా స్థిరపడ్డారు. మన భాషను అభ్యసించి మహారచయితలూ అయ్యారు. అలాటి బుందేల్‌ఖండ్ రాజపుత్రవంశాలలో ఒక్కటి మిత్రుడు శ్రీ కల్యాన్‌సింగ్ వంశం. ఆయన ప్రపితామహు లెవరో గోదావరీ తీరానికివచ్చి స్థిరపడ్డారు. మిత్రుడు శ్రీ కల్యాన్‌సింగ్ అమలాపురంలో స్థిరపడిన ఆ వంశంలో 1908 డిసెంబర్ 1వ తేదీన జన్మించారు. రాజమహేంద్రవరం ప్రభుత్వ కళాశాలలో పట్టభద్రుడై పత్రికా రచయితగా కందూరి ఈశ్వరదత్, సి. వై. చింతామణి, ఎం. చలపతిరావు, కోటంరాజు రామారావు వంటి సుప్రసిద్ధ పత్రికా రచయితలతో సంపాదకులతో కలిసి పని చేశాడు. తెలుగులోను, ఇంగ్లీషులోను చక్కని నుడికారం గల రచన ఆయనది. రచయితకు ఉండవలసిన ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం ఆయన ప్రతి పలుకులోను తొణికిసలాడేది. అవే ఆయన కొంపతీశాయి. ఆయన కొనవూపిరి వరకు రెక్కలు ముక్కలు చేసుకొని కష్టపడేట్టు చేశాయి. పత్రికా రచయితగా ఆయన ధైర్య సాహసాలకు తార్కాణాలెన్నో! సి.వై. చింతామణిగారితో లీడర్ పత్రికలో పని చేసేప్పుడు ఆయన శ్రీమతి విజయలక్ష్మి పండిట్ వ్యాసాన్ని దిద్దివేశాడు. ఆమె ఇంగ్లీషులోని దోసగులను ఎర్ర పెన్సిలుతో ఎత్తిచూపాడు. దాని ప్రతిఫలం లీడర్ ఆఫీసు నుండి ఉద్వాసనం. ద్వితీయ యుద్ధ సమయంలో సైన్యంలో హిందీ అధ్యాపకుడుగా పదేళ్లపాటు పనిచేశాడు. పిదప మద్రాసుకువచ్చి మహిళా సంక్షేమశాఖ పత్రికలు ఉమెన్ వెల్‌ఫేర్, సౌభాగ్య సంపాదకత్వం నిర్వహించాడు. ఆంధ్రప్రదేశ్ అవతరణ తర్వాత రాష్ట్ర ప్రభుత్వ సమాచారశాఖలోనూ పంచాయితీరాజ్య పత్రికలోను, రిజిస్ట్రేషను, సహకారశాఖ వ్యవసాయశాఖ తెలుగు భాషా సమితులలోను పని చేశారు. ఎక్కడ పని చేసినా, నెగెటివ్ రక్తంవాడు గనుక ఆ రక్తవర్గం వారైన శ్రీ మురార్జీ, శ్రీమతి ఇందిరాగాంధిల లాగ పట్టుదలవాడు. అనుకున్నది సాధించాలనే దీక్షకలవాడు. ప్రముఖులను పరిచయం చేస్తూ వివిధ సాంస్కృతిక విషయాలను తెలుపుతూ వందల కొలది వ్యాసాలు వ్రాశారు. అవన్నీ పది పన్నెండు సంపుటాలూ కావచ్చు. వాటిని సంపుటాలుగా ప్రచురిస్తే ఎన్నో నూతన విషయాలు ముందుతరం వారికి ఎంతో ఉపయోగపడుతాయి. ఆ పనికి ఆయనకుమారుడు శ్రీ నరసింహసింగ్, అల్లుండ్రు శ్రీయుతులు ఎస్. వి. సీతారామరావు, ఎన్. బాలాజీ పూనుకుంటే, తెలుగువారి కృతజ్ఞతలకు పాత్రమవుతారు.

ఆయన డిశంబరు 6వ ఉస్మానియా ఆస్పత్రిలో కన్నుమూశాడు. ఆస్పత్రిలో చివరి వరకు వ్రాశాడు. కొనవూపిరి వరకు అది రాయాలి, ఇది రాయాలి అనే తలపోశాడు. యువ పత్రికా రచయితలు, రచయితలు కల్యాన్‌సింగ్ జీవితం నుంచి నేర్చుకోవలసినవి నిర్భీకత్వం, నిరంతర అధ్యయన పరిశ్రమలు, ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవంతో తల ఎత్తుకు తిరగడం.

పొట్టి శ్రీరాములు వర్ధంతి :


డిశంబర్ 15వ గురువారం ప్రతాపరెడ్డి ఆడిటోరియంలో అంతర్జాతీయ తెలుగు సంస్థ అధ్వర్యాన పొట్టి శ్రీరాములు వర్ధంత్యుత్సవం జరిగినప్పుడు ఆంధ్రభూమి సంపాదకులు శ్రీ గోరాశాస్త్రి ప్రధానోపన్యాసం చేస్తూ, 58 రోజులు పొట్టి శ్రీరాములు నిరాహారదీక్ష సాగించినా, తెలుగు వారిలో గాని, నాయకులలోగాని రావలసినంత సానుభూతి రాలేదని, ఆంధ్రప్రదేశ్ స్థాపన రజతోత్సవాలు జరుగుతున్నా ఆంధ్ర అనే పదం బూతయిందని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన శ్రీ మండలి కృష్ణారావు ప్రసంగిస్తూ, సచివాలయం ఎదుట పొట్టి శ్రీరాములు విగ్రహం స్థాపించాలని సూచించారు. మద్రాసులో పొట్టి శ్రీరాములు ప్రాయోపవేశం చేసిన భవనాన్ని దక్షిణ ప్రాంతపు తెలుగు విజ్ఞాన కేంద్రంగా తీర్చాలని ఆయన మరొక సూచన చేశారు. పొట్టి శ్రీరాములు ఆంధ్రులను మృత్యుశయ్యపై నుంచి లేవనెత్తిన ధీరుడని సాంస్కృతిక శాఖామాత్యులు శ్రీ భాట్టం శ్రీరామమూర్తి, శ్రీరాములు లేనిదే ఆంధ్ర రాష్ట్రం లేదు. ఆంధ్రప్రదేశ్ లేదు అని శ్రీ కొవ్విడి లింగరాజు అన్నారు. అంతర్జాతీయ తెలుగు సంస్థ డైరెక్టరు శ్రీ నూజెటి రామకృష్ణ కృతజ్ఞతలతో వర్ధంతి సభ సమాప్తమయింది. ప్రారంభంలో ప్రముఖ కవి శ్రీ వడిదిగొండ వీరభద్రమూర్తి —

అపరిమిత కాంతి నక్షత్రమగు చునింట
భారతుల యందు జ్యోతియై ఆంధ్రులింట
యుగయుగాల పొడుగు కీర్తినొప్పుచున్న
పొట్టి శ్రీరాములుకు జోహార్ పూలదం

అని ప్రార్థన చేశారు.

ఉపశ్రుతి :

సభ జరుగుతున్నది. హడావిడిగా ఒకరువచ్చారు. ఎవరండీ ఆయన అని ప్రక్కన ఉన్న శ్రోత ప్రశ్నించాడు. నేను కొత్తమంత్రిగారు అని చెప్పేలోపుగా, ఇక్‌సాద్ స్పే ఏక్ అరవై ఒక్కరిలో ఒకరు అని మరొకరు సమాధానమిచ్చారు.


మీలాంటి
మగవానికి
తృప్తినిచ్చేది–చార్మినార్!
CHARMINAR
VAZIR SULTAN
TOBACCO CO. LTD.

అవీ...ఇవీ...అన్నీ

వేద గణితము

13^2 ఎంత?— ఇందులో ఉన్న ఒకట్ల స్థానపు అంకెను తీసుకోండి అది 3. దాని వర్గము చేసి అనగా 9ని ఒకట్ల స్థానంలో వ్రాయండి— ఇప్పుడు సంఖ్యకి అంటే 13కి ఒకట్ల స్థానం అంకె 3 ను కలుపుకోండి. 16 వస్తుంది. దీని వందల పదుల స్థానంలో పెట్టండి. $13^2 = 169$ వస్తుంది. ఇట్లా సులువుగా 11 నుంచి 19 దాకా గల వర్గాలను కట్టవచ్చును. ఇలాంటి సులభ పద్ధతులు, కూడికలు, తీసివేతలు ఎక్కాలులాంటి గమ్మత్తులు, అంకెల గారడీలు ఎన్నో కూడదీసి ఒక తెలుగు పుస్తకం క్రింద తయారు చేసిన ఘనత శ్రీ తోటకూర సత్యనారాయణరాజుకి దక్కింది. చాల సులభ పద్ధతులను 120 పేజీల పుస్తకంలో చేర్చారు. కాలక్షేపం మాత్రమే గాదు. పిల్లలకి పెద్దలకు కూడా మంచి అభ్యాసాన్నిస్తుంది గ్రంథం. మలిముద్రణలో విషయ వివరణకి— ఈ తమాషాల వెనుక గల లెక్కల రీతుల వివరణకికూడా రచయిత కృషిచేస్తే యిటువంటి గ్రంథం ఇంటింటి గ్రంథాలయాలకి అలంకారమవుతుంది. వెల 10 రూ.లు. ప్రతులకి ఉషారాణి పబ్లికేషన్స్, రాయులం పి. ఒ. పశ్చిమ గోదావరి జిల్లా.


నూతలపాటి సాహితీ సత్కారం

రచయితలకు విజ్ఞప్తి


స్వర్గీయ శ్రీ నూతలపాటి గంగాధరం పేరుతో ప్రతి సంవత్సరం మే 29న రు. 1116 లతో జరిగే సాహితీ సత్కారానికి తమ రచనలు పంపదలచిన రచయిత[ ]త్రు[ ]లు క్రింది సూచనలు పాటించాలి.

ఈ సంవత్సరం అవార్డు కథా సంపుటికి ఇవ్వబడుతుంది. కథల్లోని ఇతివృత్తం నేటి సామాజిక జీవితానికి ప్రతిబింబంగా ఉండాలి. కాల్పనికతకు ప్రోత్సాహం లభించదు. అనువాదాలు, వ్రాత ప్రతులు స్వీకరించబడవు. జనవరి 1, 1978 నుండి డిశంబరు 31, 1980 లోగా ఈ మూడేళ్ల వ్యవధిలో ప్రథమ ముద్రణ జరిగిన కథా సంపుటాలు మాత్రమే ఈ అవార్డు కోసం పంపాలి. పునర్ముద్రణ ప్రతులు పంపరాదు. పరిశీలనకై నాలుగు ప్రతులు 20—3—81 లోగా ఈ క్రింది చిరునామాకు పంపవలయును. కార్యదర్శి, గంగాధరం సాహితీ కుటుంబం [రిజి]3—4—58, గిరింపేట, చిత్తూరు—2 నకు పంపాలని కార్యదర్శి శ్రీ ముని సుందరం తెలిపారు.

ఆనందానికి
చీకూ-చింతా లేని వివాహ జీవితానికి
నిరోధ్ వాడండి



సరయిన గర్భనిరోధక సాధనం



ఊపుస 80/38

రచయితలకు మనవి

స్థానికంగా వున్న రచయితలు, కార్టూనిస్టులు కూడా మా కార్యాలయానికి వచ్చి వారి రచన లంద జేస్తున్నప్పుడు వాటితోపాటు స్వంత చిరునామా గల స్టాంపులంటించిన కవరు పెట్టడం అవసరం —సం.

ప్రశ్నావళి

— కె. రామలక్ష్మి

ఎస్. ఎమ్. — చక్రధరపూరు

స్త్రీ తనలో ఉన్న దైవశక్తిని స్వశక్తితో బహిర్గతం చేయడానికి ప్రయత్నించరెందుకు? తనని తామే కించపరచుకుంటారెందుకు?

నేనట్టి చేతకానిదాన్ని అని ముందే అనేస్తే ఎదుటి వాళ్ల కామాట అనే ఛాన్సు ఉండదు కదా అనుకొంటారు చాలామంది. అంతే గాని మరేం కాదు. ఇక దైవశక్తితో స్వశక్తి సంగతి— నేనూ ఈ ఏభయ్యిలో పడగానే నో అమ్మావతారం దాల్చాలని నిశ్చయించుకున్నా. స్పష్టంగా తెలుగు మాట్లాడ్డం నేర్చుకుంటున్నాను. అదొక్కటే రాదు — ఆకారం ఉంది అవతారానికి!

ఎల్ వి — కలిదిండి

నేను ఒక మహాకవిని ఎంతగానో విమర్శిస్తాను. ఎంతగానో అభిమానిస్తాను. అంటే మీ అభిప్రాయం?

మీరు నాలాగా మామూలు మనుషులన్న మాట

రమేష్ — ఆడవాని

మగవాడు మధువుతో బాధలు మరచిపోతాడు. మరి మగువ?

మగవాడిని సాధించడంతో!

దివి నుండి భువికి దిగిన దేవత ప్రేమిస్తానంటే మనసు ఎలా ఉంటుంది?

ఎందుకొచ్చిన బెడద— ఏ దారి అడ్డ దారి పారిపోవడానికి— అని ఆలోచించాలి ఆరోగ్యకరమైన మనసు.

ఆర్. ఎమ్. వి బి. — రమటూరు

నేనో గొప్ప సినిమా తీద్దామనుకొంటున్నాను. నాకో ప్రొడ్యూసరు కావాలి. ఎలా?

తీద్దామనుకొనేవాడేనయ్యా బాబూ —' ప్రొడ్యూసరు!!

జి వి. — ఉరవకొండ

జీవితంలో మనిషికి వేదాంతం అవసరంఅంటారా?

తప్పకుండాను. మనసుకి ఊరటనిచ్చేది అదే.

ఆర్. జి పి. ఆర్. — తిప్పసముద్రం

తల్లి వైపు మాట్లాడినందుకు గాను భార్యను బెడ్ రూమ్స్ బెట్టు చేయమన్నారే. చాలా అన్యాయం మేడమ్. తల్లిని ఎన్ని జన్మలెత్తినా మరలా పొందలేము. కాని భార్యను . . .

అదే! ఏం తల్లి మటుకు ఒకరికి భార్య కాదా? ఆడదాన్ని డిస్పోజబుల్ కమోడిటీగా చూసేవారంటే నేను సహించలేను.

ప్రేమికులు విరహం అనుభవించవలసిందేనా?

విరహం — హంబగ్.

జి. వి. జి. — వరంగల్లు

నాకు నవలలు రాయాలని ఉంది కాని లేదు. నాకు చదువుకోవాలని లేదు. ఆ బలవంతం మీద వెడుతున్నాను.

శుభం! కార్టూనిస్టుల కలలు నిజమరతల్లీ! చదివిన వాడజ్ఞుండగు అని ఎవరు లేదు. బుద్ధిగా చదువుకుని తరువాత తీర నవలలు రాయి . . . అక్షరాస్యత చా ...దు డానికి. చదువూ సంధ్యా ఉండాలి.

కె. ఎస్. డి — భీమవరం

మా ప్రశ్నలకీ సమాధానాలు భించని ఎప్పటికేనా సమాధానాలు చెప్పే స్థితికి కొంటారా?

వినలేదా— ఎవ్రీ డాగ్ విల్ హేవ్ ఇట్స్ తొందరపడితే ఎలా?!

డి కె. ఆర్. — బెల్లి

చెట్టు నీడని, ఏరు నీటిని ఇస్తు లోకం స్త్రీకి ఏమిస్తుంది?

ఏమీ ఇవ్వనక్కరలేదు— బతికి అదే పదివేలు!

ఎం జె. — జనగాం

మీవారు నీవే కదా నా అందాలరాశివి నే పాట మిమ్మల్ని చూస్తూ రాశారా?

పొండి, మీరు మరీనూ! నన చూస్తే ఏ అసురభ శరభో రాసి ఉం బహుశా వారి పాత ప్రేయసి మనసున ఫలితంగా వచ్చి ఉంటుందని నా అనుమానం!

జి ఎల్. ఎన్. — పాలగూడెం

చిన్నప్పటినుండీ హుషారుగా, సరదాగా వాడిని ఇప్పుడు 18 సం.లు వచ్చాయి. రాను హుషారు తగ్గిపోతోంది ఎప్పుడూ ఏదో పోగొట్టుకొన్నవాడిలాగా మనోవేదన.

నీకేమైనా పిచ్చా వెర్రా! ఏభయ్యి వస్తున్న నాకే హుషారుగా ఉంటుంది—లోకంపోకడ. నీకేం వచ్చిందయ్యా ఇరవైలో అరవైలా మాట్లాడుతున్నావు. ముందు మంచి సైకియాట్రిస్ట్‌తో మాట్లాడు. సగం రోగం తగ్గుతుంది. చాలామంది మనసు విప్పి మాట్లాడుకోగల మనుషులు లేక కూడా ఇలా తయారవుతూ ఉంటారని ఆ పని పై వైద్యుడు చేస్తాడు.

ఎస్. ఎమ్. ఆర్ — సామూరు

భర్తను వదిలేసిన స్త్రీ పిల్లలను కన్న సాటి స్త్రీగా మీ అభిప్రాయం?


భర్తను వదలడం అన్నది వ్యక్తిగతం అయినట్టే— ఈ పిల్లలను కనడంకూడా

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, Mallikarjuna Rao St. Gandhinagar, Vijayawada-3. Editor : S. Radhakrishna.

బ్రూక్ బాండ్
గ్రీన్ లేబిల్

మంచి రుచికి ఎల్లప్పుడూ నమ్మవచ్చును







గ్రీన్ లేబిల్ యొక్క రుచి మీరు దీనిని కొన్ని సంవత్సరంలుగా ఇష్టపడేలా చేసింది. సువాసన మరియు సంతృప్తి నిస్తుంది.

మీ కుటుంబ సాంప్రదాయకంగా వచ్చున రుచి

OBM-6906A TEL R



మదిలో 'ప్రియ' మే [illegible]?



ఎల్ల వేళలా...

ఉదాహరణకు ప్రయాణాల్లో...

నవులూరించే 'ప్రియ' అల్లం, టొమాటో పచ్చళ్ళు ప్రయాణ సమయాల్లో ఆదుకొనే నేస్తాలు. ఇడ్లీ, వడ, పూరీ, సాండ్ విచ్... ఏదయినా సరే-'ప్రియ'తో జోడించండి. ఆ రుచి అద్భుతం!


మామిడికాయ, నిమ్మకాయ, గోంగూర, అల్లం, టొమాటో... అన్నీ మీకు నచ్చే పచ్చళ్ళే. తెలుగు నేల నాలుగు చెరగులా గాలించి తెచ్చిన పళ్ళూ, కాయలకు తగుపాళ్ళలో నాణ్యమయిన మసాలాలు మేళవించి, అధునాతన కర్మాగారంలో, అత్యంత పరిశుభ్రమయిన వాతావరణంలో తయారుచేసిన పచ్చళ్ళివి.

మీకిష్టమయిన 'ప్రియ' పచ్చడిని ఈరోజే కొనండి. మీరు మెచ్చించే ప్రతిరూపాయికీ మించిన కమ్మదనాన్ని రుచి చూడండి.

ప్రియ పచ్చళ్లు 300 మరియు 650 గ్రాముల సీసాలలో లభిస్తాయి

తయారుచేయువారు:
ప్రియ ఫుడ్స్
ప్రైవేట్ లిమిటెడ్
వీరంకి, కృష్ణాజిల్లా.

Marketed by
Margadarsi Marketing
PRIVATE LIMITED
Eenadu Compound, Somajiguda
Hyderabad-500 004



ఎంతో రుచి... ఎంతో రుచి... ప్రియ

KIRON/PF/8012 TEL